
Website : www.saisadguruvani.org

'గురుపూర్ణిమ' ప్రత్యేక సంచిక





శ్రీ భరద్వాజ

# సద్గురువాణి

సంపుటి - 20 ఏప్రిల్ - సెప్టెంబర్ - 2020 సంచిక - 2 & 3



శ్రీ దత్తసాయి మాస్టర్ సాంప్రదాయ ప్రచార విజ్ఞాన త్రైమాస పత్రిక

# ఆధ్యాత్మిక-సామాజిక సేవలో శ్రీ శిరిడీ సాయి సేవా ట్రస్టు - పవర్‌సిటీ

## (2020 జనవరి, ఫిబ్రవరి, మార్చి లో నిర్వహించిన కార్యక్రమాలు)



ఈ పేజీ సమర్పించిన వారు :

పూర్తి వివరములకు 21వ పేజీ చూడగలరు

గురుపూర్ణిమ మరియు వినాయక చవితి శుభాకాంక్షలతో... **శ్రీ సాయి మాస్టర్ సేవా సంఘం** - శ్రీకాకుళం

**శ్రీమతి &శ్రీ ఎల్. జయలక్ష్మి, తరణిసేన్** - విశాఖపట్నం **శ్రీ ఎస్. సాయిరామ్** - లావేరు మండలం, శ్రీకాకుళం జిల్లా.

# ఆధ్యాత్మిక-సామాజిక సేవలో శ్రీ శిరిడీ సాయి సేవా ట్రస్టు - పవర్‌సిటీ

## (2020 ఏప్రిల్, మే, జూన్ లో నిర్వహించిన కార్యక్రమాలు)




ఈ పేజీ సమర్పించిన వారు :

పూర్తి వివరములకు 21వ పేజీ చూడగలరు

గురుపూర్ణిమ మరియు వినాయక చవితి శుభాకాంక్షలతో...

శ్రీమతి&శ్రీ ఆర్. స్రవంతి శ్రీనివాస్, శ్రీమతి &శ్రీ ఆర్. రామలక్ష్మి శ్రీనివాసరావు, చి॥ సాయి సరోజ నిహిత - శ్రీకాకుళం

శ్రీ భరద్వాజ

# సద్గురువాణి

సంపుటి - 20 ఏప్రిల్ - సెప్టెంబర్ - 2020 సంచిక - 2 & 3

**శ్రీ దత్తసాయి మాస్టర్ సాంప్రదాయ ప్రచార విజ్ఞాన త్రైమాస పత్రిక**

ప్రధాన సంపాదకులు :
శ్రీ వి.వి. పూర్ణచంద్రరావు

'గురుపూర్ణిమ' ప్రత్యేక సంచిక

నిర్వహణ :
శ్రీ సాయి మాస్టర్ భక్త బృందము




"ఎవరి దృష్టి నాయందు కలదో, వారియందే నా కటాక్షము"
- శ్రీ శిరిడీ సాయిబాబా

## చందా వివరములు

| | | |
|---|---|---|
| విడి ప్రతి | - రూ॥ | 10/- |
| సంవత్సర చందా (పోస్టేజితో) | - రూ॥ | 50/- |
| 3 సం॥ల చందా | - రూ॥ | 150/- |
| 5 సం॥ల చందా | - రూ॥ | 250/- |
| పోషకులు (ఉదారులు) | - రూ॥ | 1000/- |


మనియార్డర్లు పంపవలసిన చిరునామా :

**శ్రీ భరద్వాజ పబ్లికేషన్స్**


**C/o. శ్రీ శిరిడీ సాయి సేవా ట్రస్టు,**

ప్లాట్ నెం. 13, పవర్ సిటీ, గౌతులచ్చన్న నగర్ దగ్గర,
పరవాడ (మం), విశాఖపట్నం - 531 021.
సెల్ : 9849645224, 9441467648

E-mail : poorna.sai09@gmail.com
Website : **www.saisadguruvani.org**
Facebook : **Sri Shiridi Sai Seva Trust**
Co-Ordinator at USA : **Sri K. KARUNAREDDY**


## విషయ సూచిక


1. విషయసూచిక ............ 1
2. మా మాట ............ 2
3. ఆ ఒక్క సంఘటన గుర్తుంచుకుంటేచాలు ............ 5
4. ఒక్క క్షణం ............ 7
5. పండుగలు - పర్వదినాలు ............ 8
6. శ్రీగురు చరితామృతము ............ 9
7. పాదుకా ప్రతిష్ఠా మహోత్సవం ............ 11
8. ఆషాడమాస విశిష్ఠత ............ 14
9. జిజ్ఞాస ............ 15
10. శ్రీగజానన్ మహరాజ్ ............ 16
11. పూర్ణ అంతరంగాలు ............ 17
12. ఆధ్యాత్మిక - సామాజిక సేవలో ............ 21
13. మేము సహితం ............ 23
14. ఆధ్యాత్మిక-సామాజిక సేవలో చిత్రమాలిక........ సెంటర్ స్ప్రెడ్
15. జన్మదిన శుభాకాంక్షలు ............ 25
16. సాయిమాస్టర్ భక్తసమ్మేళనము సమీక్ష ............ 30
17. స్వామి కేశవయ్యజీ ............ 32
18. అవధూత శ్రీ చీరాలస్వామి ............ 33
19. శ్రీ నారాయణ మహరాజ్ ............ 34
20. అవధూత శ్రీ వెంకయ్యస్వామి ............ 35
21. పుస్తక పరిచయం ............ 36
22. శ్రీ అనంత పద్మనాభ వ్రతం ............ 37
23. ఆదర్శమూర్తి శ్రీ ఎక్కిరాల భరద్వాజ ............ 39
24. వేదవిదుడు ............ 40
25. స్ఫూర్తి ప్రధాత (సర్వేపల్లి) ............ 41
26. శ్రీ రవీంద్రనాథ్ ఠాగూర్ ............ 42
27. బాలవికాశం ............ 43
28. ధర్మాత్ముడు ............ 44
29. తెలుసుకుందాము ............ 45
30. మన సాంప్రదాయాలు ............ 47
31. ఏరిన ముత్యాలు ............ 48



# మా మాట - సంపాదకీయం

**పాఠకులకు, ప్రకటనకర్తలందరికీ గురుపూర్ణిమ మరియు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు.**

"బ్రహ్మ నా తండ్రి, మాయ నా తల్లి వారిద్దరి ఐక్యం వల్లనే నాకీదేహం వచ్చింది" అంటారు జగద్గురువు శ్రీ శిరిడీసాయిబాబా. "స్త్రీకి ప్రతిరూపమైన ప్రకృతి మనచుట్టూ అనేక రూపాలలో అనేక విధాలుగా ఆవరించి ఉంటుంది. ఉన్నత మనస్కులైన శోధకులకు ప్రకృతి సహకారియై, తనలోని రహస్యాలను వెల్లడిచేస్తూ, ఉన్నతులుగా తీర్చిదిద్దే ఆప్రకృతే, వికృత మనస్కుల పాలిట మృత్యుకుహురమై వారి నాశనమునకు కారణమవుతుంది" అంటారు ఆచార్యుల వారు. అనంతమైన సృష్టిలో ఒక క్రమపద్ధతి ఉంది, దానికి లోబడే ప్రకృతి, అంతటా వ్యాపించి ఉన్నది. భూమినుండి సారాన్ని, మేఘాలనుండి జలాన్ని, సూర్యుడి నుండి వేడిని, వెలుతురును పొందిన ప్రతి మొక్క, ప్రతి వృక్షమూ తక్కిన జీవులకు ఏదో ఒక విధముగా సహకరిస్తూ, ఉపకరిస్తూనే ఉంటుంది. భూమిని ఆధారం చేసుకొని ఎదిగే మొక్క దానిని సారవంతంచేయటానికి ప్రయత్నిస్తుంది. మనము ఉపయోగించుకోలేని, పనికిరావని భావించే మొక్కలు, చెట్లు కూడ, మనము వదిలిన కార్బన్-డైఆక్సైడ్‌ను తాము స్వీకరించి, మన జీవనానికి ఆధారమైన ఆక్సిజన్‌ను వదలిపెడుతున్నాయి, సూర్యుడు నుండి వెలువడే ఉష్ణాన్ని తాము గ్రహించి, మండుటెండలో తాము మలమల మాడిపోతూ, మనకు చల్లని నీడ ఇస్తున్నాయి, అందుకు తమ యావశ్శక్తిని వినియోగిస్తూ, తమ ప్రాణాలనే ఫణంగా పెడుతున్నాయి వృక్షాలు. సృష్టిలోని గడ్డిపోచనుండి మహావృక్షం వరకు ప్రతిది ఏదో ఒక రకంగా మనిషి మనుగడకు సహకరిస్తూనే ఉన్నాయి. "ఏదన్నా బోధ చేయమని" అడిగిన ఒక భక్తుడితో "బోధించేది ఏముంది చెట్టును చూసి నేర్చుకో" అన్నారు శ్రీసాయిబాబా. పక్షులు తాము ఆరగించిన ఫలాలలోని విత్తనాలను వివిధ ప్రదేశాలలో జారవిడవటం వల్లనే మన ప్రయత్నం లేకుండానే వృక్ష సంపద వృద్ధి చెందుతున్నది. జంతుజాలము తమ ఉనికి ద్వారా జీవసమతుల్యానికి సహకరిస్తున్నాయి. ఆవు మొదలైన పశువులు అమృత తుల్యమైన క్షీరాన్ని మనకి ప్రసాదిస్తున్నాయి. ఆపాలు పెరుగయ్యి అందులోని వెన్నను ఆస్వాదించటానికి అనేక సూక్ష్మజీవులు సహకరిస్తున్నాయి. ప్రకృతిలోని సమస్త జీవరాశి అనేక రూపాలతో అనేక విధాలుగా సహకరించటము వల్లనే మానవ జీవిత మనుగడ కొనసాగుతున్నది. ప్రకృతిలోని ప్రతి జీవి, తన వంతు సహకారాలనే చందావేసుకొని మనిషిని బ్రతికిస్తున్నాయ్యి. సర్వజీవులనుండి నిరంతరము శ్రేయస్సు పొందుతూకూడ వాటికి ఏవిధముగా సహకరించకపోగా, వాటి మనుగడకే మనిషి ప్రశ్నార్థకముగా మారిననాడు, అంతవరకు పొదివిపట్టుకొని సంరక్షించిన ప్రకృతే, వికృతిగా మారి చిదిమి వేస్తుంది. మనమందరము అనంతమైన సృష్టిలోని అత్యంత అల్పమైన ఒక భాగమేగాని, సృష్టి కర్తలము కాదు, శాసకులము అంతకంటే కాదు. పూజాదికాలలో చెప్పే సంకల్పము, మనకు తెలియజేసే విషయము అదే. అనంతమైన సృష్టిలో అణువులో అణువైన మనిషి, "నేను" అంటూ విర్రవీగినప్పుడు, సృష్టిలోని భాగమైన సూక్ష్మజీవి, మర్రి విత్తనం నుండి (మర్రిచెట్టు) మహావృక్షమైనట్టుగా విజృంభించి, సహస్ర విధాలుగా సహస్ర బాహువులలో చిక్కించుకొని మన ఊపిరిని, ఉనికిని ప్రశ్నిస్తుంది. "నేను" అంటే ఏమిటో తెలుసుకోమని, హెచ్చరిస్తుంది. సృష్టిలో దేనిని చులకనగా చూడవద్దు, వాటి వినాశనానికి ప్రయత్నించవద్దు ఒకనాటికి అది నీ వినాశనానికి కారణమవుతుంది. "నీవు చూసేదంతా కలసి నేను" అని సృష్టి చైతన్య స్వరూపుడు, సర్వవ్యాపి, విశ్వాత్మకుడు అయిన శ్రీ శిరిడీసాయి బోధించటములోని ఆంతర్యము అదే. బొద్దింక మీదపడితే ఎగిరిపడే మనము, సృష్టిని శాసించాలని, మన ఆధీనంలో అంతా ఉండాలని భావిస్తూ, సాటి జీవులపట్ల, చివరకు తన సాటివారిపట్ల కూడ ద్వేషభావంతో వ్యవహరిస్తూ, స్వార్థంతో జీవించటం, "సాయిని నోటితో కీర్తిస్తూ, ఆచరణతో దూషిస్తున్నట్లే!!". "ఋణానుబంధాన్ని విశ్వసించి గుర్తుంచుకో, నీదగ్గరకు వచ్చిన ఏ జీవినయినా ఆదరిస్తే అది నన్ను ఆదరించినట్లే" అని బాబా చెప్పటమే కాకుండా, సమస్త జీవులలో తాను నిండి ఉన్నానని ప్రత్యేక్ష నిరూపణ చేశారు. "శాస్త్రాలు ఎన్నటికీ అబద్ధం కాదు, మంత్రాలు ఎన్నటికీ అబద్ధం కాదు, పనికిరాని అన్వయాన్ని నీ బుర్రలో పెట్టుకొని అహంతో జీవిస్తున్నావు, దానిని వదలివేయమని" శ్రీసాయి బోధ. గురువు ఎప్పుడూ శాస్త్రాలను త్రోసివేయడు. వాటి అంతర్యాన్ని, పరమార్థాన్ని తెలియజేస్తూ, జీవింపచేయటానికే వస్తాడు. అది గుర్తెరగని నాడు, శ్రీసాయిని నోటితో ఆరాధిస్తూ, చేతలతో తిరస్కరిస్తున్న వాళ్ళమే అయిపోతాము. సృష్టిలో ప్రతిది పూజనీయమేనని "వినాయకచవితి" పూజలోని పత్రిపూజ మనకు తెలియజేస్తున్న విషయం అర్థం చేసుకొని, ఆచరించే దెప్పుడు? "రాజసిక, తామసిక భక్తితో కాక, సత్వగుణమైన భక్తితో తనను సేవించిన వారికి తాము వశులమని, నాడు జగద్గురువు అయిన శ్రీకృష్ణుడు దగ్గర నుండి నేటి శ్రీసాయిరాముడి వరకు ఎందరో అవతార పురుషులు, మహనీయులు

తెలియచేస్తున్నా, అహంతో పెడచెవిని పెడుతూ, చక్కాపోయే వారిపట్ల ప్రకృతి, వికృతి కాక మరేమవుతుంది? "ఒకటికి రెండుసార్లు హెచ్చరిస్తాను, వినకపోతే మీమానాన మిమ్మల్ని వదలి వేస్తాను" అన్నారు శ్రీసాయి. అయినా సకల జనావళిని ఉద్ధరించాలనే లక్ష్యంతో అవతరించి మనమధ్య, మనకన్నా అతి సామాన్యమైన రీతిలో జీవిస్తున్న దత్తస్వరూపుడయిన శ్రీసాయి, బిడ్డలమైన మనపై అవాజ్యమైన ప్రేమతో "బిడ్డ కాలుమీద మలం ఏరిగితే, కాలును నరుకుతామా! బిడ్డను నరుకుతామా!"అని అంటూ, మనలను మానసిక, శారీరకముగా పరిశుద్ధులను చేయటానికి ప్రయత్నం చేస్తున్నారు. శిక్షణచేసే గురువు, సక్రమమైన మార్గంలో నడిపించేందుకు శిక్షను కూడ అమలుచేస్తారు. అది గ్రహించి తగు రీతిన మార్పు కలిగిన రోజున ఉన్నతపథంవైపు మనపయనం సాగుతుంది. అందుకు ఒక్క అడుగు మనది అయితే పది అడుగులు తాను వెంటనుండి నడిపిస్తారు విశ్వవ్యాపకుడైన శ్రీసాయి. ఆదిశగా మన ప్రతి అడుగు సాగాలి. తుఫాను వచ్చినప్పుడు వంగిన మొక్క, తరువాత కాలంలో తలెత్తెకుని ఎదిగి వృక్షమైనట్లు, తగురీతిన మనము మన జీవన సరళిని సరిచేసుకొని, సరిచూసుకుంటూ జీవించిననాడు, సకల జనావళిని ఉద్ధరించాలనే లక్ష్యంతో అవతరించిన దత్తస్వరూపుడయిన శ్రీసాయి మనలను వెంటనుండి కాపాడుతారు. శ్రీసాయి సూక్తులను నిరంతరం గుర్తుపెట్టుకొని తగురీతిన జీవించటము మన ప్రథమ, ప్రధాన కర్తవ్యం. భగవంతుడు అపారమైన ప్రేమమయుడు, కరుణా మూర్తి. "ఆధ్యాత్మిక అన్వేషణలో భాగంగా అడవిలోనికి ప్రవేశించే తరుణములో ఎదురైన బంజారాలోని ప్రేమతత్వాన్ని గమనించి, ఆశ్రయించి సేవించటము ద్వారా, తాను ఈ స్థితిని పొందేను" అని తన గురుసేవా వృత్తాంతములో శ్రీసాయి తెలియజేశారు. సాటివారిలోని ప్రేమతత్వాన్ని గమనిస్తూ, వారిపట్ల కనీసమైన ప్రేమను చూపి, వారికి ఇతోధికంగా, తగురీతిన సహకరిస్తూ జీవించిననాడు, మనకు మనమే శ్రేయస్సు ఒనకూర్చుకున్న వాళ్ళముఅవుతాము. అరగదీసిన కొద్దీ వజ్రం మెరసినట్లు, శ్రీసాయి చేతిలో మనమూ సానపట్టబడుతున్నాము, చెలామణి అయ్యేనాణెంలాగా మారటంకోసం. ఆదిశగా పయనం సాగించే ప్రతిఒక్కరికీ, శ్రీదత్త సాయి భరద్వాజులు నిరంతరం తమ కృపానుగ్రహము అందించి, సుఖమయ ఆనంద, ఆరోగ్యాలతో జీవనం కొనసాగించే శక్తిని ప్రసాదించాలని మనసారా కోరుకుంటున్నాము.

జీవితం ఒక ప్రయాణం లాంటిది, గమ్యం చేరే లోపల ఎందరెందరితోనో పరిచయాలు, పలకరింపులు, అనుభూతులు, అనుభవాలు, ఒక్కొక్కటి ఒక్కొక్కరకమైన అనుభూతి, అనుభవం. వాటిలో ఇష్టమైనవి, అయిష్టమైనవి, సహించేవి, సహించరానివి, ఇట్లా ఎన్నెన్నో. మధ్యలో ఎక్కేవారు, దిగే వారు, కొంతదూరం కలసి పయనం చేసేవారు కొందరయితే, మధ్యలో వచ్చి మధ్యలో వెళ్ళిపోయేవారు మరి కొందరు. ఏది ఏమయినా, ప్రయాణంలో మెదిలే భావాలను సరిచేసుకుంటూ గమ్యం చేరటం మన కర్తవ్యం. గమ్యం చేరేలోపల కలిగే అనుభవాలు కొన్ని ఎట్లా ఉండాలో నేర్పితే, మరికొన్ని ఎట్లా ఉండకూడదో తెలియచేస్తయ్యి. అందులో మన పాత్ర ఎంత? మనం ఆశించినట్లుగా కోరుకున్నట్లుగా ఇతరులు ఉండాలని భావిస్తున్నామా! లేక, ఇతరులకు శ్రేయస్సు కలిగేలా మనం ఉంటున్నామా! అని పరిశీలించుకుంటే, మన జీవన ప్రయాణం ఎటు సాగుతున్నదో తెలుస్తుంది. అప్పుడు కన్నుల ఎదుట కనిపించే ప్రతీదీ గురుస్వరూపముగా గోచరిస్తుంది. అదే సరియైన దృష్టి కలగటము. అప్పుడు అంతా ఆనందమే. రాగద్వేషాలు, ఈర్ష అసూయలు, ఇష్టా అయిష్టాలకు తావు లేకుండా పోతుంది. అంతవరకు కష్టంగా, నష్టంగా ఉండి బాధకలిగించింది, వివేకముతో కూడిన ఆలోచనతో జతకూడి ఆనందముగా మారుతుంది. అలనాడు మహర్షులందరూ జతకూడి "మాకు అన్ని దిక్కుల నుండి ఉత్తమమైన భావాలే వచ్చుగాక" అని ఎలుగెత్తి అడిగేరట, దానిలోని భావం, మాకు ఎదురయ్యే ప్రతిదానిలోనూ మంచిని స్వీకరించే గుణం మాకు ప్రసాదించుగాక అని విన్నవించుకున్నారు. మన ఎదుట నిలచిన సకల చరాచర దృశ్యమానము అంతా గురుస్వరూపమే. "ఎవరి దృష్టి నా యందు కలదో వారియందే నా కటాక్షము కలదు" అన్నారు శ్రీసాయి. బాబా పై దృష్టి నిలపటము అంటే, ఎదురుగా ఉన్న చిత్రపటమునో లేక విగ్రహమునో తదేకముగా చూడటం కాదు. దాని వెనుక ఉన్న చైతన్య శక్తిని గమనించటము. "సాయి అంటే ఐదున్నర అడుగుల మనిషి, శిరిడీలోనే ఉన్నాడు అని అనుకునేవాడు నన్నసలు చూడనట్లే, నీవు చూసేదంతా కలసి నేను" అని చెప్పటమే కాక, తన సర్వవ్యాపకత్వాన్ని ప్రత్యక్ష నిరూపణ చేశారు సాయి. సాయిపై దృష్టి నిలపటమంటే, సర్వత్రా వ్యాపించి ఉన్న చైతన్యాన్ని గమనించటము అని అర్థము.


1910వ సంవత్సరములో మశీదులో కూర్చున్న నూల్కర్, శ్యామా మొదలైన భక్తులతో "ఖాళీగా కూర్చోకుండా మశీదులోని స్థంభాన్ని పూజించమని" బాబా చెప్పటంతో, ఆ రోజు విశేషం ఏమిటి అని పరిశీలించి చూసిన భక్తులకు, ఆషాఢ పూర్ణిమ, నేటి సంప్రదాయాలకు ఆది గురువైన వ్యాస భగవాన్ జన్మించిన రోజు, వ్యాస పూర్ణిమ అని తెలిసి, "మాకు గురువైన మీకు పూజ చేస్తాము కానీ ఆ స్థంభానికి కాదు" అంటూ పట్టుబట్టి, ఒప్పించి, చివరకు భక్తులందరు పూజాద్రవ్యాలతో సాయిని పూజించారు. నాటినుంచి ప్రతి సంవత్సరము సాయి సన్నిధిలో "గురుపూర్ణిమ" జరపటం ఆనవాయితి అయ్యింది. వారి వారి సంస్కారములను అనుసరించి, తాము ఆశ్రయించిన గురువుని వ్యాసపూర్ణిమ రోజున సేవించటం ద్వారా మరింత విస్తారమయ్యి, నేడు దేశం నలుమూలలా, వాడవాడలా గురుపూర్ణిమ ఉత్సవాలు ఒక వేడుకగా రంగరంగ వైభవముగా, ఒక దానిని మించి మరొకచోట జరుగుతున్నయ్యి, ఇక సాయి మందిరాలలోని విశేషాల గురించి చెప్పనవసరమే లేదు. చివరకు, ఎవరికి వారు అవతలి వారికంటే తాము ఎంత ఘనంగా ఉత్సవాలు నిర్వహించామా! అనే వంతుల ధోరణిలో సరదాగా జరుపుకునే వేడుకగా గురుపౌర్ణమిని భావిస్తున్నారే గాని, సాయి బోధించిన అసలు

తత్వాన్ని గుర్తెరిగి ప్రవర్తించేవారు అరుదయ్యారు. 'తాను గురువు అని భావించే వాడు ఆ పదవికే అనర్హుడు' అని శాస్త్రం. సాయి తాను ఎన్నడు గురువు అని భావించలేదు, అట్లా ప్రవర్తించనూ లేదు. 'అల్లా మాలిక్' "భగవంతుడు యజమాని, నేను ఆయన సేవకుడను మాత్రమే" అని అనేవారు సాయి. బాబా తన గురుసేవా వృత్తాంతములో, తన గురువు శ్రద్ధా-సబూరి అనే రెండుపైసలు దక్షిణగా తనను అడిగినప్పుడు "మౌనముగా తల వంచాను" అంటారు. ఉన్నదంతా ఒక్కటే అయినప్పుడు ఇచ్చేదెవరు, పుచ్చుకునే దెవరు! కట్టె అగ్నితో జతకూడినప్పుడు అది అగ్నివలె భాసించి, విశ్వవిభుని తత్వం విభూతిగా మారి, తన ఉనికిని కోల్పోతుంది. నిజమైన జ్ఞాని స్థితి కూడా అదే. తన దరిచేరిన వారిని ఉద్ధరించాలనే భావనతో, సృష్టికి ఆధారభూతమైన దానిని గుర్తించి సేవించమని చెప్పడానికే స్థంభాన్ని పూజించమన్నారు బాబా. ఇంటి కప్పుకు ఆధారం స్థంభము, అది నేలలో దృఢంగా నాటుకొని ఉంటుంది. దాని బలంపైనే ఇంటి కప్పు ఆధారపడి ఉంటుంది, తనను ఆశ్రయించిన వారిని కాపాడుతుంది. అదే విధంగా ఆత్మనిష్ఠుడైన గురువు కూడ తనను ఆశ్రయించిన వారిని రక్షిస్తారు. సృష్టి అంతటా వ్యాపించి, చైతన్య స్వరూపుడయిన సాయి మనకోసం మన మధ్యకు ఐదున్నర అడుగుల రూపంలో అవతరించి, సంచరించి, సర్వులను ఉద్ధరించటం తన అవతార లక్ష్యంగా పెట్టుకున్నారు. అది మరచి, కేవలం సాయి అనే రూపానికే పరిమితమై, బాహ్యాడంబరములో మునిగిన వారిని, "నా ఈ భౌతిక దేహం నుంచి నా గురువు నన్ను ఎన్నడో విడుదల చేశారు, నీవు చూసేదంతా కలసి నేను" అన్నారు బాబా. స్థంభాన్ని పూజించమని చెప్పటమే కాదు, 1912వ సంవత్సరములో శ్రావణ పౌర్ణమి రోజున తాను మొట్టమొదట ప్రకటమైన వేపచెట్టు దగ్గర, తన గురుస్థానమైన ప్రదేశంలో, భక్తులు శ్రీ బాబాకు ప్రతిరూపంగా పాలరాతి పాదుకల ప్రతిష్ఠకు పూనుకుంటే సాయి వాటిని స్వయంగా స్పృశించి, "ఇవి భగవంతుని పాదాలు", గురుస్థానములో ప్రతిష్ఠించమని తెలిపేరు. అంటే వాటిని ఆధారముచేసుకొని సర్వత్రా వ్యాపించి ఉన్న భగవత్ తత్వాన్ని గ్రహించి, ఆ మార్గంలో పయనించమని సాయి ఆదేశం. అది గుర్తెరిగి ఆ పాదుకలను ఆశ్రయిస్తే నడక, నడత రెండూ, రెండు పాదాలయ్యి, ఆధ్యాత్మిక పథంలో ముందుకు నడిపిస్తాయి.

గురుస్థానములో పాదుకలు ప్రతిష్ఠించి నేటికి (2020 శ్రావణ పౌర్ణమికి) 108 సంవత్సరాలు పూర్తవుతుంది. ఆంధ్రరాష్ట్రంలో అనేక మంది దత్తావతారుల, అవధూతల, మహాత్ముల పాదుకలను ఒక్కచోట చేర్చి సాయి విశ్వరూపాన్ని ఆవిష్కరించటానికి, విశ్వతత్వాన్ని తెలుపుతూ, పాదుకల ప్రాశస్త్యాన్ని తెలియజేస్తూ, "సద్గురువుల పాదుకామహోత్సవము" గత 25 సంవత్సరాలుగా నిర్వహిస్తున్నది దేశం మొత్తంమీద శ్రీ శిరిడీసాయి సేవాట్రస్టు విశాఖపట్నం వారేనని వినమ్రంగా తెలియచేసుకుంటున్నాము.

"కదిలే కాలమా! కాసేపు ఆగవమ్మా! అన్నట్లు"గా చక చకా సాగే, జీవన పరుగులతో సాగే కాలము ప్రకృతిలోని భాగము అయిన, అత్యంత సూక్ష్మాతి సూక్ష్మమైన క్రిమి తన విశ్వరూప ప్రదర్శనతో, మార్చి 22 నుండి ఆగిన, మానవ పరుగులతో పాటు స్థంభించిన సమస్తము, నేడు కొద్దిగా కాళ్ళు సవరించుకుంటూ నెమ్మదిగా అతి జాగురూకతతో బుడిబుడి అడుగులు వేయటానికి ప్రయత్నం ప్రారంభమయ్యింది. దాని పర్యవసానంగా 'శ్రీభరద్వాజ సద్గురువాణి' త్రైమాసపత్రిక ఏప్రిల్, మే, జూన్ - 2020 సంచిక మీముందుకు రాలేకపోయింది. ఏప్రిల్ సంచిక మార్చి 25న ముద్రణకు సంయుక్తమవుతున్న తరుణంలో మార్చి 23వ తేదీ నుండి దేశం మొత్తం అన్నిరకాల రవాణాతో పాటు సమస్తము పూర్తి లాక్‌డౌన్ పరిధిలోనికి వెళ్ళటముతో ఏప్రిల్ సంచిక ముద్రణ ఆగిపోయింది. అన్యథా భావించ వలదు. తిరిగి ప్రయాణం కొనసాగింపులో భాగంగా ఈ సంచికను (జూలై, ఆగష్టు, సెప్టెంబరు) ఎక్కువ పేజీలతో (పోస్టల్ షరతులకు లోబడి) మీముందుకు తీసుకురావటానికి మావంతు ప్రయత్నం చేశాము. ఆదర్శమూర్తి, స్ఫూర్తిప్రదాత, మన సాంప్రదాయాలు, బాలవికాసం మొదలైన క్రొత్త శీర్షికలతోపాటు ఈ సంచిక నుండి "ఆధ్యాత్మిక పుస్తక పరిచయం" శీర్షికను కూడ ప్రారంభించటము జరిగింది. "శ్రీ భరద్వాజ సద్గురువాణి" రాశిలోనూ వాసిలోనూ మిన్నగా ఉండే విధముగా మావంతు ప్రయత్నం కొనసాగిస్తున్నాము.

శిరిడీలో మొట్టమొదటిసారిగా శ్రీసాయినాధుడు ప్రకటమైన వేపచెట్టు దగ్గర, శ్రీసాయి తన గురుస్థానముగా, తెలియజేసే నేటి గురుస్థానములో 1912 శ్రావణ పౌర్ణమి రోజున శ్రీ సాయిబాబాకు ప్రతిరూపముగా శ్రీ ఉపాసనీబాబాచే పాదుకలు ప్రతిష్ఠించబడి నేటికి అష్టోత్తర శతవసంతాలు (108) అయిన సందర్భముగా ఈ సంచికను "పాదుకామహోత్సవ మరియు గురుపూర్ణిమ మహోత్సవ" ప్రత్యేక సంచికగా తీర్చి దిద్దటము జరిగింది. ఆ యా అంశాలు మిమ్ములను అలరిస్తాయని భావిస్తూ, "శ్రీభరద్వాజ సద్గురువాణి' మీ హృదయవాణిగా తీర్చి దిద్దే విధముగా నిరంతరమూ మావంతు కృషి కొనసాగించగలమని, అందుకు మీ సహాయ సహకారాలు ఎల్లప్పుడూ తోడయ్యి నడిపించాలని కోరుకుంటూ...



సంపాదకులు — శ్రీ వి.వి. పూర్ణచంద్రరావు


పబ్లిషర్ — శ్రీమతి వి.యస్. లక్ష్మీ

**శ్రావణపూర్ణిమ, శిరిడీలోని గురుస్థానములో అష్టోత్తర శతవసంతాల (108) పాదుకాప్రతిష్ఠ మహోత్సవము మరియు శ్రీకృష్ణాష్టమి, వినాయకచవితి శుభాకాంక్షలతో...**

# ఆ ఒక్క సంఘటన గుర్తుంచుకుంటే చాలు

"సిద్ధ యోగీంద్రులు"

"సద్గురువును తెలుసుకోవాలి లేకుంటే మానవ జన్మకు ఎందుకు వచ్చినట్లు" అన్నారు జగద్గురువు శ్రీ శిరిడీసాయిబాబా. లౌకికమైన విషయ వాసనలతో కూడిన మనస్సుతో సద్గురువు చెంతచేరి, ఆశతో ఆశ్రయించి, సేవకు ఉపక్రమించినాడు సద్గురువు నిజతత్వాన్ని గ్రహించలేము. ఆర్తులు, అర్థార్థులు స్థితిని దాటి, జిజ్ఞాసువులయిననాడు మాత్రమే గురువు నిజతత్వము తెలుసుకోవటానికి అవకాశం కలుగుతుంది. సాటి బంధుమిత్రాదుల, అంతరంగాన్నే తెలుసుకోలేనివారలము, జగత్స్వరూపుడయిన గురువు యొక్క అంతరంగము పూర్తిగా తెలుసుకోవటము అన్నది ఒట్టిమాట, తనంతట తానుగా సద్గురువు తెలియబడితే తప్ప. అపారమైన విశ్వాసంతో ఆశ్రయించి సేవించిన వారికి మాత్రమే గురువు తెలియబడే అవకాశం కలుగుతుంది, అది గుర్తెరిగి, తగు రీతిన తమను తాము సంస్కరించుకుంటూ జీవించిన నాడు, గురువు యొక్క సంపూర్ణమైన అనుగ్రహానికి పాత్రులవ్వటం జరుగుతుంది. సద్గురువు యొక్క నిజతత్వం తెలియబడిన నాడు, గురువు అంటే 'గుణానికి' 'రూపానికి' అతీతమయి ఉన్నాడని గ్రహించి, సర్వత్రా నిండిన చైతన్య స్వరూపుడయిన గురువు బోధనలోని అంతరార్థము అవగతమయ్యి, "చెట్టు ఎదుగుతున్నకొద్దీ ఆకులు రాల్చుకుంటూ, కొత్త పత్రాలతో ఎదగిన చందాన" ఉన్నతమైన మానసిక స్థితి కలుగుతుంది. అది జరగనంతవరకు, తాను అనుకున్నది జరగటము, కోరినది నెరవేరటము మాత్రమే, గురుకృపకు గుర్తు, అని భావిస్తూ ఉండిపోతారు. అది దాటిననాడే గురువు యొక్క నిజతత్వము బోధ పడుతుంది. అది గ్రహించలేని వారు, తమ పరిమితమైన జ్ఞానముతో గురువును అంచనా వేస్తూ, తాము ఆధ్యాత్మిక ఉన్నతి సాధించామని, తాము గురుబోధకు అతీతులమని భావిస్తూ జీవిస్తారు. "గురువంటే సర్వత్రా నిండిన చైతన్యము, ఒక రూపానికి మాత్రమే పరిమితమయిన వాడు కాదు", అని సంపూర్ణముగా తెలియబడనంత వరకు అజ్ఞానమనే మిథ్యా ముసుగు వేసుకున్న ఉన్మత్త స్థితినుండి బయటకు రాలేము.



"అలనాడు అవధూత సృష్టిలోని 24 గురువుల నుండి తాను జ్ఞానము సముపార్జించానని, యయాతి మహరాజుతో చెప్పిన విషయము, అవధూతోపాఖ్యానములో గమనించవచ్చు. నేడు శ్రీ సాయినాథుడు, సహస్ర ముఖాలుగా, సహస్ర విధాలుగా బోధిస్తున్నారు, చూడటం, వినటం చేతకావాలి" అంటారు, ఆచార్య శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టారుగారు. "సాధన అంటే సంస్కారాల మార్పుకోసం చేసే తీవ్రమయిన ప్రయత్నం'' అంటారు ఆచార్యులవారు. తనకు, సాటివారికి హితము చేకూర్చలేని కుసంస్కారాలను తొలగించి సంస్కరించి, అనుగ్రహించవలసింది జగద్గురువు మాత్రమే. ఈ విషయం, శ్రీసాయి చరిత్రలోని అవస్తే విషయము చాలా ప్రస్ఫుటముగా తెలియజేస్తుంది.


"అహాన్ని జయించని వాడెవడూ భగవంతుని చూడలేరు" అంటారు శ్రీ సాయిబాబా. అది మనతో అనేక రూపాలలో అనేక విధాలుగా ఆవరించి, ఆధ్యాత్మిక ఉన్నతికి అవరోధమై. సామాన్య జీవితాన్ని కూడ సక్రమముగా సాగనీయకుండా చేస్తుంది. జీవితములో గురువు అవశ్యకత తెలిసి కూడ, తాను ఆశ్రయించిన గురువును, తన పరిమితమైన జ్ఞానంతో అంచనావేస్తూ, బాహ్యంగా ఒకరిని వీడి ఇంకొకరి వద్దకు చేరుతూ, నిజమైన గురుతత్వాన్ని గ్రహించలేకపోతాడు అవస్తే. అయితే అనేక మిషలమీద కార్యకారణ సంబంధముగా జీవులను తన వద్దకు లాగే శ్రీ సాయి, తన అనుంగు భక్తుడైన శ్రీ రేగే ద్వారా అవస్తేను తనవద్దకు లాగుతారు. శ్రీసాయిబాబా విశ్వవ్యాపకాన్ని మొదట పరిచయములోనే గ్రహించిన అవస్తే, సాయి ఆజ్ఞతో శ్రీరాధాకృష్ణమాయి ఇంటిలో బస చేసి, ఆమె చర్యలలో తన గత గురువు గుర్తుకురాగా, ఆమెను తన గురు సోదరిగా భావిస్తానంటాడు. అయితే, అప్పుడు జరిగిన ఒక సంఘటనతో అంతకుముందు తన గురువు చెప్పిన మంత్రాన్ని బయటకు పెద్దగా ఉచ్చరించి, తదనంతరం గతములో తాను దర్శించుకున్న గురువులు, వారి బోధలు, అప్పటి తన చర్యలు అన్నీ గుర్తుకు రావడంతోపాటు, ఒక్కొక్క దేవతా తన మనోనేత్రం ముందు కదలాడటముతో తన తపస్సు అంతా వృధా అయిందని భావిస్తూ, పిచ్చివాడిలా ప్రవర్తిస్తాడు అవస్తే. అతని మానసిక చంచలత్వాన్ని తొలగించమని రేగే, ఒక భక్తుని ద్వారా, ద్వారకామాయిలోని శ్రీసాయికి తెలియజేయగా, ఆ చిక్కుముడి 'శాల' (రాధాకృష్ణమాయి ఇంట) వద్దనే విడదీయబడాలి అని తెలియచేయటం జరుగుతుంది. రేగే సపర్యలతో సామాన్య స్థితికి వచ్చి, రేగేద్వారా శ్రీసాయి దివ్యత్వం గురించి ఆలకించిన అవస్తే, గురువు అంటే సర్వాంతర్యామి కదా! మరి అందరిలో ఆయనే నిండిఉండాలి కదా, అది వాస్తవమయితే, "తన గత గురువు శ్రీసాయి రూపంతో నన్ను ఆశీర్వదించాలి, అందుకు నిదర్శనం తాను ఇచ్చే పిండాన్ని శ్రీసాయి స్వీకరించాలి" అని భావించి, తాను భోజనం చేసే పళ్ళెం చేతబట్టుకొని, అందులోని ఆహారాన్ని ఒక ముద్దగా చేసి, కుడిచేతితో భోజనం పళ్ళెంక్రింద పట్టుకొని నెమ్మదిగా మశీదుకు బయలుదేరతాడు అవస్తే. మశీదులో అడుగుపెట్టగానే, కాలుజారిన అవస్తే, నిలదొక్కుకునే ప్రయత్నంతో తన చేతిలోని ముద్దను జారవిడుస్తాడు. క్రిందపడిన ఆ ముద్దను తిరిగి చేతిలోనికి తీసుకొని, బాబా దగ్గరకు వెళ్ళగానే, చేయిచాపి 'ఏది నీవు దాచి తెచ్చిన ఆ అన్నం ముద్ద నాకివ్వు. అది స్వీకరించి, నీవు కోరినవారి వద్దకు చేరుస్తాను' అన్న బాబా మాటలకు ఒకసారిగా మనస్సులో ఉక్రోషం కట్టలు

తెంచుకున్న అవస్తే ఆవేశంతో "ఓహో! నీవు అంతటి గొప్పవాడివా, నా గురువు చనిపోయింది కదా, మరి బ్రతికున్న నీవు అక్కడకు ఎట్లా చేరుస్తావు? అంటూ పెద్దగా కేకపెట్టి మరుక్షణం అచేతనుడయ్యి నిలబడిపోయాడు అవస్తే. అతనికి అక్కడ ప్రతి చోట, ప్రతి వారిలోనూ బాబా కనిపించ సాగేరు, మంత్రశక్తితో శ్రీసాయి తనను భ్రమింపచేసి చంపటానికి ప్రయత్నిస్తున్నారని పెద్దగా కేకలు పెడుతూ పిచ్చివాడిలాగా ప్రవర్తించసాగేడు అవస్తే. అతని ప్రవర్తనకు విస్తుపోయిన భక్తులు, అతనిని శ్రీసాయి చెంతనుండి దూరంగా మశీదు బయటకి తీసుకువెళ్ళి, శ్రీసాయి దివ్యత్వాన్ని గురించి పలు రీతుల తమ అనుభవాలు తెలిపి, మనస్సు స్వాంతన చేయటానికి ప్రయత్నంచేసినా అవస్తే వాటిని అంగీకరించక శ్రీసాయి తనను వశపరచుకోవటానికి మంత్ర ప్రయోగము చేస్తున్నారని భావిస్తూ, దానికి విరుగుడుగా 'శ్రీరాం, శ్రీరాం' అని కేకలు పెడుతూ శాలకు చేరి, రాధాకృష్ణమాయిని చూస్తూ, "ఇక్కడకు రావటంతో నా జీవితం నాశనమయిపోయింది. అంతేకాదు నన్నుకూడ చంపాలని ప్రయత్నిస్తున్న దుష్టమాంత్రికుడు అయిన బాబా చేతిలో నీవు కూడ చిక్కుబడ్డావా! నీ జీవితం నాశనమే'' అని కేకలు వేయసాగేడు. అతని ప్రవర్తనకు ఆశ్చర్యపోయిన రాధాకృష్ణమాయి, రేగేతో కలసి మశీదులోని బాబా చెంతకు చేరి, చేతులు మోడ్చి "బాబా మతిభ్రమతో మాట్లాడే అవస్తే మాటలను మీరు పట్టించుకోవద్దు, ఆధ్యాత్మిక ఉన్నతి కొరకు గురువులను, ఆశ్రయించినా, వారిని శంకిస్తూ, ఆధ్యాత్మిక వ్యభిచారములో మునిగిన అతని మనస్సుకు స్వాంతనచేకూర్చి, మీబిడ్డడు అయిన అతని తప్పులను క్షమించి, సరియైన మార్గములో పయనించేలా అవస్తేను ఆశీర్వదించమని," ముకిళిత హస్తాలతో వేడుకుంటున్న రాధాకృష్ణమాయి, రేగేలను మౌనంగా చూస్తూఉండిపోయారు శ్రీసాయి. మౌనం అర్థాంగీకారమన్న భావనతో రాధాకృష్ణమాయి, రేగేలు శాలకు తిరిగి వెళ్ళిపోయారు. అనంతరము శ్రీసాయి, రాత్రి నిదురించటానికి ఆనవాయితీ ప్రకారం చావడికి చేరేరు. ఆ రాత్రంతా అవస్తే కేకలు వేస్తూనే ఉన్నాడు. తెల్లవారగానే చావడినుండి శ్రీసాయి "అల్లామాలిక్" అని అతి మధురమైన కంఠముతో బిగ్గరగా పలికేరు. అక్కడికి దగ్గరలోనే ఉన్న రాధాకృష్ణమాయి ఇంటిలో ఉన్న అవస్తే చెవులకు ఆధ్వని తాకగానే అంతవరకు కేకలు వేస్తూ తిరుగుతున్న అవస్తే, ఒక్కక్షణం స్థాణువై ఉండిపోయాడు. ఆవేశము, ఉద్రేకము తగ్గిన అవస్తే మౌనంగా ఒకచోట కూర్చుండిపోయాడు. తాను చేసిన పనులన్ని ఒక్కొక్కటి గుర్తుకు రాగా, మనో వికారముతో చేసిన తన చేష్టలకు పరితపిస్తూ, సంతతధారగా కన్నులవెంట బాష్పాలు జాలువారుతుండగా, చాలాసేపు అచేతనస్థితిలో ఉండిపోయాడు. పశ్చాత్తాపహృదయుడై, మానసిక ప్రశాంతి పొందుతున్న అతనిని చూస్తూ మౌనంగా ఉండిపోయారు రాధాకృష్ణమాయి, రేగే. మనస్సులోనే బాబాకు క్షమాపణలు చెప్పుకున్నాడు అవస్తే. ఉదయం ఆరతి పూర్తి అయిన వెంటనే రేగేను తన చెంతకు పిలిచిన సాయి "ఔషధమిచ్చాను, ఇక ఆపిచ్చివాడిని శిరిడీనుండి తీసుకువెళ్ళండి" అని అవస్తేను ఉద్దేశించి, రేగేకు ఆదేశమిచ్చారు. బాబా ఆజ్ఞను శిరసావహించిన రేగే శ్రీసాయికి నమస్కరించి అవస్తేతో పాటు గుర్రపుబండిపై తిరుగు ప్రయాణం కొనసాగించేడు. ఆ క్షణంలో ప్రతి మగవారు శ్రీసాయిగాను, ప్రతి స్త్రీ, మాయి రూపంగా అవస్తేకు గోచరించసాగేరు. వారి బండి లెండీతోట దాటగానే ఆ భావన కూడ అంతరించింది అవస్తేకు. అటుపిమ్మట కొన్నిసార్లు తన మిత్రులతో, కుటుంబ సభ్యులతో కలసి శిరిడీ వచ్చి బాబాను దర్శించుకొని వెళ్ళేడు శ్రీ అవస్తే, ఎటువంటి చాంచల్యము లేకుండా!


"అహాన్ని జయించని వారెవ్వరూ దైవాన్ని చూడలేరు" అంటారు శ్రీసాయి. ఆ విషయం అవస్తే జీవితం చాలా ప్రస్ఫుటంగా తెలియజేస్తుంది. లౌకికమైన అహంకారం జీవితాన్ని వ్యర్థం చేస్తే, ఆధ్యాత్మిక అహంకారం జన్మపరంపరలకు కారణభూతమవుతుంది.

"అవస్తే" ఒకప్రక్క మహాత్ముల సాంగత్యం కోరుతున్నా, ఎవరినీ గురువుగా స్వీకరించటానికి అతని అహంకారం అంగీకరించటంలేదు. ఆత్మజ్ఞానం కావాలని అడుగుతున్నాడే గాని, వారు ఇవ్వచూసే సమయంలో భయపడి సాధన మానుకుంటున్నాడు. అందరినీ వదలి శిరిడీకిరావటం గురుద్రోహం అని భావిస్తూనే, తాను ఇచ్చే అన్నం ముద్ద స్వీకరిస్తే, సాయి-తన గురువు ఒక్కరే అని నమ్ముతాను అని అంటూనే అందుకు నిదర్శనం కలగగానే , బాబా గురువు కాదు మంత్రగాడు అనే భావం ఏర్పరచుకున్నాడు. మొదట తనకు మంత్రోపదేశం చేసిన వారి వద్ద మంత్రం మాత్రమే స్వీకరిస్తాను కాని, వారిని గురువుగా స్వీకరించను అన్న షరతుతో మంత్రోపదేశం తీసుకున్న అవస్తే, శిరిడీకి బయలుదేరిన వెంటనే తనకు మంత్రోపదేశం చేసిన ఆమెనే తన గురువని, ఆమెను వదలి శిరిడీరావటం గురుద్రోహమని భావించాడు. అందుకే మొదటిసారి అవస్తేను చూడగానే "పిచ్చి వాడు'' అని శ్రీసాయి అనటంలోని ఆంతర్యమని'' అవస్తే అంతరంగాన్ని ఆవిష్కరిస్తారు ఆచార్యులు శ్రీ భరద్వాజ మాష్టారుగారు.

సర్వ హృదయాంతరత్వి అయిన శ్రీసాయికి అవస్తే గురించి ముందే తెలిసినా, అతని మనోచాంచల్యాన్ని తొలగించి, సరియైన మార్గములో పయనింపచేయటం తన వంతు కర్తవ్యంగా, శ్రీ రేగేపడే శ్రమను చూసి, శ్రీసాయి అవస్తేతో పాటుగా వచ్చిన రేగేను ఏమి అనకపోవటమే కాకుండా, అవస్తే పెట్టిన పరీక్షతో క్రిందపడిన పిండ రూపమైన అన్నం ముద్దను కూడ అవస్తే నుండి అడిగి స్వీకరించారు శ్రీసాయి. సత్‌సంకల్పంతో చేసే ఏమంచిపనికి అయినా సద్గురువు సహకారం ఉంటుంది అన్న దానికి ఇదొక ఉదాహరణ. అసహనానికి కారణమైన అవస్తే పై, శ్రీసాయి తన కరుణామృత దృష్టిని సారించటానికి కారణం శ్రీరేగే. సనాతన సంప్రదాయ మరాఠీ బ్రాహ్మణ కుటుంబంలో జన్మించి, ఉన్నత చదువులు చదివి, జడ్జిగా పనిచేసే శ్రీ రేగే, సాక్షాత్తు శ్రీమన్నారాయణుడిని, భృకుటిపై నిలుపుకొని ధ్యానిస్తూ, ఉన్నత ఆధ్యాత్మిక స్థితిలో ఉన్న శ్రీరేగే, మొదట శ్రీసాయి ముస్లిం అని భావించి, నిరసించాడు. అటువంటి రేగే శ్రీసాయి అపారమైన ప్రేమకు పాత్రులవ్వటానికి కారణమైన సంఘటనలు, వాటి పూర్వాపరాలు గురించి వచ్చే సంచికలో ప్రస్తావించుకుందాము.




# ఒక్క క్షణం !

అది ఒక చిన్న కొండ. ఆ కొండ మీద ఓ పూరిగుడిసె! ఓ ముసలిభార్యాభర్తా, వారికొడుకూ కోడలూ ఆ ఇంట్లో ఉండేవారు. అంతాబాగానే ఉంది. పొద్దున లేచి గుడిసెలోంచి బయటకు రాగానే విశాలమైన ప్రపంచం కనిపిస్తుంది. ఎదురుగుండా సూర్యుడు ఉదయిస్తూ పలకరిస్తాడు. కొండ కింద ఉన్న ఊరిలో ఇంటిపెద్దాయినా, ఆయన కొడుకూ పనికి వెళ్తారు. రోజంతా ఒళ్లు వంచి పనిచేసి, మర్నాటికి సరిపడా సంపాదించుకొని ఇంటికి చేరతారు.

ఓ రోజు తండ్రీకొడుకులు ఎప్పటిలాగే పనికి బయల్దేరారు. ఆ సాయంత్రం వారి ఇంటి ముందుకి ఓ నలుగురు వింత మనుషులు వచ్చారు. చారెడు మీసాలు, బారెడు గడ్డంతో వారంతా చాలా చిత్రంగా ఉన్నారు. కానీ వారి మొహాలు మాత్రం తేజస్సుతో వెలిగిపోతున్నాయి. 'ఎవరయ్యా మీరు! పాపం దారి తప్పి వచ్చినట్లున్నారు. రండి కాసిని మంచినీళ్లు తాగండి. మాతో కలిసి భోంచేయండి. ఈ రాత్రికి ఇక్కడే విశ్రాంతి తీసుకోండి', అంటూ ఇంటావిడ సాదరంగా ఆహ్వానించింది.



ఇంటావిడ మాటలకు ఆ నలుగురూ చిరునవ్వు నవ్వి 'మరేం ఫర్వాలేదు. మేము ఈ అరుగు మీదే కూర్చుంటాము. మీ ఇంట్లోవారంతా వచ్చిన తర్వాతే మేము ఇంట్లోకి వస్తాము' అని చెప్పారు. మరికాసేపటికి తండ్రీకొడుకులు ఇద్దరూ అక్కడికి చేరుకోనే చేరుకున్నారు. ఇంటి బయట ఉన్నవారి గురించి ఆ ఇంటావిడ వారితో చెప్పింది. వెంటనే ఆ ఇంటి పెద్దాయన బయటకు వెళ్లి– 'ఇంట్లో వారమంతా వచ్చేశాము. దయచేసి లోపలకి రండి' అంటూ ఆహ్వానించాడు.

'మేము నలుగురమూ ఒకేసారి లోపలకి రావడం కుదరదు. మాలో ఒకరు కీర్తికి ప్రతినిధి, మరొకరు విజయానికి సూచన, ఇంకొకరు డబ్బుకి చిహ్నం, నేను ప్రేమకు ప్రతిరూపాన్ని. మాలో ఎవరు మీ ఇంట్లోకి మొదటగా రావాలో నిర్ణయించుకోండి' అని వారిలో ఒకరు చెప్పారు. వారి మాటలు విన్న ఆ పెద్దాయన ఇంటిలోకి వెళ్ళి అందరితో ఆ విషయం చెప్పాడు. అందుకు "ఇందులో పెద్దగా ఆలోచించాల్సింది ఏముంది? ముందు డబ్బుని లోపలకి రమ్మనండి. ఈ పేదరికంతో చచ్చిపోతున్నాను', అన్నాడు కొడుకు.

'అబ్బే డబ్బుదేముంది! ఇవాళ ఉంటుంది, రేపు పోతుంది. కీర్తి శాశ్వతం కదా. ముందు ఆ కీర్తిని లోపలకు రమ్మని పిలవండి', అని చెప్పింది కోడలు.

'ఇన్నాళ్లూ నేను జీవితంలోని ప్రతి సందర్భంలోనూ ఓడిపోతూనే ఉన్నాను. ఇప్పటికైనా నేను విజయాలను అందుకోవాలని అనుకుంటున్నాను. నేను విజయాన్నే లోపలకు పిలుస్తాను', అన్నాడు తండ్రి.

'భలేవారే! మనం అరాయించుకోలేనంత డబ్బు, డప్పు కొట్టుకునేంత కీర్తి, తలపొగరెక్కేంత విజయం లేకపోయినా ఇన్నాళ్ళూ సుఖంగా ఉన్నామా లేదా! అందుకు కారణం మన మధ్య ఉన్న ప్రేమే! ఆ ప్రేమ మన జీవితాలలో లేకపోతే మిగిలినవి ఏవుండి మాత్రం ఏం లాభం? నా మాట విని వెళ్లి ఆ ప్రేమను లోపలకు పిలవండి', అని గట్టిగా చెప్పింది భార్య.

ఆవిడ మాట అందరికీ సబబుగానే తోచింది. వెంటనే వెళ్లి 'మీలో ప్రేమకు ప్రతినిధి ఎవరో ముందుగా రండి!' అని పెద్దాయన పిలవగానే అందులో ఒకరు లేచి లోపలకి అడుగుపెట్టారు. విచిత్రం! ప్రేమ లోపలకు అడుగుపెట్టగానే మిగతావారు కూడా ఆయన వెంటనే లోపలకు వచ్చేశారు.

'మీరు ప్రేమని కాకుండా మిగతా ఏఒక్కరిని ఎంచుకున్నా, మిగతా ముగ్గురూ తిరిగి వెళ్లిపోయేవారు. ఎందుకంటే ప్రేమ ఉన్న చోట విజయం ఉంటుంది. విజయం ఉన్నచోట డబ్బు, కీర్తి ఉంటాయి. మిగతా లక్షణాలు అలా కాదు! ఒకటి ఉంటే మరొకటి ఉండకపోవచ్చు!' అన్నాడు విజయానికి ప్రతినిధిగా ఉన్నవాడు. అప్పటి నుంచీ వారి జీవితాల్లోనూ, మనసుల్లోనూ ఏ లోటూ లేకుండా పోయింది.

ఒకరు ఎవరినైనా హృదయపూర్వకంగా ప్రేమిస్తే వారి ప్రేమ పొందటానికి తన ప్రాణం పణంగా పెట్టి ఎంత కార్యానికైనా సంసిద్ధులు అవుతారు. అటువంటి అవాజ్యమైన ప్రేమను

భగవంతుడి పట్ల కలిగి ఉంటే దానిని "భక్తి" అని, వారిని 'భక్తుడు' అంటారు. భగవంతుడు తన భక్తునికి బానిసయై చరిస్తాడు. అందుకు సక్కుబాయి, మీరాబాయి, నామదేవు, తుకారాం, గోరా కుంభార్ మొదలైనవారు ఉదాహరణ. భగవంతుడు అపార కరుణామయుడు, ప్రేమమూర్తి అని అంటాము. వారి ప్రేమకు పాత్రులైనవారికి జీవితంలో ఏ కొరతా ఉండదు. విశ్వజనీయకమైన అటువంటి ప్రేమను గుర్తించి, తదనుగుణంగా జీవించమనే శ్రీసాయిబాబా బోధ. ఆత్మజ్ఞానము కోసం అన్వేషణలో భాగంగా అరణ్యంలోకి తన మిత్రులతో కలసి వెళ్ళిన సమయంలో అక్కడి బంజారా తమపై చూపిన అపారమైన ప్రేమను గుర్తించగలిగిన సాయి తదనంతరము ఆయనను గురువుగా భావించిన పిమ్మట తనను ఐదుగంటలపాటు బావిలో తల్లక్రిందులుగా వ్రేలాడదీసినా, 12 సంవత్సరాలు ఒక గుహలో ధ్యానస్థులై ఉండిపోయినా అహర్నిశలు వారిని సేవించి వారి కృపకు పాత్రులై జగద్గురువుగా భాసించారు శ్రీ శిరిడీసాయిబాబా. "నా గురువును నేను సేవించినట్లు నన్ను సేవించేవారు ఒక్కరుకూడ కనిపించలేదు" అన్నారు శ్రీసాయి.

శ్రీ బాబాకు శిష్యులము ఎటూ కాలేకపోయినాము, మరి భక్తులమవుదామా! అయితే సాయిలాగ 12 సంవత్సరాలు కేవలం వేపాకు తిని వారిని సేవించ నక్కరలేదు, భక్త హనుమాన్, భక్త ప్రహ్లద, తుకారాం, మీరాబాయి, పుండలీకుడుగా మారకపోయినా, "అసూయను జయించి, అవతలివాడు మేలు పొందితే మనము ఆమేలు పొందేప్రయత్నం చేద్దాము లేదా వారికి సహకరిద్దాము. నీవు చూసేదంతా కలసి నేను, నీవు నాలో ఉన్నావు, నేను నీలో ఉన్నాను అనే భావన చేస్తుండు, ఎవరిని ఆదరించినా, ద్వేషించినా అది నాకే చెందుతుందని గుర్తించి జీవించమన్న" శ్రీసాయిబాబా బోధలోని ఆ ఒకదానినైనా ఆచరణకు ఉపక్రమించి, భక్తవశంకరుడు, అపారప్రేమమూర్తి అయిన శ్రీ శిరిడీసాయినాధుడి ప్రేమామృతాన్ని గ్రోలటానికి మన ప్రయత్నం తీవ్రతరము చేద్దాము. విశ్వవ్యాపకుడైన శ్రీ శిరిడీసాయినాధుడికి గురుపూర్ణిమ సందర్భంగా మనమిచ్చే దక్షిణ కావాలి అది. మరి మీరేమంటారు.

గురుపూర్ణిమ శుభాకాంక్షలతో...

రచన, సేకరణ : **వి.వి.పూర్ణచంద్రరావు**

## పండుగలు - పర్వదినాలు

### జూలై- 2020

1. శ్రీ గులాబ్‌బాబా జయంతి - కాటేల్ (తేదీ ప్రకారం)
4. గురుపూర్ణిమ మహోత్సవము, పవర్‌సిటీ, వైజాగ్
17. దక్షిణాయన పుణ్యకాలం ప్రారంభం
31. వరలక్ష్మీ వ్రతం, బక్రీదు.

### ఆగష్టు

3. శ్రావణ పౌర్ణమి - రాఖీపండుగ
3. గురుస్థానం - శిరిడీలో 108వ పాదుకాప్రతిష్ట మహోత్సవము
3. సద్గురువుల పాదుకామహోత్సవవము - నర్సీపట్నం
5. శ్రీ రాఘవేంద్రస్వామి ఆరాధనోత్సవము
7. విశ్వకవి శ్రీ రవీంద్రనాథఠాగూర్ వర్ధంతి (తేదీప్రకారం)
11. శ్రీకృష్ణాష్టమి
11. కులపతి శ్రీమాన్ ఎక్కిరాల కృష్ణమాచార్యుల జయంతి (తేదీప్రకారం)
15. స్వాతంత్ర్యదినోత్సవం
17. హజరత్ శ్రీ తాజుద్దీన్‌బాబా ఆరాధనోత్సవము (తేదీప్రకారం)
19. పోలాల అమావాస్య
21. శ్రీ గురుసిద్ధారూఢస్వామి ఆరాధనోత్సవం (తేదీప్రకారం)
22. వినాయక చవితి
22. శ్రీపాద శ్రీవల్లభుల జయంతి
23. శ్రీ గజానన్ మహరాజ్ ఆరాధనోత్సవము (తిథిప్రకారం)
23. ఋషిపంచమి
24. అవధూత శ్రీ వెంకయ్యస్వామి ఆరాధనోత్సవము - గొలగమూడి

### సెప్టెంబరు

1. అనంతపద్మనాభ (వ్రతం) చతుర్దశి
3. అవధూత శ్రీ చీరాలస్వామి ఆరాధనోత్సవము (తేదీప్రకారం)
3. ఖేడ్‌గామ్ శ్రీ నారాయణమహరాజ్ ఆరాధనోత్సవము
4. ఉండ్రాళ్ళతద్ది
5. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి
5. ఉపాధ్యాయ దినోత్సవము (గురుపూజామహోత్సవం)
17. విశ్వకర్మ జయంతి, మహాలయ అమావాస్య
18. అధిక అశ్వయుజమాసం ప్రారంభం
26. విజయదశమి (అధిక అశ్వయుజమాసం)

26&27 26వ సద్గురువుల పాదుకామహోత్సవము - పవర్‌సిటీ

### అక్టోబరు

2. గాంధీజయంతి
2. శ్రీలాల్‌బహదూర్‌శాస్త్రి జయంతి
16. శరన్నవరాత్రులు ప్రారంభం
23. శ్రీ సరస్వతీపూజ
24. శ్రీదుర్గాష్టమి, మహర్నవమి
25. విజయ దశమి
26. శ్రీ శిరిడీసాయిబాబా 102వ మహాసమాధిమహోత్సవం
31. వాల్మీకి జయంతి







# శ్రీ గురు చరిత్రామృతము

వివరణ : వి.వి. పూర్ణచంద్రరావు

కలియుగములో రెండవ దత్తావతారమైన శ్రీగురుడిగా ప్రసిద్ధికెక్కిన శ్రీ నృసింహ సరస్వతిస్వామి తన తీర్థయాత్రలో భాగముగా వాసర బ్రహ్మేశ్వర క్షేత్రం చేరేరు. పదిరోజులకో, పదిహేను రోజులకో ఒక్కసారి భోజనము చేస్తే కడుపునొప్పితో మరణబాధ అనుభవించే ఒక బ్రాహ్మణుడిచేత పంచభక్ష్యపరమాన్నాలు ఆరగింపచేసి (అపథ్యభోజనము) అతనిని మరణ శయ్య నుండి బయటకు లాగటమే కాకుండ, తన మాటపై అపారమైన విశ్వాసము ఉంచి ఆ బ్రాహ్మణుడితోపాటు తనకు, తన శిష్యులకు షడ్రశోపేతమయిన విందు భోజనము ఆరగింపజేసి, భక్తిశ్రద్ధలతో సేవించుకున్న సాయందేవుడు అనే గ్రామాధికారిని, ఆరోజు ఒక యవనరాజు చేతిలో అకారణ మరణదండన నుంచి కాపాడి, ఆరాజుచేత సత్కరింపబడి తిరిగి వచ్చేలా అనుగ్రహించి, తన తీర్థయాత్రను కొనసాగించి, వైద్యనాథము చేరేరు. అక్కడ కొంతకాలము గుప్తముగా ఉండదలచి, తన శిష్యులను చేరబిలచి ముందుగా గృహస్థ శిష్యులకు, గృహస్థ ధర్మాలను బోధించి, తీర్థయాత్రలకు వెడలమని గృహస్థ శిష్యులతోపాటు సన్యాసులైన శిష్యులకు కూడ తెలుపగా, సర్వసంగ పరిత్యాగులైన మేము, “గృహస్థులవలే తీర్థయాత్రలకు వెడలవలెనా!” అన్న సన్యాస శిష్యులతో, శ్రీగురుడు “సన్యాసికి, జపము, భిక్షాటనము, ధ్యానము, శౌచము, అర్చన, పరిక్రమము ధర్మాలు. అతడు స్త్రీల కథలు వినరాదు, వాహనము లెక్కరాదు, మంచము త్రాకరాదు, పగలు నిద్రింపరాదు, నిరంతరము ఆత్మద్రష్టయై ఉండాలి. వెదురు, సొరకాయ, చెక్క, మట్టి వీటితో చేసిన పాత్రలు మాత్రమే ఉపయోగిస్తూ దండధారియై సంచరిస్తూ, పగలు మాత్రమే భుజిస్తూ, సంవత్సరమంతా తీర్థాటన చేస్తూ ఉండాలి. తద్వారా అన్నింటిపై మమకార వ్యామోహాలుడిగి జీవించ గలుగుతాడు, తన తీర్థాటనలో మూడు పగళ్ళుకు మించి ఏ గ్రామములోను నివసించక, స్థిరచిత్తుడై ముందుకు సాగాలి. అట్లా తిరగటానికి శరీరములో శక్తి క్షీణించిననాడు సదా దైవాన్ని స్మరిస్తూ ఒక పుణ్యక్షేత్రంలో నివశించాలి. అంతవరకు సన్యాసి తన ధర్మాన్ని అనుసరించి తీర్థాటన చేయవలసిందే. ఆ సమయములో తనలోని బ్రహ్మజ్ఞానాన్ని పెంపొందించుకోటమే కాకుండా, అర్హులకు తెలియజేసే అవకాశము కలుగుతుంది, కనుక సన్యాసులైన మీరు కూడా తీర్థాటన చేయవలసిందే” అని తెలుపుతూ తీర్థయాత్ర చేసే విధానాన్ని వారి అభ్యర్థనపై తెలియజేయసాగేరు శ్రీగురుడు. “తీర్థాటనలో భాగముగా ముందుగా సమస్త క్షేత్రములకు మకుటాయమానమనదగిన, కాశీ క్షేత్రము చేరుకొని గంగానదీ తటాకయాత్ర చేయండి. దానివలన ఇరవై కృచ్ఛ్రవ్రతముల ఫలము కలుగును. తటాకయాత్ర అనగా, నది పుట్టిన ప్రదేశము నుండి యాత్ర ప్రారంభించి, సముద్రములో కలిసే చోటువరకు వెళ్ళి, తిరిగి, ఉద్గమ స్థానము వరకు చేసే ప్రదక్షిణను తటాకయాత్ర అందురు. గతములో తెలిసి తెలియక చేసిన పాప నివృత్తికోసం ఆచరించేదే కృచ్ఛ్రవ్రతము. మూడు రోజులు పగలు మాత్రమే భోజనము చేస్తూ, మరి మూడు దినములు రాత్రులయందు మాత్రమే భుజిస్తూ, తదుపరి మూడు రోజులు ఆయాచితముగా లభించిన పదార్థములను మాత్రమే భుజిస్తూ, మిగిలిన మూడు రోజులు పూర్తిగా నిరాహారిగా ఉంటూ 12 రోజులుపాటు చేసే సాంతపన వ్రతం లేక కృచ్ఛ్రవ్రతములు 60 చేసిన పుణ్యఫలము ఈ తటాకయాత్ర వలన లభిస్తుంది. గంగానది తటాకయాత్ర తరువాత, తీర్థరాజమైన ప్రయాగయాత్ర చేయండి. అచ్చట గంగ, యమున, సరస్వతి సంగమించును. ఆ త్రివేణీ సంగమములో స్నానము చేయండి. అందువలన ఒకసారి అనేక నదులలో స్నానమాచరించిన పుణ్యఫలము లభిస్తుంది. ఆ తరువాత ఇరవై కోసుల దూరముగల యమునానది ప్రదక్షిణం చేయండి. దీనివలన 20 కృచ్ఛ్రవ్రతముల ఫలం లభిస్తుంది. త్రివేణీ సంగమ స్నానము వలన యజ్ఞము చేసినంతటి ఫలము లభించి, మానవులకు శాశ్వత బ్రహ్మలోకనివాస యోగ్యము లభించును. అంతేకాక, పితృలోకము నందలి పితృదేవతలు కూడ ఆనంద పరవశులయ్యేదరు. అటుపిమ్మట వరుణానది, కుశావర్తి, శతద్రు, విపాశకా, వితస్తా, శరావతి అను అత్యంత మనోహరము లయ్యి ప్రవహించెడి ఆ నదులలో స్నానమాచరించండి. ఆ తరువాత అసిక్ని, మధుమతి, పయస్వి, ఘృతవతి దేవనదులలో స్నానమాచరించండి. అందువలన బ్రహ్మహత్యాది పాతకములు నశించి పవిత్రులయ్యేదురు. నిశ్చలమైన

మనోభావముతో, మనఃస్ఫూర్తిగా ఆ యా నదులలో స్నానమాచరిస్తూ ప్రదక్షిణ పూర్తిచేసినప్పుడే ఆ యా పుణ్యఫలములను సంపూర్ణముగా పొందెదరు. అంతేకాక, చంద్రభాగ, రేవతి, సరయు, గోమతి, వేదికా, కౌశికీ, నిత్యజల, మందాకినీ, సహస్రవక్త, పూర్ణా, పుణ్య, బహుదా, అరుణా నదీ తటాకయాత్రలు చేయండి. నదులు సంగమించే ప్రదేశములో చేసే స్నానము వలన అపరిమితమైన పుణ్యము లభించును. పుష్కర తీర్థము, వైరోచని, సన్నిహిత, సగుణీనది, గయా తీర్థములలో స్నానమాచరించండి. రామేశ్వరము నందలి సేతుబంధము, శ్రీరంగం, అనంతపద్మనాభం, నైమిశారణ్యం, బదరీ, కురుక్షేత్రములు దర్శించండి. శ్రీశైలయాత్ర చేసి మహాలయ తీర్థములందు స్నానమాచరించి భక్తి తర్పణములు వదలుట వలన నలభైరెండు తరముల వారు తరించెదరు. కేదారతీర్థము, పుష్కరతీర్థము, కోటితీర్థము, రుద్ర, నర్మదాతీర్థము, మాతృకేశ్వర, కుబ్జతీర్థములు, కోకాముఖీ, ప్రసాదతీర్థము, విజయతీర్థము, పూరీ చంద్రనదీ తీర్థము, గోకర్ణం, శంఖకర్ణ తీర్థములందును, అయోధ్యా, మధుర, కాంచీ, ద్వారవతి, ముక్తి క్షేత్రములను దర్శించి, తీర్థ స్నానము చేయుట అత్యంత పుణ్యప్రదము.

అనంతరము ఆరుయోజనముల దూరము కలిగిన గోదావరీ తటాకయాత్ర చేసి, గోదావరి నదిలో స్నానమాచరించటము వలన వాజపేయ యజ్ఞము చేసినంతటి మహాపుణ్యఫలము లభించును. సవ్య, అపసవ్య, వేళలయందు, తటాకయాత్ర చేయునప్పుడు నిష్ఠతో, మనోనిశ్చలముతో స్నానము చేయుటవలన జ్ఞానులయ్యెదరు. మహాపాతకులు కూడ పవిత్రులయ్యెదరు. ప్రయాగతో సమానమైన భీమేశ్వర తీర్థము, పంజరా సంగమములో స్నానమాచరించండి. గొప్పది అయిన కుశతర్పణ తీర్థములో స్నానమాచరించి, అనంత మహిమ కలిగిన పంపా సరోవరములో స్నానమాచరించి, దగ్గరలోని హరిహరక్షేత్రము దర్శించండి. అందువలన సమస్త దోషములు పరిహరించబడును. భీమరథీ తటాకయాత్ర చేయండి. దాని తీరమునగల పాండు రంగ, మాతులింగ క్షేత్రములను దర్శించండి. అటుపిమ్మట గాణ్గాపురమని పిలువబడే గంధర్వనగరము దర్శించండి. అక్కడ అత్యంత మనోహరములైన, పవిత్రమైన అష్టతీర్థములు కలవు. భీమ అమరజా సంగమము నందు కోటి తీర్థములు ఉండునని పురాణ ప్రసిద్ధి. అక్కడే కల్పవృక్షమైన అశ్వత్థ వృక్షము, దానికి ఎదురుగా నృసింహతీర్థము, దానికి ఉత్తరభాగమునందు వారాణసీతీర్థము, దానికి తూర్పు దిశన పాపవినాశతీర్థము, ఆ తరువాత కోటి తీర్థము, దానికి ఎదురుగా రుద్రపాదతీర్థము, చక్రతీర్థము, కేశవ, దేవనాయక తీర్థము దానికి ఎదురుగా మన్మథతీర్థము కలదు. అక్కడ కల్లేశ్వరుడు కలడు. అది నిరూపమానమైన ప్రదేశము. గాణ్గాపురము గంధర్వలోకము వంటిది. అది అసంఖ్యాకమైన సిద్ధులకు నిలయమైన చోటు. అక్కడ అనుష్టానము చేయువారికి ఇష్టార్థములు వెనువెంటనే నెరవేరగలవు. కల్పవృక్షము వంటి అక్కడి అశ్వత్థ వృక్షమును ఆశ్రయించి సేవించుట వలన సర్వకార్యములు నెరవేరును. అటుపిమ్మట తపోనిధి – స్థానములైన తుంగభద్ర, వరదానదీ, మలాపహానదీ, సంగమములయందు స్నానమాచరించుట వలన శతజన్మముల మహాపాపములన్నియు నశించును.

నివృత్తి సంగమము ఎంతో ఖ్యాతివహించినది. అచ్చట స్నానమువలన బ్రహ్మహత్యా పాతకము నశించిపోవును, కనుక మీరు వీలయినంత తొందరగా ఆ యా తీర్థ క్షేత్రములు చేరి పవిత్ర స్నానములు ఆచరించండి. సింహరాశిలో బృహస్పతి ప్రవేశించినపుడు సమస్త తీర్థములు గంగానదిలో చేరి ఐక్యమగును. కన్యారాశియందు గురువు చేరినప్పుడు గంగాది సకల తీర్థములు కృష్ణవేణీ నదికి, తులారాశిలోకి గురుడు ప్రవేశించినపుడు తుంగభద్ర నదికి, కర్కాటక రాశిలోకి ప్రవేశించినపుడు మలాపహా తీర్థము కృష్ణతో మమేకమగును. అప్పుడు చేయు పవిత్ర స్నానముల వలన బ్రహ్మహత్యాపాతకములు నశించును.

ఆ యా నదులు, సంగమించే మరియు సముద్రములో కలిసే చోట స్నానము చేయుట వలన అనంతమైన పుణ్యఫలము లభించును. కుంభకోణము, కన్యాకుమారి, అనంతపద్మనాభం, తిరువణ్ణామలై, కుంభకోణం, రామేశ్వరము, పక్షితీర్థము, కావేరీనదీ తీరమునందలి శ్రీరంగనాథుడు, చంద్రకుండమందలి పురుషోత్తముడిని, కోల్హాపురము నందలి మహాలక్ష్మీదేవిని, దక్షిణకాశీగా పిలువబడే కరవీరస్థానము దర్శించండి. భిల్లవటిలోని భువనేశ్వరినీ, కృష్ణాతీరమందలి సంగమేశ్వరుడిని, యుగాలయము, శూర్పాలయము, విశ్వామిత్రమహర్షి తపస్సుచేసిన ఛాయా, భగవతీ తీర్థస్థానములను, కపిలమహర్షికి గాయత్రీదేవి ప్రసన్నమైన శ్వేతశృంగిక్షేత్రము, పిఠాపురమునందలి శ్రీ దత్తాత్రేయస్వామి వారిని దర్శించండి. కళ్యాణనగరములోని వృషభాదిలోని తీర్థములను అక్కడి పుణ్యక్షేత్రములను అహోబిలములను దర్శించండి. అందువలన అరవై యజ్ఞములు చేసిన ఫలితము లభించును.

ఈ భూమండలమందలి సమస్త తీర్థములను దర్శించి, స్నానమాచరించండి. ఆ నదులు రజోదర్శనయుక్తమయినప్పుడు స్నానము చేయుట తగదు. కర్కాట సంక్రమణము మొదలు రెండు నెలల వరకు నదులకు రజస్వలా దోషముండును. కనుక అప్పుడు ఆ యా నదులలో స్నానము చేయకూడదు. అయితే, ఆయా నదీ తీరవాసులకు మాత్రము ఆ దోషం వర్తించదు. భాగీరథీ, గౌతమి, చంద్రబాగా, సింధు, సరయు నదులు రజస్వలాదోషయుక్తమయిన మూడు దినములు స్నానము చేయకుండా త్యజించవలెను. అటుపిమ్మట ఆ యా తీర్థక్షేత్రములలో స్నామాచరించి, పుణ్య క్షేత్రములు దర్శించి తరించండి. అంతేకాక, తీర్థయాత్ర సమయములలో కనుచూపుమేర కనిపించే, పుణ్యక్షేత్రాలను, తీర్థక్షేత్రాలను దర్శించి, పునీతులయ్యి, తిరిగి రండి. తిరిగి బహుధాన్య నామ సంవత్సరములో మా దర్శనము మీకు లభించగలదు" అని శిష్యులను ఆశీర్వదించి వారిని తీర్థయాత్రలకు పంపి, శ్రీగురుడు ఒక ఏకాంత ప్రదేశములో ఉండుటకు సంసిద్ధులయ్యెను. అటుపిమ్మట జరిగిన విషయ విశేషాలను వచ్చే సంచికలో ప్రస్తావించుకుందాము.



# గురుస్థానములో అష్టోత్తర శతవత్సర పాదుకాప్రతిష్ఠ మహోత్సవము

శ్రీ సాయిబాబా మొట్టమొదటిసారిగా 1854వ సంవత్సరములో శిరిడీలోని వేపచెట్టు క్రింద 16 సంవత్సరాల వయసున్నగల బాలుడిగా ప్రకటమయ్యి, శీతోష్ణాలను లెక్కచేయకుండా ఆహార పానీయాల నిమిత్తము ఎక్కడకూ వెళ్ళకుండా నిరంతరం ఒక వేపచెట్టు క్రిందే ధ్యానస్థులై ఉంటూ, తన దరి చేరిన వారి శారీరక బాధలను, ఆకు పసరులతో తగ్గించేవారు. కొంత కాలము గడచిన తరువాత ఎవరికి చెప్పకుండా అక్కడనుంచి వెళ్ళిపోయారు. ఆ విచిత్ర బాలుడు ఎక్కడనుంచి వచ్చాడు ఎక్కడికి వెళ్ళేడు అని శిరిడీ గ్రామ దేవత అయిన ఖండోబా ఆలయ పూజారి మహల్సాపతిని అడిగినప్పుడు, ఆయన ఆ బాలుడు ఎక్కడినుంచి వచ్చాడో, ఎక్కడికి వెళ్ళేడో తెలియదు గాని, ఆ బాలుడు కూర్చున్న వేపచెట్టు క్రిందగల భూగృహములో 12 సంవత్సరాలు తపస్సు చేశారని చెప్పగా, భక్తులు త్రవ్వి చూడగా ఒకరాతి పలక క్రింద భూగృహము, అందులో వెలుగుతున్న జ్యోతులను చూసి ఆశ్చర్య ఆనందాలతో అచ్చెరువు పొందేరు. ఆ తరువాత ఆ పలకను మూసి వేశారు. తిరిగి 1856 ప్రాంతములో చాంధ్‌భాయ్ పటేల్ వివాహ బృందముతో తిరిగి వచ్చిన సాయి మొదట తాను ప్రకటమైన శిరిడీలోని వేపచెట్టు క్రిందే కూర్చునేవారు. శిరిడీ ప్రజలు అడిగిన అనేక ప్రశ్నలకు బాబా సమాధానము ఒక్కటే. ఆ వేపచెట్టు, దానిమూలములోని భూగృహము తన గురుస్థానమని తాను అక్కడే 12 సంవత్సరాలు తన గురువును సేవించానని అందుకే ఇక్కడ ఉంటున్నానని చెప్పేవారు. ఆతరువాత ఒకసారి మూడు రోజులపాటు పెను తుఫాను రాగా, వేపచెట్టు వద్ద కూర్చున్న బాబా వరదనీటిలో మునిగి ఉండటము చూసిన భక్తులు బలవంతముగా సాయిని మశీదులోకి తీసుకువెళ్ళి కూర్చోబెట్టారు. ఆ తరువాత కొంతకాలము వరకు సాయి తరచూ వేపచెట్టు వద్ద నివశించేవారు. ఆ తరువాత పూర్తి కాలం మశీదులోనే ఉండేవారు. కులమతాలకు అతీతుడై జగద్గురువై బాసిస్తున్న సాయినాధుడు మొట్టమొదట ప్రకటమై, తన గురుస్థానమని చెప్పిన ఆ ప్రదేశాన్ని శిరిడీ ప్రజలు పవిత్రంగా భావించేవారు. బాబా కూర్చున్న వేపచెట్టు కొమ్మలను తాకటానికి కూడ సాహసించేవారు కాదు. పైగా బాబా ఆ ప్రదేశములో ప్రతి గురువారము, శుక్రవారము రోజులలో ధూపమేసి, దీపం వెలిగించటము ద్వారా ఈతిబాధలు తగ్గి, సంపద కలుగుతుంది అని చెప్పటముతో, శిరిడీ ప్రజలు, వేపచెట్టు వద్ద ఒక చిన్న గూటిని నిర్మించి అందులో బాబా ఫోటో ఉంచి ప్రతి గురు, శుక్రవారములలో ధూప, దీపములు సమర్పించేవారు.

నాల్గవ దత్తావతారమైన శ్రీ అక్కల్‌కోట మహరాజ్ భక్తుడైన "భాయి కృష్ణజీ ఆలీ బాగ్‌కర్" ప్రతి రోజు ఇంటిలో అక్కల్‌కోట స్వామి చిత్రపటాన్ని పూజించేవాడు. ఒకసారి అక్కల్‌కోట వెళ్ళి స్వామి వారి పాదుకలను దర్శించి పూజించాలని నిర్ణయించుకొని ప్రయాణమునకు సిద్ధమైనాడు. ఆ ముందటిరోజు రాత్రి కలలో అక్కల్‌కోట స్వామి కనిపించి "ప్రస్తుతము నా నివాసము శిరిడీ, కనుక నీవు అక్కడకు వెళ్ళి పూజించు" అని చెప్పెను. స్వామి ఆజ్ఞమేరకు శిరిడీ చేరి బాబాను దర్శించగానే సాయి అతనితో "స్వామి ఇప్పుడు నా రూపంలో ఇక్కడే ఉన్నారు కనుక నీవు అక్కల్‌కోట వెళ్ళనవసరం లేదు" అని అన్నారు. తన స్వప్న ఉత్తాంతము నిజమైనందుకు భాయి కృష్ణజీ శిరిడీలో కొన్ని నెలలు ఉండి తిరిగి తన స్వగ్రామము చేరెను. ఆ తరువాత తిరిగి 1912వ సంవత్సరము బొంబాయి నుండి డాక్టరు రామారావు కొఠారే, అతని కాంపౌండరు శిరిడీ బయలుదేరుతుండగా, కాంపౌండరు స్నేహితుడైన భాయికృష్ణజీ కూడ వారితోపాటు శిరిడీ వచ్చెను. శిరిడీలో వారికి సగుణ్‌మేరునాయక్, జి.కె. దీక్షిత్ బాగా సన్నిహితులయున్నారు. ఒకసారి మాటల సందర్భములో భాయికృష్ణజీ తాను శిరిడీకి రావటానికి కారణమైన తన స్వప్న వృత్తాంతము తెలియజేయగా, అది విన్న అందరూ బాగా ఆనందించి, పాదుకార్చనకోసం అక్కల్‌కోట వెళ్ళటానికి నిశ్చయించుకొన్న సమయంలోనే సాయి రూపంలో స్వామి శిరిడీలోనే ఉన్నారని అనుభవం కలిగింది కనుక, సాయిసన్నిధిలో ఇక్కడే మనము పాదుకలను ప్రతిష్ఠించి, పూజిస్తే సాయి- స్వామి అభేదస్థితి అందరికీ అనుభవమవుతుంది కనుక రాతి పాదుకలు ప్రతిష్ఠించాలని అందరు నిర్ణయించుకొన్నారు, చివరకు సాయి మొట్టమొదట శిరిడీలో ప్రకటమై, తన గురుస్థానమని చెప్పిన వేపచెట్టు క్రింద పాదుకలు ప్రతిష్ఠించాలని తీర్మానించుకున్నారు. విషయం అప్పటికే బొంబాయి వెళ్ళిన డాక్టర్ రామారావు కొఠారేకు

తెలియజేయగా అతను శిరిడీ వచ్చి, పాదుకలు నమూనా గీసి, ఖండోబా ఆలయములో గల శ్రీఉపాసనీ బాబా దగ్గరకు తీసుకొని వెళ్ళేరు. శ్రీ ఉపాసనీ బాబా పాదుకల చిత్రంలో కొన్ని మార్పులు చేసి పాదుకలకు నలువైపులా శంఖ, చక్ర, గద, పద్మము మొదలైన గుర్తులు చేర్చి, బాబా యొక్క యోగశక్తిని కల్పవృక్షము అయినా వేపచెట్టు ఔన్నత్యాన్ని తెలియజేసే విధముగా

సదా నింబ వృక్షస్య మూలాధి వాసాత్
సుధాస్రావిణం తిక్తమప్య ప్రియంతం
తరుం కల్ప వృక్షాధికం సాధయంతం
నమామీశ్వరం సద్గురుం సాయినాధమ్...

కొన్ని వ్రాసి ఇచ్చి, దానిని కూడ రాతిపై చెక్కించి తీసుకురమ్మన్నారు.

వెంటనే డాక్టరు కొతారే బొంబాయి వెళ్ళి, పాలరాతిపై పాదుకలను, శ్లోకాన్ని చెక్కించుకొని శ్రీ ఉపాసనీ బాబా వద్దకు తెచ్చారు. అది 1912వ సంవత్సరము శ్రావణ శుద్ధపౌర్ణమి, గురువారం. శ్రీ ఉపాసనీ బాబా ఆ పాదుకలను భక్తులతో కలసి ఊరేగింపుగా ఖండోబా నుండి ద్వారకామాయి వరకు తీసుకొని వెళ్ళి, బాబా ముందు ఉంచి గురుస్థానములో ప్రతిష్ఠించుటకు అనుగ్రహ పూర్వక అనుమతిని వేడేరు. బాబా చిరుమందహాసముతో ఆ పాదుకలపై తన చేతినుంచి, "ఇవి భగవంతుని పాదుకలు వాటిని వేపచెట్టు మూలము వద్ద ప్రతిష్టించండి. అందరికీ మేలు జరుగుతుంది" అని, తన స్పర్శతో పాదుకలను పునీతము, సజీవము చేసి అనుగ్రహ పూర్వక అనుమతి ఇవ్వటంతోపాటు, అంతకు ముందురోజే బొంబాయి నుండి పాస్తాసేట్ అనే పార్సీ భక్తుడు పంపిన 25 రూపాయలు కూడ పాదుకా ప్రతిష్ఠ సందర్భముగా అగు ఖర్చు నిమిత్తము బాబా ఇచ్చిరి. వెంటనే అందరూ ఊరేగింపుగా వాటిని గురుస్థానము దగ్గరకు తీసుకురాగా సరిగ్గా 11గంటలకు శ్రీ ఉపాసనీ మహరాజ్ ఆ పాదుకలను వేపచెట్టు మూలమున ఒక చిన్న దిమ్మెపై పాదుకలను ప్రతిష్ఠించిరి.

బ్రహ్మ కడిగిన పాదము బ్రహ్మము తానైన పాదము అన్నట్లు, జగద్గురువైన శ్రీ శిరిడీ సాయినాధునికి ప్రతిరూపముగా 1912 వ సంవత్సరము శ్రావణ శుద్ధపౌర్ణమి రోజు ఉదయం 11 గంటలకు బాబా పాదుకలు శ్రీ ఉపాసనీ మహరాజ్‌చే ప్రతిష్ఠించబడి, గురు సంప్రదాయములో పాదుకా విశిష్టతకు నాంది పలికి ఈ సంవత్సరానికి (2020) 108 సంవత్సరాలు పూర్తి అయ్యింది. నాడు పాదుకా ప్రతిష్ఠ సందర్భముగా మొత్తము వందరూపాయలు ఖర్చుకాగా బాబా ఇచ్చిన 25 రూపాయలు పోను మిగిలిన 75 రూపాయలు భక్తుల ద్వారా విరాళముగా సేకరించి ఖర్చు చేసిరి. అప్పటినుంచి జి.కె. దీక్షిత్ నిరంతరం పాదుకలకు పూజ చేస్తూ, గురు–శుక్రవారములలో అక్కడి గూటిలో దీపము వెలిగించి, ధూపము సమర్పించేవాడు. డాక్టర్ కొతారే దీపపు నూనె ఖర్చుకుగాను నెలకు 2 రూపాయలు దాదాపు 5 సంవత్సరాలపాటు పంపెను. అప్పటి వరకు చిన్న గూటిగా ఉన్న ఆ ప్రదేశము విస్తారము చేయుటకు, పైకప్పు నిర్మించుటకు చుట్టూ కంచెను వేయుటకు సగుణ్‌మేరునాయక్ 7 రూపాయల 8 అణాలు ఖర్చుచేసెను.

గురుస్థానములో వేపచెట్టు, దానికి తూర్పు–దక్షిణ దిక్కులలో రెండు చిన్ని గూడులు దీపము నిమిత్తము నిర్మించారు. వేపచెట్టుకు ముందు పడమర దిశలో పాదుకలు, ఉత్తర దిశలో బాబా చిత్రపటము దాని ముందు మేఘుడుకు బాబా ఇచ్చిన శివలింగము మేఘుడు మరణానంతరం ప్రతిష్టించిరి. ప్రతి శివరాత్రికి అక్కడ మహారుద్రాభిషేకము నిర్వహింతురు.

బాబా మహాసమాధి అనంతరము, 1920లో అంతవరకు చిన్న గూడుగా ఉన్న ఆ ప్రదేశము కొంచెము విస్తారము చేసి, చిన్న దేవాలయము నిర్మించిరి. 1940లో శ్రీ శిరిడీ సాయిబాబా సంస్థాన్‌వారు గురుస్థానములోని మందిరాన్ని మరి కొంత విస్తరించిరి. 1974లో గురుస్థానములో మందిరము పెద్దదిగా విస్తరింపచేసి ఒక అద్భుతమైన మందిరము నిర్మాణము సంస్థానము వారు చేయటమేకాకుండా, సమాధి మందిరములోని బాబా విగ్రహము చెక్కిన తాలిమ్ కుమారుడైన బాలాజీ వసంత తాలిమ్ చేత చెక్కించిన 3 అడుగుల పాలరాతి బాబా విగ్రహము ప్రతిష్టించి, నిరంతరము పూజ చేయుటకు పూజారిని కూడ నియమించిరి. భక్తుల సౌకర్యార్ధము ప్రదక్షిణాల కొరకు క్యూలైను కూడ ఏర్పాటు చేసిరి. గురుస్థానము చుట్టూ సామాన్యులతోపాటు ఎందరో మహాత్ములు కూడ ప్రదక్షిణలు చేస్తూ , అక్కడ నామజపం చేస్తూ ఉండేవారు. అప్పట్లో గురుస్థానముతో ప్రారంభించి, సమాధి మందిరము, ద్వారకామాయి చుట్టూ ప్రదక్షిణ తిరుగుతూ గురుస్థానము వద్దకు చేరటము ఒక మహా ప్రదక్షిణ అని చేసేవారు. శేజ్‌హారతి అనంతరము మరుసటి ఉదయం కాకడ హారతి ముందువరకు రాత్రి సమయంలో ఎందరో యోగులు, తాపసులు గురుస్థానముచుట్టూ ప్రదక్షిణ చేసేవారు అని ప్రతీక. 1992 ప్రాంతములో తెల్లవారుజామున 4 గంటలకు మా దంపతులము ప్రదక్షిణకు వెళ్ళాము. దండకమండలుధారియైన ఒక యతీశ్వరులు గురుస్థానము ముందటి సిమ్మెంట్ బల్లపై కూర్చుని జపమాల తిప్పుతూ దర్శనమిచ్చారు. వారికి నమస్కరించి పదిరూపాయలు దక్షిణ ఇవ్వబోతే, చిరునవ్వుతో వద్దు రెండు చాలు అంటూ రెండు రూపాయల దక్షిణ తన కమండలములో వేయమని చెప్పి, అందులోని వికసించిన రెండు గులాబీలు మాయిద్దరికీ చెరి ఒకటి ఇచ్చి, ఆశీర్వదించారు. తలపై జట ముడి, తెల్లటి పొడుగాటి

గెడ్డము, కాషాయ పంచ ధరించి, ఎడమ చేతి దగ్గర కమండలము, దండముపై ఉంచిన కుడిచేతిలో జపమాల, పద్మాసనుడై కూర్చున్న ఆయన అలనాటి మహర్షిలా గోచరిస్తూ, పచ్చటి పసిమి ఛాయతో మెరిసిపోతున్న ఆ స్వామి ఇచ్చిన అలవిరసిన గులాబీలు మహాప్రసాదంగా స్వీకరించి, వారికి నమస్కరించి, అంతటి అదృష్టాన్ని కలుగజేసిన సాయికి కృతజ్ఞతగా గురుస్థానము చుట్టూ మరొక్క ప్రదక్షిణము చేసి చూసేసరికి ఆయన అక్కడలేరు. మాతో ప్రదక్షిణ చేస్తున్న వారిని అడిగితే "ఆ సిమెంట్ బెంచీమీద ఎవరూ లేరే, ప్రదక్షిణ మధ్య వెళ్ళి మీరీ గులాబీ పూలు ఎక్కడనుంచి తెచ్చారు అని తిరిగి మమ్ములను ప్రశ్నించారు. అదీ సాయి మహిమ. "మహాత్ములు సహితము సాయిని తమకంటే అధికులని తెల్పేరు" అని శ్రీ భరద్వాజగారు అన్నమాటలకు ప్రత్యక్ష నిదర్శనం అది.

గురుస్థానము ఎదుట భక్తులు ధూపము వేయుటకు గాను గురు, శుక్రవారములలో సంస్థానము వారు తాత్కాలిక ధుని కూడ ఏర్పాటు చేశారు. క్రమేపి గురుస్థానము ప్రాముఖ్యత తెలిసి వేలాదిగా భక్తులు దానిచుట్టూ ప్రదక్షిణాలు చేస్తూ, పారాయణ చేస్తూండగా సంస్థానమువారు గురుస్థానము చుట్టూ ఉన్న కట్టడములను కూల్చివేసి మరింత విస్తరించారు. అయితే ఆ విస్తరణలో కాంక్రీటు ప్రాధాన్యత పెరిగిపోయి చివరికి వేపచెట్టుకు మూలానికి ప్రాణవాయువు, నీరు అందని పరిస్థితి ఏర్పడటంతో బాబాకు, అత్యంత ప్రీతిపాత్రమై మనపాలిట గురుస్థానమైన, అప్రదేశములోని కల్పవృక్షమైన వేపచెట్టును పరిరక్షించదలచిన సంస్థానమువారు, వృక్ష సంరక్షణా విభాగము వారి సలహా, సూచన మేరకు వేపచెట్టు చుట్టూ వున్న సిమెంటు కట్టడములను కూల్చివేసి 2007 సంవత్సరములో వేపచెట్టు ముందు భాగములో నూతన గురుస్థాన మందిరము చిన్నది నిర్మించి, అందులో బాబా చిత్రపటాన్ని, శివలింగాన్ని పాదుకలను పునఃప్రతిష్ఠించారు. నేడు భక్తులు దర్శించుకుంటున్న గురుస్థానము అదే. పాత గురుస్థానములో ఉన్న 3 అడుగుల బాబా పాలరాతి విగ్రహాన్ని, బాబా వస్తు ప్రదర్శన శాలలో ఉంచారు.

గురుస్థానము ప్రతి రోజు ఉదయం 4 గంటలకు తెరుస్తారు. 4-35 నిముషములకు గురుస్థానమును శుభ్రపరచి, 4-45, 5-00 గంటల మధ్య గురుస్థానములోని పాదుకలకు, శివలింగానికి అభిషేకము చేసి అనంతరం అలంకరిస్తారు. మధ్యాహ్నము 11-45 నిముషములకు మరల గురుస్థానము శుభ్రము చేసి నివేదన సమర్పిస్తారు. తిరిగి సాయంత్రం 4గంటలకు గురుస్థానము శుభ్రపరచి, దీపములలో నూనె పోసి వత్తి సరిచేస్తారు. సమాధి మందిరములో జరిగే సాయంత్రం హారతికి 5 నిముషాలముందు గురుస్థానములో పూజ చేసి, నివేదన సమర్పిస్తారు. రాత్రి 10గంటలకు గురుస్థానము మూసివేస్తారు.

లక్షలాది మందిని శుభ్రమైన మార్గములో నడిపించటానికి మన మధ్య అవతరించిన జగద్గురువు శ్రీ శిరిడీ సాయినాథుని తన రూపంగా ప్రతిష్ఠింపచేసిన గురుస్థానము దర్శనము ద్వారా, దాని చుట్టూ ప్రదక్షిణద్వారా మనలో సత్ ప్రవర్తన, నడక, సమకూర్చగలదు. 2020 సంవత్సరము శ్రావణపౌర్ణమికి గురుస్థానములో పాదుకలు ప్రతిష్ఠించి 108 సంవత్సరాలు పూర్తవుతుంది. గత 25 సంవత్సరాలుగా విశాఖపట్నములో ప్రతి సంవత్సరము శ్రావణ మాసములో పాదుకామహోత్సవము నిర్వహిస్తూ, శ్రీ శిరిడీ సాయిబాబా పాదుకలు, కఫ్నీ, చిలుము, శ్రీ అక్కల్‌కోటస్వామి , శ్రీ తాజుద్దీన్‌బాబా, శ్రీ రామిరెడ్డితాత, శ్రీ పూర్ణానందస్వామి, శ్రీ పాకలపాటి గురువుగారు, శ్రీ గురుసిద్ధారూఢా ఇంకా ఎందరో మరెందరో దత్తావతారుల, అవధూతల, మహాత్ముల పాదుకలు, వారి దివ్య వస్త్ర, వస్తు సముదాయము అన్నీ ఒక్కచోట చేర్చి, సద్గురువుల పాదుకామహోత్సవము శ్రీ శిరిడీసాయి సేవాట్రస్టు నిర్వహించగలగటము సద్గురువుల అనుగ్రహానికి ప్రతీక. అంతే కాకుండా రాష్ట్రంలోని అనేక ప్రాంతాలలో కూడ పాదుకామహోత్సవాలు నిర్వహించి, అనాది సిద్ధమైన దత్త సంప్రదాయములో అత్యంత ప్రాముఖ్యత సంతరించుకున్న పాదుకల విశిష్టతను తెలియచేయటానికి మావంతు కృషి చేస్తున్నాము. అనేక సందర్భాలలో అనేక ప్రదేశాలలో నిర్వహించిన సద్గురువుల పాదుకామహోత్సవాలకి విచ్చేసిన లక్షలాదిమంది భక్తులు సాయి స్వరూపాలయిన అంతమంది పాదుకలను ఒక్కచోట దర్శించి, స్పర్శించి పునీతులయి పరవశించారు. అదే బాబా మాకు ప్రసాదించిన అద్భుతవరం.

గురుస్థానములో పాదుకలు ప్రతిష్ఠించి నేటికి అష్టోత్తర శత వసంతాలు పూర్తయిన సందర్భముగా, ఆంధ్రదేశములో గత 25 సంవత్సరాలుగా సద్గురువుల పాదుకామహోత్సవము నిర్వహిస్తున్న శ్రీ శిరిడీసాయి సేవాట్రస్టు విశాఖపట్నం వారు ఆగష్టు 3వ తేదీ సోమవారము పవర్‌సిటీలో నూతనముగా నిర్మించబడుతున్న "శ్రీసద్గురుపాదుకాక్షేత్రము" ఆవరణలో ప్రజల దర్శనార్ధం శ్రీ దత్తావతార అవధూతల మహాత్ముల పాదుకా సహిత వస్త్ర, వస్తువుల ప్రదర్శన ఏర్పాటుచేయదలచారు.

**(గురుస్థానములో అష్టోత్తర (108) శత వసంతాల పాదుకా ప్రతిష్ఠ సందర్భముగా ప్రత్యేక వ్యాసం)**

రచన, సేకరణ :

**వి.వి. పూర్ణచంద్రరావు**

**శ్రీ శిరిడీసాయి సేవాట్రస్టు**, పవర్‌సిటీ, వైజాగ్

సెల్ : 9849645224

# అద్భుత ఫల ప్రదాయని ఆషాఢి

ఆషాఢ మాసాన్ని శూన్యమాసమని చాలా మంది అభిప్రాయంగానీ ఈ మాసంలోనే జగన్నాధస్వామి (పూరీ) రథయాత్ర జరగటం – ఆషాఢ శుద్ధ ఏకాదశి శయన ఏకాదశి. భగవానుడు విశ్రాంతికై యోగ నిద్ర ప్రారంభించి కార్తీక శుద్ధ ఏకాదశి నాడు(ఉత్థాన ఏకాదశి) లేస్తాడని పురాణ గ్రంథములు తెలియజేస్తున్నాయి. అలాగే ఆషాఢ శుద్ధ పూర్ణిమ గురుపూర్ణిమ నుండి కార్తీక శుద్ధ పూర్ణిమ వరకు 4 మాసాలు. గృహస్థులు ఏకాదశి నుండి ఏకాదశి, ఋషులు పౌర్ణమి నుండి పౌర్ణమి వరకు 4 మాసాలు చాతుర్మాస దీక్షలు చేస్తారు. వర్షాకాలంలో తిరగలేని పరిస్థితి కూడా ఉంటుంది. ఎల్లపుడూ వ్యవహారాల్లో ప్రాపంచిక వ్యాపకములలోనున్న వారు,



దైవకార్యక్రమములుచేయుటకు అనుకూలమగుకాలము. ఈ చాతుర్మాస వ్రతదీక్షలో కఠిన నియమాలు కలవు, గృహస్థులకు కొన్ని మినహాయింపులతో దీక్షలు చేయవచ్చని విజ్ఞులు తెలియజేశారు. మనిషికి ఎదురుగా ఉన్నప్పుడు పొగడటం కంటే, మనిషి లేనపుడు అంటే పరోక్షంగా ఉన్నప్పుడు చేసిన స్తుతులు, పూజలు ఎక్కువ ఆనందాన్ని కల్గించటమేగాక ఆ వ్యక్తులపై ప్రత్యేక ఆదరణ, అభిమానం ఉంటాయి. అందుకే శ్రీ మహావిష్ణువు శయన సమయంలో చేసిన దీక్షలు, పూజలు ఎక్కువ పుణ్యప్రదం. ఇక గురుపూర్ణిమ శ్రీవ్యాస భగవానుని జయంతి. సాక్షాత్ నారాయణుడే వ్యాసమహర్షిగా గురువుగా అవతరించి మానవుల అజ్ఞానాంధకారాన్ని పారద్రోలిన జ్ఞాన భాస్కరులు. తల్లి, తండ్రి పిల్లలకు విద్య చెప్పిస్తారు, పెండ్లి చేస్తారు, పిల్లల్ని కనమంటారు, ఆస్తినిస్తారు, ఐహిక భోగాలు అనుభవించటానికి అన్ని ఏర్పాట్లు చేస్తారు కానీ ఈ జనన మరణ చక్రం నుంచి దాటించలేరు. “గురువు లేకున్నను గురుతెట్లు గలుగురాయని, తాళము చెవి లేక తలుపెట్టులుదురా, అజునికైన వాని యబ్బకైన” అని గురువిశిష్టతను ఎందరో మహాత్ములు చెప్పారు. గురువు శపిస్తే హరిహర బ్రహ్మాదులైనా అవతారములు ఎత్తి భక్తుల్ని కాపాడుకోవాలిగానీ ప్రత్యామ్నాయముగా వారు ఏమీ చేయలేరు. సనకసనందనాదులు జయ విజయుల్ని శపిస్తే, శ్రీహరి శిరస్సు వంచి నమస్కరించి అవతారములు ఎత్తవలసి వచ్చిందిగదా. శ్రీరామ, శ్రీకృష్ణ మానవావతారములలో వశిష్ఠ సాందీపని మహర్షులు వద్ద గురు శుశ్రూష చేశారుగదా, అంటే గురుమహిమ వర్ణనాతీతం. శ్రీ గురు పాదరజము సోకినంత మాత్రమున సర్వశుభములు కలుగును. శ్రీ శంకర భగవత్పాదులు గురు సేవ చేయలేదా. వేమన, సిద్ధప్ప, శ్రీ వివేకానంద వేయేల ఎందరో మహనీయులు గురుసేవజేసి తరించలేదా. పరబ్రహ్మ శక్తి కోటానుకోట్ల సూర్య ప్రభలతో వెలుగొందునది, అట్టి కాంతిని మానవ (మాంస) నేత్రములు చూడలేవు. వెయ్యి ఓల్టేజీగల్గిన కాంతిని చూడలేము కదా అలాగే సూర్యుని చూస్తూ ఎండలో ఎంతసేపు ఉండగలవు. అదే సూర్యుని కాంతి చంద్రునిపై బడి అది వికీ కరణము పొందిన వెన్నెలను హాయిగా చూడగలము. ఎంతో ఆహ్లాదముగా ఆనందించగలము. ఈ గురు చంద్రుడు అట్టివాడు పరబ్రహ్మ శక్తిని తాను తీసుకొని శిష్య కోటికి వెన్నెలలా ప్రసరింపజేయగల అమృత కిరణుడు, అందుకే గురుమూర్తి – గుణనిధి. గురు మండల రూపిణీ అని లలితా సహస్రములో తెలియజేసిన వాస్తవము గ్రహింతురుగాక బ్రహ్మలోకములో చేసిన పాపాలు విష్ణులోకంలో పోతాయి విష్ణులోకంలో చేసిన పాపాలు గురుపాదాల నాశ్రయిస్తే పోతాయని శాస్త్రవచనమ్. ఎన్ని శాస్త్రాలు చదివినా ఎంత తపస్సు చేసినా గురు పాద సేవకు సాటిరాదని స్థాన, అంగ, భావ శుశ్రూషలచే గురుమనమ్ము నానందింప జేయువానికి ముల్లోకాల్లో ఎవరు సాటిరారు. దేవుడు లేడని వాదించే హేతువాదులుండ వచ్చు గానీ గురువు లేడని వాదించగలవారు గలరా? శ్రీ గురు సర్వకారణ భూతా శక్తి అన్నారంటే గురు వెంతటివారో తెలుస్తున్నదిగదా.. గురుడు నవగ్రహాలలో పెద్ద గోళం – జ్యోతిషంలో కూడా సర్వశుభ కారకుడు శతశాతం శుభఫలితాల్ని ఇచ్చే గ్రహం బుద్ధికి, ధనానికి కారకుడు కూడా గురుడే. గురువారం గొప్ప శుభవారం “గురుగీత” శివుడే పార్వతికి తెల్పినాడంటే ఎంత మహత్యము గలదోకదా. కృష్ణుని ‘కృష్ణం వందే జగద్గురుమ్’ అని స్తోత్రము చేయుచున్నాము కదా. మార్గదర్శి, సత్య, ధర్మ, న్యాయ, సౌశీల్య, ప్రవర్తనా నియమావళిని పాటింపచేసి ఇహ, పర సౌఖ్యాల రెంటిలో ఏది శాశ్వత ఆనందాన్నిస్తుందనే విషయాన్ని వివరించి పరమ పద సోపానములను ఎక్కించగల ధీశాలి. కఠిన శిలలను కళాఖండాలుగా దేవతామూర్తులుగా చెక్కి పూజ్యత కల్పించగల శిల్పి గురువు మాటలు పెక్కువేల? ఈ క్రింది శ్లోకాలను అవగాహన చేసుకుంటే చాలు.

శ్లో॥ దుర్లభమ్ విషయత్యాగో దుర్లభమ్ తత్త్వ దర్శనమ్
దుర్లభా సహజావస్థా సద్గురో కరుణా వినా

శ్లో॥ సప్తకోటి మహామంత్రాః చిత్త విభ్రమకారకాః
ఏకేవ మహామంత్రో గురు రిత్యక్షరద్వయః

కావున గురుపూర్ణిమనాడు శ్రీ గురుదర్శనమ్ సేవ, గుర్వ ధర్వ శీర్షోపనిషత్ పారాయణ, గురుపాదుకాస్తవపఠనమ్ శ్రీవ్యాసభగవాన్, శ్రీ శంకరాచార్యులు వంటి గురువులందరినీ స్మరించి పూజించి, తరించుట మానవుల కర్తవ్యమ్. శ్రీ చక్రార్చనలో కూడ ఆసద్గురు త్రయ వంశాభివృద్ధిరస్తు సర్వమ్ శ్రీ గురుమండలరూపిణీ శ్రీలలితా పరాంబికా దేవతార్పణమస్తు అనుటలో గురుమహిమ ఎంతటిదో గుర్తించెదరుగాక.

జూలై 4వ తేదీ గురుపూర్ణిమ సందర్భముగా శుభాకాంక్షలతో...


రచన : **శ్రీ విశ్వనాథ చైతన్యమహరాజ్**, ఎందువ, శ్రీకాకుళం

# జిజ్ఞాస

వివిధ సందర్భాలలో భక్తులు అడిగిన ప్రశ్నలకు భగవాన్ రమణమహర్షి అందించిన జ్ఞాన గుళికలను "జిజ్ఞాస" శీర్షిక ద్వారా "శ్రీరమణవిలాసం" సౌజన్యముతో మీకందిస్తున్నాము.

– సంపాదకుడు.

కొందరు స్త్రీలు అన్ని యాత్రలు చేసి శ్రీరమణుల దగ్గరకు వచ్చారు, శ్రీరమణులతో, "భగవాన్! పరాత్పర స్వరూపం అంటే ఏమిటో మీ ద్వారా తెలుసుకోవాలని ఉంది" అని ప్రార్థించారు. భగవాన్ దరహాసంతో, "మీరు ఆ యా దేవతలను చూసి వచ్చారు కదా? అన్నీ తానైనప్పటికీ అతీతంగా ఉండేదే పరాత్పర రూపం. మీరు తీర్థ యాత్రలు చేయటం వలన మీకు ఈ ప్రశ్న ఉదయించింది. మీకు ఈ మేలు జరిగింది" అన్నారు.



ఒకరోజున భోజన సమయంలో ఒక భక్తుడు భగవాన్‌ని – మీ విస్తరి నుండి ప్రసాదాన్ని అనుగ్రహించమని ప్రార్థించాడు. భగవాన్ ఇలా అన్నారు. నేను తింటున్నాను అనే భావన లేకుండా తింటే, తిన్నదంతా ప్రసాదమే అవుతుంది. అన్ని విషయాలలోనూ ఇంతే. నా విస్తరి నుండి నీకు ప్రసాదం పెడితే నాకు ఖాళీ విస్తరి మిగులుతుంది. ఎందుకంటే నీకు పెడితే భక్తులందరూ తలాకాస్త తీసేసుకుంటారు. నా విస్తరి నుండి పదార్థాన్ని తీసుకొని తినటంలో ఏమీ ప్రత్యేకత లేదు. నిజమైన భక్తుడిగా ఉండటానికి ప్రయత్నించు. గురువు స్నానం చేస్తే ఆ నీళ్ళు తాగటం, గురువు అన్నం తింటుంటే ప్రసాదం అని ఆయన విస్తరిలోంచి అన్నం తీసుకోవటం ఈ చేష్టల వలన ప్రయోజనం లేదు. అది ఆడంబర భక్తి అవుతుంది. భక్తిని రహస్యంగా ఉంచుకోవాలి. వ్యక్తం చేయరాదు. వీటి వలన దేవుడు మోసపోడు. నిన్ను నీవు దేవునికి అర్పించుకోవటమే నిజమైన భక్తి.

ఒకరోజున ఒక ఆవిడ శ్రీరమణుని సన్నిధికి వచ్చి శ్రీరమణునితో **"మనస్సు పరిపరి విధాల పోతోంది, ఏమి చేయను స్వామి?"** అని అడిగింది. "ఒకే విధంగా పోయేటట్లు చూడు" అన్నారు శ్రీరమణులు. ఆమె వెళ్ళాక రంగన్ అనే భక్తుడు "అది చేతనైతే ఇంకేమి కావాలి–జ్ఞానమే కదా?" అన్నారు. "మరి ఏం చేయను? రాగానే తాము జ్ఞానులై పోవాలని ఆశ పడతారు. చాలా సులభం అనుకుంటారు. దాంట్లో ఉండే కష్టాన్ని గుర్తించరు. సుడిగాలి వలె తిరిగే మనస్సును సాధనల ద్వారా పరమాణు రూపంలోకి మార్చుకొని స్వరూపాన్ని వెతికి అందులో లీనమవ్వాలి. ఎంత కష్టం కాకపోతే భగవద్గీతలో జ్ఞానులు అరుదుగా ఉంటారు అని చెప్పారు శ్రీకృష్ణ పరమాత్ముడు" అన్నారు భగవాన్.

సర్వాధికారి ఒక రోజున ఒక కుక్క పిల్లని కోపంతో కొట్టబోతున్నాడు. శ్రీరమణులు, "కుక్క పిల్ల అనే కదా! దానిని కొట్టటానికి ప్రయత్నిస్తున్నావు. అదే మనిషి అయితే అలా చేస్తావా? అంత ఆగ్రహం వస్తుందా? మనిషికీ, దీనికి ఏమిటి భేదం, పై తోలు తప్ప. నీవు సర్వాధికారని దానికి ఏమి తెలుసు. ఛీ! అవతలికి ఫో! హింసించటానికేనా నీ అధికారం'' అని ఆగ్రహించారు. శ్రీరమణులు కొండపై ఉండగా ఒక వ్యక్తి శ్రీరమణుని దగ్గరకు వచ్చే భక్తులను శాసిస్తూ ఉండేవాడు. ఒక భక్తుడు నవ్వుతూ, "ఈ మేనేజరుగారు మిమ్ములను ఎంతకు కొన్నాడు" అని అడిగారు శ్రీరమణులు జవాబుగా, "ఐదువేలకు" అని ఇక్కడకు భక్తితో వస్తారు. తరువాత ఆజ్ఞాపిస్తారు. వారి సమయం అయిపోగానే వెళ్ళిపోతారు" అన్నారు నవ్వుతూ. కొన్ని రోజులకు భక్తులు అందరూ కలసి అతనిని వెళ్ళగొట్టారు.


ఒక భక్తురాలు ఒక రోజున నా సకలాన్ని అంటే ఐశ్వర్యాన్ని, హోదా ఇలా అన్నీ అర్పిస్తున్నాను అని వీణను మీటుతూ ఒక గంటసేపు పాడింది. శ్రీరమణులు "ఇన్ని పదాలు ఎందుకు? ఇవి అన్నీ కలిగి ఉన్న "నేను"ను అర్పిస్తున్నాను అంటే సరిపోయేది కదా 'నేను'ను ఉంచుకొని అన్నీ అర్పిస్తే ఏమి ప్రయోజనం? అన్నారు.

ఒకసారి శ్రీరమణమహర్షి సన్నిధిలో పండితుల మధ్య చర్చ జరుగుతోంది. విష్ణు అనే భక్తుడికి ఆ చర్చ చూసి శ్రీ ఆదిశంకరులు గుర్తుకు వచ్చారు. వారు వెళ్ళిపోయిన తరువాత విష్ణు దిగులుతో శ్రీరమణుని సమీపించి, "నాలాంటి చదువురాని వారికి విముక్తి లేదా" అని అడిగాడు. శ్రీరమణులు కరుణతో, "ఈ శాస్త్ర చర్చ నిస్సారం. నిరుపయోగం. సత్యాన్ని దర్శించటానికి పాండిత్యంతో పని లేదు" " ఉన్నట్లుండు నిశ్చలంగా ఉండు. అదియే సత్యం" అని బోధించారు. ఆ వ్యక్తి ధైర్యం పొందాడు. ఒక వ్యక్తి శ్రీరమణమహర్షి సన్నిధిలో నేను శాస్త్రాలు చదవ లేదు. వేదాంతం తెలియదు. నాకు తరించే ఉపాయం చెప్పండి" అని అడిగాడు. శ్రీరమణులు కరుణతో అతని వంక చూస్తూ "ఉన్నది–నలుబది" పుస్తకాన్ని శ్లోకం తరువాత శ్లోకం పారాయణ చేస్తూఉండండి. –అర్థంకాక పోయినా – అలా కొంత కాలం చేస్తే ఆ శ్లోకంలోని శబ్దం అదృశ్యమై సత్యం అవగతమౌతుంది" అన్నారు.

సౌజన్యం : **శ్రీ రమణకరుణావిలాసం** సేకరణ : **'శ్రీ'**

# షేగామ్ - శ్రీ గజానన్ మహరాజ్

శిరిడీ సాయికి సమకాలికులై, సద్గురువు కూటమికి చెందిన వారు మహారాష్ట్రలోని షేగాంలో కొలువైన శ్రీ గజానన్ మహరాజ్. "మా సంప్రదాయమే వేరు, మేము చెవిలో ఉపదేశించమని బోధించటమే కాక, ఆద్యంతాలు లేని ఈ పాదాలు పరమ పవిత్రమైనవి. వాటిని ఆశ్రయించిన వారిని, శరణుజొచ్చిన వారిని నిరంతరము కాపాడుటయే మా కర్తవ్యము" అన్న శ్రీసాయి సూక్తితో పాటు, సద్గురువుల భక్తి వాత్సల్యము, వారు ప్రసాదించే స్వప్న సందేశాలు, దత్త సాంప్రదాయములోని పాదుకల ప్రాశస్త్యాన్ని తెలియజేసే శ్రీ గజానన్ చరిత్రలోని ఒక అద్భుత లీలను ఇక్కడ ప్రస్తావించుకుందాము.



మహరాష్ట్రలో "ముడ్‌గాంవ్" అనే ఊరిలో గజానన్ మహరాజ్ పట్ల అచంచల భక్తి విశ్వాసములు కల 'పుండలీకుడు' అనే భక్తుడు ఉండేవాడు. అతని దగ్గరకు ఒకసారి పూజలు, వ్రతాలు మంత్రాలు అంటూ తిరిగే 'భాగాభాయి' అనే కపట భక్తురాలు వచ్చి "ఏమయ్యా నీకు పిచ్చా, ఏమిటి?" ఎప్పుడో ఒకసారి నీకు జ్వరం తగ్గించాడని, గుడ్డలు విడిచేసి 'గిణ గిణ గిణాంత బోతే' అంటూ పిచ్చివాడులా (షేగాంలో) తిరిగే ఆయన్ని పట్టుకొని గురువు అని వెంటబడి తిరుగుతున్నావు. గురువు అంటే ఎలా వుండాలి? మహజ్ఞాని, శాస్త్ర చింతామణి అయి, ఆచార వ్యవహారాలు తెలిసి, సంకీర్తనాకారుడై, మంత్రోపదేశము చేసే జ్ఞాన ఖనియై ఉండాలి. అంతేకాని 'గిణ గిణ' అంటూ తిరిగే ఆ 'గజానన్' గురువేమిటి. నీ కెప్పుడయినా అసలు మంత్రోపదేశము చేశాడా? మంత్రోపదేశము చేయనివాడు గురువేమిటి, ఉపదేశము పొందనివాడు శిష్యుడేమిటి నీ జన్మ వ్యర్థం చేసుకుంటున్నావు. నామాట విని నాతోరా "అంజనగాం"లో విడిది చేసిన మా గురువు గారు "కోబాజీ యోగి", శిష్యుల చేత నీకు మంత్రోపదేశం చేయిస్తా. రేపు ప్రొద్దునే బయలు దేరుదాము సిద్ధంగా ఉండమని చెప్పి, పుండలీకుడి చేత సరేననిపించి వెళ్ళింది భాగాభాయి. వ్యాకులత చెందిన మనస్సుతో మర్నాటి ప్రొద్దున్న పొందే మంత్రోపదేశము గురించి ఆలోచిస్తూ నిద్రపోయిన పుండలీకుడికి తెల్లవారు జామున ఒక కల వచ్చింది. ఆ కలలో శ్రీ గజానన్‌లు కనిపించి "ఏమిటి రేపు "అంజనగాం"లో ఉన్న "కాశీనాథ్" అనే ఆయన దగ్గరకు మంత్రోపదేశం కొరకు వెళుతున్నావా! వెళ్ళు అక్కడికి వెళితే నీ భ్రాంతి తొలగి పోతుందిలే. చెవులో మంత్రం ఊదేసినంత మాత్రాన గురువు అయిపోతారా! ప్రొద్దున లేచిన దగ్గర నుండి ఎంతమంది ఒకరి చెవులలో ఒకరు ఎన్ని చెప్పుకోవటం లేదు. అంతమాత్రాన గురువయి పోతారా! అట్లాంటి వాటికి మోసపోకు పుండలీక! నీకు చెవిలో చెప్పాలా! చెవి ఇటు పడేయి. ఇదిగో మంత్రం 'గణ గణ' అంటూ అనేసి, అట్లా చూస్తూ ఉండిపోయారు స్వామి. శ్రీ గజానన్‌ల చూపులోని శక్తికి పరవశుడైన పుండలీకుడు స్వామి పాదాలను ఆశ్రయించాడు. "ఇప్పుడు చెప్పు పుండలీక నీకు ఏమి కావాలో అది ఇస్తాను" అన్నారు గజానన్‌లు. "స్వామి మీ పాదసేవే చాలు నాకు నిరంతరము వాటిని విడువక, ఆశ్రయించి ఉండేలా అనుగ్రహించండి. అందుకు ఆలంబనగా నిత్యమూ పూజించుకోవటానికి మీ పాదుకలివ్వండి స్వామి" అని వేడుకున్నాడు పుండలీకుడు. "ఇదిగో ఈ పాదుకలు తీసుకొని రేపు మధ్యాహ్నము నుంచి పూజ ప్రారంభించు" అని అంటూ తన పాదుకలు తీసి ఇచ్చారు స్వామి. అందుకోవటానికి చేతులు చాపేడు పుండలీకుడు. వెంటనే మెలకువ వచ్చింది. ఆనంద పారవశ్యంతో తబ్బిబ్బు అయినాడు. ఇక ఎక్కడికీ వెళ్ళనక్కరలేదు. ఏ మంత్రోపదేశము వద్దు స్వామి పాదాలే రక్ష నాకు అనుకున్నాడు పుండలీకుడు. తెల్లవారిందాకా పూజకు పాదుకలు ఎక్కడినుంచి తీసుకురావాలి అని ఆలోచిస్తూ గడిపివేశాడు. ఉదయం వచ్చిన భాగాభాయికి తాను 'అంజనగావే' కాదు ఇంక ఎక్కడికీ రానని శ్రీ గజానన్‌లే తన గురువని చెప్పి పంపివేశాడు. ఇక పాదుకల గురించి ఆలోచిస్తూ ఏం చేయాలా అనుకుంటూ బజారులోకి వచ్చేడు పుండలీకుడు.

అదే సమయంలో షేగాం నుంచి ''మేడ్‌గాంవ్''కు బయలుదేరిన "ఝూమసింగ్"అనే వ్యక్తికి స్వామి గజానన్‌లు తన పాదుకలిచ్చి 'ముడ్‌గాంవ్'లోని పుండలీకుడికి పూజ నిమిత్తమై ఇవ్వమని చెప్పి పంపేరు. 'ముండ్‌గాంవ్' వచ్చి పుండలీకుడి గురించి వెతుకుతున్న ఝూమ్‌సింగ్‌కు పుండలీకుడు ఎదురై మీరు షేగాం నుంచి వస్తున్నారు కదా స్వామి నాకేమైనా ఇచ్చారా! అని అడిగేడు. ఎందుకట్లా అడుగుతున్నారు అన్న ఝూమ్‌సింగ్‌తో, పుండలీకుడు తన కల వృత్తాంతమంతా వివరించాడు, విని ఆశ్చర్యపోయిన ఝూమ్‌సింగ్, తన సంచిలోంచి, స్వామి పుండలీకుడికి ప్రసాదించిన పాదుకలు తీసి ఇచ్చాడు. అవి చూసి పుండలీకుడి కళ్ళవెంట ఆనందబాష్పాలు కారినయ్యి. అపుడు మధ్యాహ్న సమయమయింది. వాటిని తీసుకున్న వెంటనే ఇంటిలో ఉంచి నిత్యము పూజించసాగేడు పుండలీకుడు. నేటికి అవి "ముడ్‌గాంవ్"లో పుండలీకుడి ఇంట్లో దర్శించవచ్చు. అది స్వామి వారి పాదుకోపదేశము.

"ఆద్యంతాలు లేని ఈ పాదాలు పరమ పవిత్రమైనవి, నన్ను ఆశ్రయించిన వారిని శరణుజొచ్చిన వారిని నిరంతరము కాపాడుటయే నా కర్తవ్యము" అన్న సాయి సూక్తికి ప్రత్యక్ష గోచరమే కాక, సద్గురువు ప్రసాదించే స్వప్నము ఎలా ఉంటుందో అన్న దానికి ప్రతీక ఈ సంఘటన.

(ఆగష్టు 23వ తేదీ (ఋషిపంచమి) శ్రీ గజానన్ మహరాజ్ ఆరాధనోత్సవము సందర్భముగా ప్రత్యేక వ్యాసము)

సౌజన్యం : 'శ్రీ గజానన్ విజయము'  సేకరణ : **వి. సత్యన్నారాయణ**, వైజాగ్



# పూర్ణ అంతరంగాలు

"సంస్కారాల మార్పుకోసం చేసే తీవ్రమయిన ప్రయత్నమే సాధన" అంటారు ఆచార్య శ్రీ ఎక్కిరాల భరద్వాజగారు. జన్మతః వచ్చిన సంస్కారాలలోని ఉత్తమమయిన వాటిని పెంపొందించుకుంటూ, తనతోపాటు ఇతరుల ఉన్నతికి అవరోధమయ్యే సంస్కారాలను మార్పు చేసుకొనటానికి జరిగే ప్రయత్నమే అసలైన సాధన. అంతేగాని తాను అనుకున్నది పొందటానికి చేసే ప్రతి ప్రయత్నం సాధన కాజాలదు. లౌకికమైన శ్రేయస్సు కొరకు మాత్రమే ప్రయత్నం చేసేవారు అసలైన సాధకులు అనిపించుకోరు. ఎన్నో జన్మల తరువాత లభించిన మానవ జన్మను కేవలం సుఖ సంతోషాల కొరకు వెచ్చిస్తూ, జీవించటము మానవ జన్మ లక్ష్యం కాకూడదు. "సద్గురువును తెలుసుకోవాలి లేకుంటే మానవ జన్మకు ఎందుకు వచ్చినట్లు, పిడకలు ఏరుకోవటానికా" (జన్మ సార్ధకత కోసం చేయని ప్రయత్నం, అంతిమ యాత్రకు సన్నాహాలు చేసుకోవటమే అవుతుంది) అన్నారు జగద్గురువైన శ్రీ శిరిడీసాయినాధుడు. జన్మించిన దగ్గరనుండి మరణించేవరకు అనేక రూపాలలో గురుబోధ జరుగుతూనే ఉంటుంది. అప్రయత్నముగా మనము దానిని అనుసరిస్తూనే ఉంటాము. ప్రాకటం, నడవటం, పరుగెత్తటం, మాటలు నేర్చుకోవటం దగ్గర నుండి, జీవితంలో ఎదగాలని చేసే ప్రతి ప్రయత్నంలో, అనేక రూపాలలో ఎదురయ్యి మార్గదర్శిగా నిలిచేది గురుతత్వమే. అది గుర్తెరిగి తగురీతిన జీవిస్తూ, జన్మ సాఫల్యం కొరకు ఆధ్యాత్మిక గురువు చెంతకు చేరటమే నిజమైన సాధన. అంతవరకు ఆర్తులు, అర్థార్థులుగా మసలిన జిజ్ఞాసువు సాధకుడై జ్ఞానిగా మారుతాడు. "జ్ఞానికి తనకు బేధం లేదని" గీతాచార్యుడి మాట. అర్జునుడికి మాత్రమే శ్రీకృష్ణుడు గురువై జ్ఞానబోధను చేశాడు. నేటి కలియుగంలో త్రిమూర్త్యాత్మకుడై శ్రీ దత్తాత్రేయుడు, శ్రీ శిరిడీసాయిబాబా రూపంలో మనమధ్య అవతరించి, కులమత, జాతి, స్త్రీ, పురుష వయోబేధం లేకుండా సర్వులను ఉద్ధరించటమే తన అవతార లక్ష్యంగా, తాను నివశించిన మశీదుకు ధర్మ, అర్ధ, కామ, మోక్షాలనే నాలుగు పురుషార్థాలను ప్రసాదించే "ద్వారకామాయి" అని పేరుపెట్టి, అనేక మిషలమీద కార్యకారణ సంబంధముగా ప్రతి జీవిని తనచెంతకు లాగి ఉద్ధరిస్తున్నారు జగద్గురువు అయిన శ్రీ శిరిడీసాయిబాబా. ఫకీరు అయిన శ్రీ శిరిడీసాయి బోధలను ఆచరించటము ద్వారా, శ్రీసాయి ప్రసాదించే స్థితిని గృహస్థాశ్రమము ద్వారా పొందవచ్చునని, ప్రత్యక్ష నిరూపణచేసి, మహాత్ముల ముద్దుబిడ్డగా ప్రశంసించబడి, "నీవు ఎక్కడ నమస్కరిస్తే అక్కడ శ్రీసాయి పాదాలు ఉంటాయి" అని మహాత్ములచే కొనియాడబడి, లక్షలాది మందికి మార్గదర్శియై "సాయిమాస్టర్"గా వినుతికెక్కిన పూజ్య ఆచార్య శ్రీ ఎక్కిరాల భరద్వాజగారు మార్గదర్శిగా మనకు లభించటము, సాధన సౌధ సోపానం చెంతకు మనము చేరినట్లు. అయితే అంతటితో సరిపోలేదు. ఒక ఉన్నతమైన విశ్వవిద్యాలయంలో, ప్రవేశ అర్హత సంపాదించిన విద్యార్థి, తగిన గురువు చెంతకు చేరిన తరువాత, వారి బోధను అర్ధంచేసుకొని, ఆచరించిన నాడే తన లక్ష్యంకు చేరువయినట్లు, శ్రీ శిరిడీసాయి విశ్వవిద్యాలయంలో చేరి, శ్రీ భరద్వాజగారు అనే సద్గురువు చెంతచేరిన మనము, ఆచరణ ద్వారా వారందించిన మార్గాన్ని అనుసరించిన నాడే శ్రీసాయిని ఆరాధిస్తున్న దానికి సార్థకత చేకూరుతుంది.

సద్గురువును గుర్తెరిగి, తగురీతిన జీవిత గమనాన్ని నిర్దేశించుకొని జీవించటంతో అసలు సాధన ప్రారంభమవుతుంది. తన దరి చేరిన వారందరికి సద్గురువు ఒకేరకమయిన సాధన విధించకపోవచ్చు. వారి సంస్కారాలను అనుసరించి సద్గురువు బోధచేసి మార్గనిర్దేశకత్వం చేస్తారు. జ్ఞాన సముపార్జనకై తన చెంతచేరిన అరుణి, బైదుడు, ఉపమన్యువులకు ధౌమ్యమహర్షి ఒకే రకమైన సాధన విధించక, వారి సంస్కారాల ననుసరించి, తగు

రీతిన పరీక్షించి, సంస్కరించి, అనుగ్రహించటము శ్రీగురుచరిత్రలో చూడవచ్చు. విశ్వవ్యాపకుడైన, శ్రీసాయి, వారివారి సంస్కారాలననుసరించి సాధనా మార్గము అనుగ్రహించిన విషయాలు శ్రీసాయిచరిత్రలోకలవు. "బోధించే దేముంది? చూసి నేర్చుకో" అని తెలిపిన శ్రీసాయి జీవితాచరణను గమనించగలిగిన వారికి, అదే ఒక అద్భుతమైన బోధ, సాధన మార్గము. దానిని అనుసరించి మనలోని సంస్కారాల మార్పుకోసం చేసే ప్రయత్నం మనము నిత్యము కొనసాగించాలి. అప్పుడు అవసరమైతే మన సంస్కారాలను అనుసరించి శ్రీసాయి స్వయంగా బోధ చేస్తారు.

సాధన అనగానే తంత్రమో, మంత్రమో, ఉపదేశం పొందటమని భావించే వారికి, "మాసాంప్రదాయమే వేరు నేను చెవిలో ఉపదేశించను" అన్నారు శ్రీసాయి. సామాన్యులు సహితం అసమాన్యులుగా మారటానికి శ్రీసాయి "చెట్టును చూసి నేర్చుకో" అని బోధించారు. చెట్టు ఎదగటానికి ప్రయత్నం చేస్తున్న ప్రతిసారి లోకానికి హితం చేకూరుస్తూనే ఉంటుంది. మండుటెండలో తాను మలమల మాడిపోకుండా, పుడమితల్లి అట్టడుగు పొరల నుంచి, జలాన్ని పొదివి పట్టుకొని, తన చిట్ట చివరి కొమ్మ ఆకు చివరి అంచువరకు ప్రసరింపచేయటం ద్వారా, తన చెంత చేరిన వారికి, చల్లదనాన్ని ప్రసాదిస్తూ తాను జీవిస్తుంది చెట్టు.

ప్రకృతితో పాటు మానవులను సృష్టిచేసిన భగవంతుడు తన వలెనే భౌతికరూపం ఇచ్చాడు, తన వలెనే జీవించమని చెప్పేడు. అయితే తన ఉనికినే మరచిన మనిషి, తన సాటివారికి, ప్రకృతికి హితం చేకూర్చగలుగుతున్నాడా! స్వార్థంతో జీవించే మనిషి, తాను భగవంతుడు కావాలనుకోవటం ఎంతటి హాస్యాస్పదం. రాజస, తమోగుణాలతో చేసిన సాధన ఒకవేళ పూర్వజన్మ సుకృతం వలన ఫలించినప్పటికి, అది రాక్షసులు చేసిన తపస్సుతో పోలి, తన వినాశనానికే దారితీస్తుంది. ఎన్నో జన్మల తరువాత లభించిన మానవజన్మ సార్థకతకై గురువును ఆశ్రయించి, సేవించి, వారు సంప్రీతులయ్యే విధముగా జీవించటమే అసలైన సాధన. అప్పుడే వారి అర్హత నెరిగి ఉపదేశం చేస్తారు గురువు.

"జీవితమనే మహామంత్రానికి మూలమైన మానవత్వమనే శక్తి, ప్రకృతి అనే బీజము, నిరహంకారమనే కీలకము కోల్పోయి, మానవులనిపించుకునే అధికార ముద్రనే కోల్పోయిన వారిని, శక్తి, బీజము, కీలకము, ముద్రలతో కూడిన ఏ మంత్రము మాత్రము తరింపచేస్తుంది" అంటారు ఆచార్యులు శ్రీ భరద్వాజ శ్రీ పాకలపాటి గురువుగారి చరిత్రలో. గత జన్మ సంస్కారము వలన ఉపదేశము పొందినా, అహంకార పూరితమైన వ్యక్తి, తాను పొందిన శక్తిని, తనకు, సాటివారికి హాని కలిగించేలా ఉపయోగించటమే జరుగుతుంది. (భస్మాసుర, హిరణ్యకశ్యప, హిరణ్యాక్షులు మొదలైన వారిలా) కనుక ముందు మానవత్వమనే బీజం మన హృదయ క్షేత్రంలో పొదివిన నాడు, దాని ఆలన-పాలన పోషణ చేసి ఫలవంతం చేస్తాడు సద్గురువు. అందుకు హృదయమనే క్షేత్రంలో రాగ, ద్వేష, అసూయ, స్వార్థమనే రాళ్ళు రప్పలను ఏరివేయాలి. అందుకు ఆలంబనగా శ్రీసాయి-మాస్టర్ లు తాము ఆచరించి చూపిన మార్గమే శరణ్యం. అయితే వారు తమ ఆచరణ ద్వారా చూపిన మార్గమేది?

శ్రీసాయి నుండి మంత్రోపదేశం పొందాలని వచ్చిన రాధాభాయి దేశముఖ్ అనే ఆమెతో శ్రీసాయి తనపరం చేసుకొని చెప్పిన గురుసేవా వృత్తాంతమే మనకు ఉపదేశము. "ఒకప్పుడు మిత్రులైన మేము నలుగురం కలసి పవిత్ర గ్రంథాలను చదివి చర్చించుకొంటుండగా మొటివాడు "ఎవరిని వారే ఉద్ధరించుకోవాలి గాని, ఇతరులపై ఆధారపడి ఉండకూడదు" అన్నాడు. అందుకు రెండవవాడు "సర్వసాక్షి అయిన ఆత్మయే సత్యం, కనుక దానిని గుర్తిస్తూ మనస్సును నిగ్రహించటమే నిజమైన సాధన" అనగా, దానికి బదులిస్తూ "మన దృష్టికి గోచరించే ఈ సృష్టి అంతా అనిత్యమైనది, నిరాకారమై దానిని సత్యమైన దానిని గుర్తిస్తూ, వివేకంతో జీవించటము నిజమైన సాధన, అదే ముక్తికి దారితీస్తుంది" అన్నాడు మూడవవాడు. అదంతా ఆలకించిన నేను "గ్రంథపఠనం అవశ్యకమే, అయితే కేవలం అందులోని విషయాలను తెలుసుకోవటం మాత్రమే చేయకుండా, స్వధర్మంతో పాటు గ్రంథ బోధనలను అనుసరిస్తూ, సర్వవ్యాపియైన భగవంతుడే గురురూపంలో అవతరించాడని గుర్తించి, అపారమైన విశ్వాసముతో త్రికరణ శుద్ధిగా గురువును సేవిస్తూ, వారి కొరకే జీవించిననాడు మన అన్వేషణ, సాధన సఫలీకృతమయ్యి, సంపూర్ణమైన గురుకృపకు పాత్రులవ్వటం జరుగుతుంది" అని నా అభిప్రాయం చెబుతూండగా, మేము ఒక అడివిలోకి ప్రవేశించాము" అంటారు శ్రీసాయి. సాటివారి భావాలను గౌరవిస్తూ తన అభిప్రాయాలను సరిచేసుకుంటూ, సరిచూసుకుంటూ సాగటము సాధకుని లక్షణము.

"మేము అడవిలోకి ప్రవేశించగానే దారిలో ఒక కట్టెలు కొట్టుకునే కూలివాడు కనిపించి, మా ప్రయాణం గురించి అడిగేడు. మేము బదులివ్వలేదు, "మీరెందుకు అడవిలోకి వెళుతున్నారో నాతో చెప్పనవసరం లేదు, అయితే దారి తెలిసిన వారితో కలసి ప్రయాణం చేయటము శ్రేయస్కరము, లేకుంటే దారితప్పి క్రూరమృగాల పాలిట పడే అవకాశముంది, మీరు కొంచెం సేపు ఇక్కడ విశ్రమించి నేను ఇచ్చే ఆహారము, నీరు తీసుకుని, మీ ప్రయాణం కొనసాగించవచ్చు" అన్నాడు. అన్వేషకులమైన మాకు, కట్టెలు కొట్టుకుని జీవించే ఒక సామాన్యమైన వ్యక్తి ఇచ్చే ఆహారము, సలహా రుచించలేదు. నిరాకరించి, మిత్రులతో కలసి నేనూ అడవిలోకి ప్రయాణం కొనసాగించేము. ముందుకు సాగిన మేము, దారితప్పి పూర్వ పుణ్యం వలన తిరిగి, తిరిగి చివరకు బయలుదేరిన చోటుకే వచ్చేము, అక్కడ తన పనిలో ఉన్న ఆ కట్టెలు కొట్టుకునే బంజారా మమ్ములను చూసి, "నేను చెబితే వినలేదు, తిరిగి తిరిగి అలసిపోయి మరల ఇక్కడకే వచ్చారు, జీవిత పయణంలో ఏ విషయంలోనైన, అందులో అనుభవం కలవారి సహాయ సహకారాలు తీసుకోవటంలో తప్పులేదు. భగవంతుడి కృపలేకుండా అటువంటి వారు తటస్థించరు. అటువంటి వారు ఎదురై, తోడుంటాను, ఆహారమిస్తాను, నీళ్ళు ఇస్తాను స్వీకరించమని ఆహ్వానించిననాడు అది శుభసూచకంగా భావించి, స్వీకరించాలే కాని తిరస్కరించ

కూడదు, అన్వేషకుడు ఓరిమి, శాంతి కలిగి ఉండాలి. ఖాళీ కడుపుతో అన్వేషణ కొనసాగించలేరు. సాగించినా గమ్యం చేరలేరు. కనుక ఇప్పుడైనా నా మాటను మన్నించి నేనిచ్చే ఈ ఆహారం, నీరు స్వీకరించమని" అపారమైన ప్రేమతో అనునయంగా పలికిన ఆ వ్యక్తివైపు చూస్తూ ఉండిపోయాను" అంటారు శ్రీసాయి తన గురుసేవావృత్తాంతములో.

"సాయి అంటే ఐదున్నర అడుగుల మనిషి శిరిడీలోనే ఉన్నాడు అని అనుకునేవాడు నన్నసలు చూడనట్లే. నీవు చూసేదంతా కలసి నేను" అని ప్రత్యక్ష నిరూపణ చేసిన శ్రీసాయి తనపరంగా చేసుకొని మనకు చెప్పిన సాధనా మార్గము అది. "అన్ని దిక్కుల నుంచి మాకు ఉత్తమ భావాలే వచ్చుగాక" అని అలనాడు నైమిశారణ్యంలో సప్తఋషులు వేడుకున్నారట, ఋషులే ఆమాట అంటే మరి, నేడు కలియుగ వాసులమయిన మన మాట ఏమిటి? జీవితంలో ప్రతి సంఘటనలోనూ, ప్రతి వారిలోనూ, మంచినే గ్రహించే స్థితిని పొందమని ఋషుల బోధ. ప్రతి మంచిలోను చెడును చూసే వారికి ఇది ఎంతటి కంటగింపోకదా! కనీసం మంచిని మంచిగా గుర్తించగలిగిననాడు గురువు మార్గం బోధపడుతుంది. "తన కులము, గోత్రము, చివరకు తన బంధువు కూడ కాదు, మాతో అతనికి, మాకు ఎటువంటి సంబంధ బాంధవ్యాలు లేకున్నా, ఆహారమిచ్చి, నీళ్ళిచ్చి, కీకారణ్యంలో వెంటనుండి దోవచూపుతా" అని పలికిన ఆ వ్యక్తి పలుకులలో వ్యక్తమయిన అవాజ్యమైన ప్రేమ గ్రహించి, ఆకలి దప్పులుగల నేను అతను ఇస్తానన్న ఆహారము, నీళ్ళు తీసుకోవటానికి సంసిద్ధుడయ్యాను. నా మిత్రులు మాత్రం తిరస్కరించి తిరిగి కీకారణ్యంలో ప్రవేశించారు" అంటారు శ్రీసాయి. అవతలి వారు ఏమి చెబుతున్నారో, ఎందుకు చెబుతున్నారో అర్థం చేసుకోకుండా, అహంతో, అసహనంతో, చులకన భావంతో ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ, తాము అధికులమని భావించే వారికి శ్రీసాయి చేసిన బోధ ఇది. 'సర్వజీవుల హితం కోరుకునే వారికి, సర్వజీవుల హితం చేకూరుతుంది' అన్న ఋషివాక్యం మరచి స్వార్థంతో జీవించే వారికి శ్రీసాయి ఆచరణాత్మకంగా చేసినబోధ అది.

ఇతరులకు మేలు చేయకపోయినా ఫరవాలేదు, త్రికరణ శుద్ధిగా (మనసా, వాచా, కర్మణా) హాని చేయకుండా ఉండాలి. "సత్వగుణ ప్రధానముగా ఉన్న వాళ్లు చేసే యజ్ఞాది కర్మలు సఫలీకృతమవుతాయి" అంటారు గీతాచార్యుడు. మనలోని రాగద్వేషాలను దైవీసంపదతో జయించిననాడు, సత్వగుణం బలీయమై, సద్గురువు మార్గం బోధపడి ఆచరణాత్మక మవుతుంది. అందుకు అలంబనగా ఇష్టాయిష్టాలను జయించటము, వర్తమానంలో జీవించటమే, కాకుండా ఎట్లా జీవించాలో తెలిసి జీవించటము ద్వారా జీవితమంతా సాధనగా మారుతుంది" అంటారు ఆచార్య శ్రీ ఎక్కిరాల భరద్వాజగారు.

తీవ్ర అన్వేషణలో మునిగిన తాను, ప్రధమంగా శ్రీసాయి దర్శనానికి విముఖత చూపినా, అంతర్లీనముగా శ్రీసాయి పిలుపుతో వారి చెంతచేరి, బాబా అమృత దృష్టిలో ఓలలాడి, వారి విశ్వచైతన్యంలో తాను భాగమని గుర్తించి, గుర్తెరిగి తగు రీతిన జీవిస్తూ, లక్షలాది మందికి ఆదర్శప్రాయులై, శ్రీసాయిమాస్టర్‌గా వినుతికెక్కేరు పూజ్యశ్రీ భరద్వాజ మాష్టారుగారు. "సాధన అంటే సంస్కారాల మార్పుకోసం చేసే తీవ్రమయిన ప్రయత్నం" అని చెప్పటమే కాకుండా, తాను ఆచరించి ఆచార్యులైనారు శ్రీ భరద్వాజగారు. శ్రీసాయికి వారి గురువు చెవిలో ఏమి ఉపదేశించలేదు "అపారమైన వారి ప్రేమతత్వాన్ని గమనించి వారి వెంట నడచి, "బావిలో తల్లక్రిందులుగా వేలాడదీసినా, భూగృహంలోకి వెళ్ళి 12 సంవత్సరాలు ధ్యానస్థులైనా, ఆ ప్రేమమూర్తిని నిరంతరం చూస్తూ, ఆనందంలో మునిగిపోయి ఆకలి దప్పులు కూడ మరిచిపోయాను" అంటారు శ్రీసాయి. "నా మనస్సు వారియందే నిలచిపోయింది. అంతకాలము నాకు అన్నవస్త్రాలకు లోటులేదు. వారిపైన నాకు గల ప్రేమ విశ్వాసాలే నా గురువుకు నేను సమర్పించిన మొదటిపైసా, సంతోషము – పట్టుదలతో కూడి సర్వకాల సర్వావస్థలయందు చెదిరిపోని దృఢమైన నమ్మకము నేను సమర్పించిన రెండవపైసా. నిరంతరం వారి సేవలో నిమగ్నమై వారి కృపకై వేచి ఉన్నాను. ఆయన మనోదృష్టితో నన్ను ఉద్ధరించి ఈనాటి ఈ స్థితిని ప్రసాదించారు. ఇందులో నా ప్రయత్నం గాని, వారు నాకు ప్రత్యేకముగా నిర్దేశించిన సాధనగాని, ఉపదేశంగాని ఏమిలేదు" అంటారు శ్రీసాయి.

శిరిడీలోని వేపచెట్టుక్రింద కూర్చున్నప్పుడు పండో, ఫలమో తెచ్చి ఇచ్చిన దానికి ప్రతిఫలంగా వారికి ఆకుపసరులతో వైద్యంచేసి వారి రోగనివారణ చేసేవారు శ్రీసాయి.

పాడుపడ్డ మశీదు తనకు ఆశ్రయముగా ఇచ్చిన దానికి కృతజ్ఞతగా, అనేక మిషలమీద ప్రజలను తన వద్దకు లాగి, వారి భవరోగాలను కూడ హరింపచేసేవారు, కూలిపోయిన మశీదు బాగుచేసి ఇచ్చినందుకు ప్రతిఫలంగా, అందరూ చెత్తకుప్పగా ఉపయోగించే ప్రదేశాన్ని శుభ్రంచేసి, పుష్పవనంగా మార్చి, రాబోయే కాలంలో వారి హృదయాలలో ఆధ్యాత్మిక పుష్పాలు విరబూసే అద్భుత ఆధ్యాత్మిక కేంద్రానికి (సమాధిమందిరం) నాంది పలికేరు శ్రీసాయి. ప్రధమంలో తనకు భిక్ష ఇచ్చిన బయ్యాజిబాయికి ఇచ్చిన మాటను అనుసరించి తన ప్రాణాలు ఫణంగా పెట్టి, ఆమె బిడ్డడు తాత్యాను కాపాడేరు శ్రీసాయి. కృతజ్ఞతకు మరో రూపంగా నిలిచేరు శ్రీసాయి. కృతజ్ఞత కలిగి ఉంటే మనిషి అవుతాము లేకుంటే రాక్షసులవుతాము. తనకు జన్మ నిచ్చిన వారిపట్ల విద్య నేర్పిన వారిపట్ల, సాటివారిపట్ల, సమాజం పట్ల, దేశముపట్ల, ప్రకృతిపట్ల, దైవంపట్ల ఇలా మన జీవనానికి సహకరించిన ప్రతి వారిపట్ల కృతజ్ఞత కలిగి ఉండటమే నిజమైన సాధన. సాయి ఆచరించి చూపింది అదే. వారు చూపిన మార్గంలో నడచి ఆ స్థితిపొందిన ఆచార్య శ్రీ ఎక్కిరాల భరద్వాజగారు చూపింది అదే. తీవ్రమయిన అన్వేషణలో ఉన్న శ్రీ భరద్వాజగారు శిరిడీలో సాయి చెంత విశ్వచైతన్యానుభూతిని పొందిన తరువాత, ఆ అనుభూతిని, అనుభవాన్ని స్థిరం చేసుకోవటానికి ఎన్నో కష్టనష్టాలకు ఓర్చి, ఇష్టాఅయిష్టాలను జయిస్తూ, శ్రీసాయి స్వరూపులయిన ఎందరో

అవధూతలను, మహాత్ములను దర్శించి, వారి సంపూర్ణ అనుగ్రహానికి పాత్రులై, తిరిగి తన దరిచేరిన వారందరికీ సాయి విశ్వతత్వాన్ని ప్రత్యేకించి అవధూత తత్వాన్ని పరిచయంచేసి, వారి దర్శన ఆశీస్సులు లభించేలా చేశారు. శ్రీసాయి అనుగ్రహం పొందిన తరువాత తానొక గురువునని భావించక, అన్వేషకునిలా జీవిస్తూ, తాను పొందిన అనుగ్రహాన్ని సర్వులూ పొందాలని అహర్నిశలు శ్రమిస్తూ, సత్సంగాల ద్వారా, రచనల ద్వారా భక్తకోటికి నిర్దుష్టమైన సాయి మార్గాన్ని అందించారు శ్రీ భరద్వాజగారు. "మీరున్న చోట సత్సంగంచేయండి అదే నాకు అక్షరలక్షలు ఇచ్చినట్లు" అన్నారు. చివరి క్షణం వరకు శ్రీసాయి సాంప్రదాయ ప్రచారయజ్ఞంలో సమిధిగా మారి, చివరిశ్వాస వరకు శ్రమించి, లక్షలాది హృదయాలలో జ్యోతిస్వరూపులై వెలుగొందుతున్నారు "సాయిమాస్టర్" పూజ్య ఆచార్య శ్రీ ఎక్కిరాల భరద్వాజ గారు. "చూసి నేర్చుకోమని" చెప్పిన జగద్గురువు శ్రీసాయి బోధను తాను తప్పకుండా పాటించి, మరల తన ఆచరణతో మనకు తెలియజేస్తూ, "నేను చెప్పదలచింది, చేయదలచింది అంతా రచనల ద్వారా మీకు అందించాను'' అన్నారు మాష్టారుగారు. వారందించిన జ్ఞానామృతాన్ని గ్రోలుతూ, నలుగురితో కలసి పంచుకోవటమే, మాస్టారుగారు మనకు చూపిన ప్రథమ సోపానం. ఇష్టా అయిష్టాలను వదిలివేసి, సాటివారికి ఇతోధికంగా సహకరించటము రెండవ సోపానం. వారు అడిగే రెండు పైసల దక్షిణ అదే, జన్మదినాలు, ఆరాధనోత్సవాల పేరిట అట్టహాసంగా వేడుకలు జరుపుకోవటం కాకుండా, మన జన్మ సార్ధకమయ్యేలా, వారికి ఇష్టమైన రీతిలో జీవించటమే వారికి మనమిచ్చే నిజమైన దక్షిణ. "నేను చెప్పిన పని చేయని వారితో నాకేమి పని" అన్నారు శ్రీసాయి, "మీ హృదయంలో వెలిగిన సత్సంగ జ్యోతిని, మరింత మంది హృదయాలలో వెలిగేలా చేయాలి. అప్పుడు మీరున్న చోట నేను ఉంటాను" అన్నారు ఆచార్యులవారు. సాధన అనే పుష్పమాలిక, ఇష్టాఅయిష్టాలను జయించటమనే సూత్రం (దారం) మీదనే ఆధారపడి ఉంటుంది.

"రాగద్వేషాలను జయిస్తేగాని ఆధ్యాత్మికంగా వికాసం కలగదు, కేవలం నెలల తరబడి ధ్యానం చేసినా, వాటిని జయించకపోతే ఆ సాధన అంతా పునాది లేని భవనంవలె కూలిపోతుంది. అందుకు మొదట ఇష్టాఅయిష్టాలను జయించాలి".

"బయటవర్షం కురుస్తుంటే గొడుగు తీసుకొని, గొడుగు వేసుకొని వర్షంలోకి వెళ్ళి, ఇంకొకరికి సహాయం చేస్తూ కూడ మీరు తడవకుండటము నేర్చుకోవటానికే ఇక్కడకు వచ్చింది. దీని గురించి ఇది ఇలా జరుగుతుంది అని, ఇలా చేస్తారు అనిగాని, లేక ఈవిషయంలో ఇలా జరగాలి అనే భావాలను ఎప్పుడూ పెట్టుకోవద్దు, గురువు చెప్పినట్లు చేసి ఉండిపోవాలి, అలా చేయగలిగితే చేయవల్సింది అంటూ ఏమీఉండదు. వేరొక ఆలోచన లేకుండా మహాత్ములు చెప్పినట్టల్లా చేస్తూ ఉంటే, మనంతట మనమే పరిపూర్ణత పొందుతాము. అందరిలోనూ బాబాను చూస్తూ ఉండాలి, ఒకరి గురించి ఎప్పుడూ చెడుగా ఎవరితో మాట్లాడకూడదు. మనమెలాంటి వారలమో ముందుగా గుర్తించి హృదయపూర్వకంగా పరితాపం చెందాలి. అట్టి తీవ్రమయిన పరితాపం నుండే నిజమైన ఆధ్యాత్మిక జీవితం ప్రారంభమవుతుంది. ధ్యానం మనోలయం వరకు మాత్రమే తీసుకుపోగలదు, వివేకం లేకుండా నిజమైన పురోగతి ఉండదు కనుక బయట ప్రపంచంలో అందరితో కలసి ఉంటూ, మనలోని వాసనలను గమనిస్తూ తొలగించుకోవాలి. మన ప్రవర్తన ద్వారా మానవులమని నిరూపించుకుందాము. చేసే ప్రతి పని ప్రేమతోనూ, సంతోషంతో చేద్దాము". అంటారు శ్రీసాయి అనుంగు బిడ్డడుగా మహాత్ములచే కీర్తించబడిన ఆచార్య శ్రీ ఎక్కిరాల భరద్వాజగారు. ఇదే మాష్టారు మనకు చూపిన సాధనా మార్గం.

ఇలా ఎన్నో విషయాలను మాష్టారుగారు తాను ఆచరించి బోధించారు. ఆచరించి తరించటామా లేదా అన్నది మనవిధి, వారు చూపిన బాటలో నడవటమే చైతన్య స్వరూపులయిన శ్రీ మాష్టారుగారికి గురుపూర్ణిమ సందర్భముగా మనము ఇచ్చే 'గురుదక్షిణ' కావాలి. "అందరూ ముక్తిధామానికి నడిచిపోయే చెక్కవంతెనగా నేను ఉపయోగపడితే చాలు'' అంటారు, శ్రీసాయిచూపిన మార్గంలో నడచి ఆస్థితిని పొంది, శ్రీ సాయిమాస్టర్‌గా వినుతికెక్కిన పూజ్య ఆచార్య శ్రీ ఎక్కిరాల భరద్వాజగారు

"సాయి అన్న నామాన్ని ఉచ్ఛరించినంత మాత్రాన సప్త సముద్రాల అవతల ఉన్నా నేను నిన్ను కాపాడుతాను చివరికంటా ఉండి గమ్యం చేరుస్తాను'' అన్న అభయంతో కూడిన శ్రీ సాయి-మాస్టర్ ప్రబోధం చెవులలో ప్రతిధ్వనిస్తూ ఉండగా సాయినామ మహిమ గురించి శ్రీ సాయిదాసు (యం. కృష్ణ) కలం నుంచి జాలువారి, శ్రీ రాము గళం నుండి శ్రావ్యంగా వినవస్తున్న గీతం హృదయాన్ని స్పృశిస్తూ ఉండగా, మౌనంగా ఆలకిస్తూ ఉండిపోయాను.

"మదిలో చీకటి తొలగించునులే ! సాయిబాబా ! నీనామం
సాయిబాబా నీనామం సాయిబాబా నీనామం ॥ మదిలో ॥
నేను – నీవని వాదము లేనిది
రాజు – పేదని భేదము లేనిది ॥ నేను ॥
అందరికీ సమానములే
సాయిబాబా నీనామం సాయిబాబా నీనామం ॥ మదిలో ॥
కోరిన కోర్కెలు తీర్చెటి నామము
తరగని సంపద లిచ్చెడి నామము ॥ కోరిక ॥
కష్టములన్నీ మరిపించునులే
సాయిబాబా నీనామం సాయిబాబా నీనామం ॥ మదిలో ॥
సహనము – ఓరిమి నేర్పిన నామం
త్యాగము – స్నేహము కోరిన నామము ॥ సహనం ॥
సాయినామం కరుణించునులే
సాయిబాబా నీనామం సాయిబాబా నీనామం ॥ మదిలో ॥

గురుపూర్ణిమ శుభాకాంక్షలతో...

మీ... **వి.వి. పూర్ణచంద్రరావు**

# ఆధ్యాత్మిక - సామాజిక సేవలో శ్రీ శిరిడీ సాయి సేవా ట్రస్టు - విశాఖపట్నం
## (2020 జనవరి నుండి జూన్ నెలల వరకు నిర్వహించిన కార్యక్రమాలు)

శ్రీ శిరిడీసాయి సేవాట్రస్టు (పవర్‌సిటీ) మరియు శ్రీ భరద్వాజ పబ్లికేషన్స్ సంయుక్తముగా అనేక ఆధ్యాత్మిక – సామాజిక కార్యక్రమాలు నిర్వహించటము జరిగింది. ఆ యా కార్యక్రమాలలో ట్రస్టు ఛైర్మన్ శ్రీ వి.వి. పూర్ణచంద్రరావుతో పాటు శ్రీ భరద్వాజ పబ్లికేషన్స్ అధినేత్రి శ్రీమతి వి.యస్. లక్ష్మి పాల్గొనటం జరిగింది.

నూతన సంవత్సర రాకను పురస్కరించుకొని నర్సీపట్నం శ్రీ పాకలపాటి గురువుగారి ఆశ్రమములో ఆశ్రమ నిర్వాహణాధికారి శ్రీ వై.వి. రమణమాష్టారు ఆధ్వర్యములో జరిగిన ఒక కార్యక్రమములో పాల్గొన్న ట్రస్టు ఛైర్మన్ ఆశ్రమ క్యాలెండరు ఆవిష్కరించారు. ఆ కార్యక్రమములో, సహజీవన యోగాసదస్సు నిర్వాహకులు శ్రీ యు.వి.ఎన్. రాజు తదితరులు పాల్గొన్నారు.

ఆంగ్ల నూతన సంవత్సరము 2020 ఆగమనాన్ని పురస్కరించుకొని 2019 డిసెంబరు 31వ తేదీ రాత్రి ట్రస్టు ఆవరణలో జరిగిన కార్యక్రమములో ట్రస్టు నూతన సంవత్సర క్యాలెండరును సామాజికవేత్త శ్రీ పి.రామారావు మాష్టారుగారు ఆవిష్కరించగా, "సద్గురువాణి" నూతన సంవత్సరము ప్రత్యేక సంచికను ట్రస్టు ఛైర్మన్ ఆవిష్కరించారు. ట్రస్టు కార్యాచరణ నివేదికను భరద్వాజపబ్లికేషన్స్ అధినేత్రి శ్రీమతి లక్ష్మి ఆవిష్కరించగా, ట్రస్టు నూతన సంవత్సరము డైరీని 'సద్గురువాణి' ప్రింటర్, యునైటెడ్ పవర్ ఎంటర్‌ప్రైజెస్ అధినేత శ్రీ కె.వి. శ్రీహరి ఆవిష్కరించారు. అనంతరం ట్రస్టుకు మరియు పబ్లికేషన్స్‌కు విశేష సేవలందించిన వారిని జ్ఞాపిక మరియు శాలువాతో ట్రస్టు ఛైర్మన్ సత్కరించారు. భక్త సమారాధన, అనంతరం ప్రత్యేక సత్సంగము నిర్వహించటము జరిగింది. నూతన సంవత్సర శుభాకాంక్షలతో బాబా క్యాలెండరు, డైరీ, ప్యాకెట్‌బుక్, శిరిడీ ప్రసాదం మొదలైన వాటితోపాటుగా బాబా చిత్రపటాలను, స్వీట్స్‌ను అందరికీ అందజేయటమైనది. ఆ కార్యక్రమానికి ట్రస్టు అనుబంధ సంస్థల సభ్యులు, సత్సంగ సభ్యులతోపాటు, స్థానికులు కూడ విశేషముగా పాల్గొన్నారు.

జనవరి 2వతేదీ ఆంగ్లనూతన సంవత్సర మొదటి గురువారము ప్రత్యేక సత్సంగం నిర్వహించి, భక్తసమారాధన చేయటమైనది.

జనవరి 14వ తేదీ భోగి పండుగను పురస్కరించుకొని, స్థానిక చిన్నారులకు ట్రస్టు ఆవరణలో "భోగిపండ్లు" కార్యక్రమాన్ని నిర్వహించి తేనీటి విందు ఏర్పాటుచేయటమైనది.

జనవరి 16వ తేదీ కనుమరోజున అవధూత శ్రీరామిరెడ్డితాత ఆరాధనోత్సవము సందర్భముగా ప్రత్యేక సత్సంగమము నిర్వహించి సమారాధన చేయటమైనది.

అదే సందర్భములో శ్రీకాకుళం ప్రగతి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులు, వారి సహాయము కొరకు అన్నదాన నిమిత్తము అక్కడి సేవా సంస్థకు బియ్యం, పాలు, కాయగూరలు అందజేయటమైనది.

జనవరి 19వ తేదీ "శ్రీ సాయి భరద్వాజ ఆపన్నహస్తం" పేరిట 50 మంది నిరుపేద, దివ్యాంగుల కుటుంబాలకు నెలకు సరిపడా నిత్యావసర వస్తువులు బహుకరించటమైనది.

ఫిబ్రవరి 1 మరియు 2వ తేదీలలో శ్రీ శిరిడీసాయి సేవాట్రస్టు 27వ వార్షికోత్సవాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో వైభవోపేతముగా ట్రస్టు ఆవరణలో నిర్వహించటమైనది.

1వ తేదీ రథసప్తమి సందర్భముగా సామూహిక "ఆదిత్య హృదయ" పారాయణ అనంతరం "శ్రీ సూర్య ఆరాధన" పేరిట శాస్త్రోక్తముగా సామూహిక పూజలు నిర్వహించి, అనంతరము భక్తసమారాధన ఏర్పాటుచేయటమైనది. మధ్యాహ్నం జరిగిన సద్గోష్టి కార్యక్రమములో సత్సంగ సభ్యుల ఆధ్యాత్మిక సందేహాలను నివృత్తి చేయటమైనది.

సాయంత్రం జరిగిన ఆధ్యాత్మిక ప్రవచన కార్యక్రమములో "నిత్య జీవితంలో సాధన – సాయిమార్గం" అనే అంశంపై ట్రస్టు ఛైర్మన్ ప్రవచనము చేశారు.

ఫిబ్రవరి 2వ తేదీ ఉదయం "జగద్గురు శ్రీసాయి" సామూహిక పారాయణ, అనంతరం బహుళ అష్టమి తిథిని పురస్కరించుకొని – "సామూహిక శ్రీ అనఘాష్టమి వ్రతములు నిర్వహింపచేసి, భక్తసమారాధన ఏర్పాటుచేయుటమైనది. మధ్యాహ్నం "సేవా–సాయిమార్గము" అనే అంశంపై గోష్టి అనంతరం, "శ్రీ సాయిభరద్వాజ ఆపన్నహస్తం" పేరిట 50 నిరుపేద, దివ్యాంగుల కుటుంబాలకు నెలకు సరిపడా నిత్యావసర వస్తువులు ఉచితముగా పంపిణీ చేయటమైనది. సాయంత్రం "మంత్రోపదేశము – శ్రీసాయిమార్గము" అనే అంశంపై ఆధ్యాత్మిక ప్రవచనం జరిగింది. సుదూర ప్రాంతాలనుండి ట్రస్టు అనుబంధ సంస్థలనుండి విచ్చేసిన సభ్యులతోపాటు, స్థానికులు అధికసంఖ్యలో పాల్గొన్నారు. దూరప్రాంతాల నుండి విచ్చేసిన వారికి భోజన, వసతిలతోపాటుగా రెండురోజులు పూజా కార్యక్రమములలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి చిత్రపటాలు, పూజాద్రవ్యాలు ఉచితముగా అందచేయటమే కాకుండా, భోజనాదులు ఏర్పాటుచేయుటమైనది. శ్రీ భరద్వాజమాష్టారు గారు చూపిన "సాయిమార్గము" మరింత మందికి చేరువచేసే దిశగా, ప్రత్యేకించి శ్రీ సద్గురుపాదుకాక్షేత్రం – నూతన ట్రస్టు భవన నిర్మాణం జరుగుతున్న ప్రాంతములోని పరిసరాల గ్రామస్తులు ఆయా కార్యక్రమాలలో పాల్గొంటూ, మాష్టారు చూపిన శ్రీసాయి సంప్రదాయాన్ని అనుసరించే విధముగా, ట్రస్టు తన కార్యక్రమాలు రూపొందించి నిర్వహించటము జరుగుతున్నది. తద్వారా నేడు కొన్ని వందలమంది 'శ్రీగురుచరిత్ర', 'శ్రీసాయిలీలామృతం', 'శ్రీసాయిమాస్టర్' చరిత్రలు పారాయణలు

ప్రారంభించి శ్రీ దత్త సాయి భరద్వాజుల అనుగ్రహాన్ని చవిచూస్తున్నారు.

ఫిబ్రవరి 4వ తేదీ స్థానిక అగనంపూడిలోని శ్రీ శిరిడీసాయి ధ్యానమందిరము 21వ వార్షికోత్సవము కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా హాజరైన ట్రస్టు ఛైర్మన్ శ్రీ వి.వి.పూర్ణచంద్రరావు దంపతులను కమిటీవారు ఘనముగా సన్మానించారు. ఆసందర్భముగా "సాయిసంప్రదాయములో – పారాయణ విశిష్టత" గురించి ట్రస్టు ఛైర్మన్ వివరించారు.

ఫిబ్రవరి 7,8,9 తేదీలలో బెంగుళూరులో జరిగిన 21వ 'శ్రీసాయిమాస్టర్ భక్తసమ్మేళనము' కార్యక్రమములో ట్రస్టు సభ్యులతోపాటు ట్రస్టు ఛైర్మన్ దంపతులు పాల్గొనటం జరిగింది. ఆ సందర్భముగా 9వ తేదీ "సాధకుడు – సద్గురుమార్గం" అనే అంశంపై ట్రస్టు ఛైర్మన్ శ్రీ వివి.పూర్ణచంద్రరావు ప్రవచనం చేశారు. సమ్మేళన పూర్తి వివరాలు 30వ పేజీలో చూడగలరు.

ఫిబ్రవరి 9వతేదీ శ్రీ భరద్వాజగారు విశ్వచైతన్యానుభూతి పొందిన సందర్భాన్ని పురస్కరించుకొని సద్గురు పాదుకాక్షేత్రం సత్సంగమందిరములో స్థానికులు "శ్రీసాయిమాస్టర్" పారాయణ చేసి ప్రత్యేక సత్సంగమము నిర్వహించి, సమారాధన చేశారు.

ఆ సందర్భముగా శ్రీకాకుళంలోని రిమ్స్ ఆసుపత్రిలోని రోగుల ఆహారము నిమిత్తము, అన్నదానసమితి వారికి పాలు, బియ్యం ట్రస్టు తరపున అందజేయటమైనది.

ఫిబ్రవరి 21వ తేదీ మహాశివరాత్రిని పురస్కరించుకొని సత్సంగమందిరంలో "శ్రీ పాకలపాటి గురువుగారి చరిత్ర" సామూహిక పారాయణ చేసి, అనంతరం లింగోద్భవ సమయమున శ్రీ దత్త సాయి భరద్వాజ సహిత మహేశ్వరుడికి సామూహిక పంచామృత, ఫలోదక సహిత, క్షీరాభిషేకం నిర్వహించి, ప్రసాద వితరణ చేయటమైనది. ఆ కార్యక్రమములో స్థానికులు విశేషసంఖ్యలో పాల్గొన్నారు.

ఫిబ్రవరి 22వ తేదీ శ్రీ పాకలపాటి గురువుగారి ఆరాధనోత్సవము సందర్భముగా నర్సీపట్నం బాబుగారి ఆశ్రమములో జరిగిన విశేష కార్యక్రమాలలో ట్రస్టు ఛైర్మన్ దంపతులు పాల్గొని, శ్రీ బాబుగారికి పూజాదికాలు నిర్వహించటమైనది. వేలాదిగా విచ్చేసిన భక్తులకు ఆశ్రమ నిర్వాహకులు భోజనాదులు ఏర్పాటు చేశారు.

మార్చి 14వ తేదీ గుంటూరులోని శ్రీ హజరత్ కాలేమస్తాన్ షావలియా (నల్లమస్తాన్) 128వ ఉరుసు ఉత్సవంలో శ్రీ వి. వి.పూర్ణచంద్రరావు దంపతులు పాల్గొన్నారు. ఆ సందర్భముగా దర్గా ధర్మకర్త శ్రీ రావి రామ్మోహనరావు ట్రస్టు ఛైర్మన్‌చేత శ్రీ మస్తాన్‌గారికి చందన, సుగంధద్రవ్యాలు సమర్పింపచేసి, శ్రీ స్వామివారి శేషవస్త్రముతో శ్రీ వి. వి. పూర్ణచంద్రరావును ఘనంగా సత్కరించటం జరిగింది. ఇది సాయిమాస్టర్ శ్రీ భరద్వాజగారి అనుగ్రహశక్తికి నిదర్శనంగా భావించి వారికి శ్రీ వి.వి.పూర్ణచంద్రరావు తన కృతజ్ఞతాభి వందనాలు తెలియజేశారు.

మార్చి 15వ తేదీ సత్సంగ మందిరములో జరిగిన ఒక కార్యక్రమములో "శ్రీసాయి భరద్వాజ ఆపన్నహస్తం" పేరిట నిరుపేద, దివ్యాంగులు, అతి నిరుపేద 50 కుటుంబాలకు నెలకు సరిపడా నిత్యావసర వస్తువులు అందజేయటమైనది.

మార్చి 19వ తేదీ విజయనగరంలోని పార్వతీపురం మండలం నర్సీపురం గ్రామములోని సుజలసువర్ణ శ్రీసాయిమందిరంలో జరిగిన కార్యక్రమములో ట్రస్టు దంపతులు పాల్గొన్నారు. ఆసందర్భముగా ట్రస్టు ఛైర్మన్ "సాధన – సాయి కృపపొందేమార్గం" అనే అంశంపై ప్రవచనం చేశారు.

అనంతరం బొబ్బిలి శ్రీసాయిమాస్టర్ సత్సంగ మండలి ఆధ్వర్యములో జరిగిన ప్రత్యేక కార్యక్రమములో పాల్గొని "జీవితంలో సద్గురువు ప్రాముఖ్యత – శ్రీసాయి విశిష్టత" అనే అంశంపై శ్రీవి.వి.పూర్ణచంద్రరావు ప్రవచనం చేశారు.

మార్చి 23వ తేదీ నుండి లాక్‌డౌన్ సందర్భముగా కరోనా మహమ్మారి నుండి ప్రజలు కోలుకొని, సుఖశాంతులు పొందాలనే సంకల్పముతో లోక కళ్యాణార్థము ఆ యా కార్యక్రమాలు నిర్వహించటమైనది.

మార్చి 25వ తేదీ తెలుగు నూతన సంవత్సరం 'ఉగాది 'శ్రీ శార్వరి' నామ సంవత్సరాన్ని పురస్కరించుకొని ట్రస్టు సత్సంగ మందిరములో లోకకళ్యాణార్థము ప్రత్యేక పూజలు నిర్వహించటమైనది.

మార్చి 26వతేదీ నూతన సంవత్సరములో మొదటి గురువారమును పురస్కరించుకొని లోక కళ్యాణార్థము శ్రీ దత్త సాయి భరద్వాజులకు సత్సంగమందిరములో ప్రత్యేకపూజాదిలు నిర్వహించటమైనది.

ఏప్రిల్ 2వ తేదీ శ్రీరామనవమి మరియు శ్రీ గురుసిద్ధారూఢస్వామి వారి జయంతి సందర్భముగా ట్రస్టు ఆవరణలో లోకకళ్యాణార్థము ప్రత్యేక పూజలు నిర్వహించి "శ్రీ గురుసిద్ధారూఢ చరిత్ర" పారాయణ చేయటమైనది.

ఏప్రిల్ 8వ తేదీ చైత్రపూర్ణిమ సందర్భముగా కరోనా మహమ్మారి నుంచి సర్వులూ కాపాడబడాలని ఆకాంక్షిస్తూ లోకకళ్యాణార్థము ట్రస్టు ఆవరణలో పూర్ణిమ ప్రత్యేక హోమము నిర్వహించటమైనది.

ఏప్రిల్ 12వ తేదీ పూజ్య ఆచార్య శ్రీ ఎక్కిరాల భరద్వాజగారి ఆరాధనోత్సవము (తేదీప్రకారం) సందర్భముగా ప్రత్యేక పూజలు నిర్వహించి,, "శ్రీసాయిమాస్టర్" పారాయణ చేయటమైనది. తదనంతరము శ్రీ సత్యా ఇండస్ట్రీస్ వారి సహకారముతో నిరుపేద, దివ్యాంగుల కుటుంబాలకు నెలకు సరిపడా నిత్యావసర వస్తువులు పంపిణీచేయటమైనది.

ఏప్రిల్ 14వ తేదీ శ్రీ భరద్వాజగారి ఆరాధనోత్సవము (తిథిప్రకారం) సందర్భముగా శ్రీకాకుళంలోని రిమ్స్ ఆసుపత్రిలోని రోగులకు వారి సహాయకులకు భోజనాదుల నిమిత్తం అన్నదానసమితి వారికి బియ్యం, కూరగాయలు అందజేయటమైనది.

ఏప్రిల్ 30వ తేదీ బెంగుళూరులోని అనాథ వృద్ధులు, పిల్లల సేవాశ్రమము శ్రీ సిపాని సేవాసదనములోని 350 మందికి వారం రోజులకు సరిపడా నిత్యావసర వస్తువులు, కూరగాయలు శ్రీ వై. సాయికుమార్ మరియు శ్రీ ఆర్. కాళీప్రసాద్‌ల సహకారముతో అందజేయటమైనది.

మే 7వతేదీ వైశాఖపౌర్ణిమ సందర్భముగా లోకకళ్యాణార్థము, శ్రీ సత్యన్నారాయణ స్వామి వ్రతము చేయటమైనది.

మే 9వతేదీ శ్రీకాకుళంలోని నిత్యాన్నదాన సేవాసమితి వారికి, వారం రోజులకు సరిపడా కూరగాయలు ట్రస్టు ప్రతినిధి శ్రీ సిహెచ్. కిరణ్ సహకారముతో అందజేయటమైనది.

మే 10వతేదీ శ్రీకాకుళంలోని అమ్మ ఫౌండేషన్ అనాథ బాలబాలికల వసతి గృహములోని చిన్నారుల కొరకు నెలకు సరిపడా నిత్యావసర వస్తువులు, పాలు, ట్రస్టు తరపున శ్రీ సిహెచ్. కిరణ్ అందజేయటమైనది.

మే 16వతేదీ సత్యాఇండస్ట్రీస్, (పరవాడ – వైజాగ్) అధినేత కుమారుడు చి॥ ధనుష్ జన్మదిన సందర్భముగా ట్రస్టు సౌజన్యంతో 25 మంది చిన్నారులకు నోట్సు పుస్తకాలు, సంచులు, బిస్కట్లు మొదలైనవి బహుకరించటమైనది. ఆ సందర్భముగా పారిశుద్ధి కార్మికులకు ట్రస్టు తరపున నిత్యావసర వస్తువులు అందజేయటమైనది.

మే 22వతేదీ ట్రస్టు ఛైర్మన్ దంపతుల 35వ వివాహమహోత్సవము సందర్భముగా శ్రీకాకుళంలోని నిరుపేద, మానసిక, శారీరక దివ్యాంగుల అన్నదానసమితికి దాదాపు 350 మందికి వారం రోజులకు సరిపడా కూరగాయలు, నిత్యావసర వస్తువులు అందజేయటమైనది.

మే 25వ తేదీ ట్రస్టు ఛైర్మన్ జన్మదినము సందర్భముగా అతి నిరుపేద, దివ్యాంగుల 50 కుటుంబాలకు "శ్రీ భరద్వాజ ఆపన్నహస్తం" పేరిట నెలకు సరిపడా నిత్యావసర వస్తువులు అందజేయటమైనది. ఆ సందర్భముగా వృద్ధులకు వస్త్రాలు బహుకరించటమైనది.

మే 29వ తేదీ అవధూత శ్రీచివటం అమ్మ ఆరాధనోత్సవము సందర్భముగా లోకకళ్యాణార్ధము అవధూత "శ్రీ చివటం అమ్మ చరిత్ర" పారాయణ చేసి సమీప ప్రాంతములోని నిరుపేదలకు ప్రసాదం ప్యాకెట్లు పంపిణీ చేయటమైనది

జూన్ 5వతేదీ శ్రీ పాకలపాటి గురువుగారి జయంతి సందర్భముగా లోకకళ్యాణార్ధము ప్రత్యేక పూర్ణిమ హోమము నిర్వహించి తదనంతరము "శ్రీ బాబుగారి చరిత్ర" పారాయణ చేయటమైనది.

కరోనా మహమ్మారి కారణముగా మార్చి 23వ తేదీ నుండి, దేశము మొత్తము లాక్‌డౌన్ విధించటముతో ఆ యా నిబంధనలను అనుసరించి ట్రస్టు ప్రాంగణములో లోకకళ్యాణార్థము కార్యక్రమాలు నిర్వహించటమైనది. పరిసరాలు పవిత్రతచెంది కరోనా మహమ్మారి నశించాలి అనే భావనతో ఏప్రిల్ 2వతేదీ నుండి జూన్ 7వతేదీ వరకు, ట్రస్టు ప్రాంగణములో ప్రత్యేకముగా ఏర్పాటుచేసిన హోమగుండములో ప్రతిరోజు ధుని పూజ నిర్వహించటమే కాకుండా, ఏకాదశి, పౌర్ణమి, అమావాస్య పర్వదినాలలో ప్రత్యేకహోమం నిర్వహించటమైనది.

అంతేకాక, లాక్‌డౌన్ సందర్భముగా ఆకలితో అలమటించే అనేక నిరుపేద కుటుంబాలకు వారి వారి అవసరాలకు అనుగుణముగా నిత్యావసర వస్తువులు తదితరములు సందర్భానుసారముగా ట్రస్టు తరపున వారి ముంగిటనే అందజేయటమైనది.

ఆ యా కార్యక్రమాలకు, ఆ యా ప్రాంతాలలోని వారు సహృదయముతో అనేక విధాలుగా అనేక రూపాలలో తమ వంతు సహాయ సహకారాలు అందించారు. వారందరికీ పేరుపేరునా కృతజ్ఞతాభివందనాలు. స్థలాభావముతో ఆ యా కార్యక్రమ వివరాలు సంక్షిప్తముగా తెలియజేయటమైనది.

సమీక్ష : **శ్రీమతి వి. జ్యోతిర్మయి**, విశాఖపట్నం

# మేము సహితం

ఆధ్యాత్మిక సామాజిక సేవలో భాగముగా 2020 జనవరి, ఫిబ్రవరి, మార్చి మరియు ఏప్రిల్, మే, జూన్ నెలలలో శ్రీ శిరిడీసాయి సేవాట్రస్టు అనేక ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు, సామాజిక సేవా కార్యక్రమాలు కూడ నిర్వహించటము జరిగింది. 'శ్రీసాయి భరద్వాజ ఆపన్నహస్తం' పేరిట మానసిక, శారీరక దివ్యాంగులకు, అతి నిరుపేద 50 కుటుంబాలకు నెలకు సరిపడా నిత్యావసర వస్తువులు ప్రతినెల ఉచితముగా అందజేయటము జరుగుతున్నది. శ్రీ శిరిడీసాయి సేవాట్రస్టు 27వ వార్షికోత్సవము సందర్భముగా నిరుపేద విద్యార్థినీ విద్యార్థులకు నోట్సు పుస్తకాలు మరియు పారాయణ గ్రంథాలైన 'సాయిమాస్టర్', 'శ్రీసాయిలీలామృతము', 'శ్రీగురుచరిత్ర' మొదలైన గ్రంథములు ఉచితముగా అందజేయటము జరిగింది. శారీరక దివ్యాంగులకు వస్త్రాలు మొదలైనవి బహుకరించటము జరిగింది.

2020-2021 విద్యా సంవత్సరమునకు గాను నూతనముగా పవర్‌సిటీలో నిర్మించబడుతున్న ట్రస్టు భవన పరిసర ప్రాంతాలలో సామాజిక సేవలో భాగంగా శ్రామిక వాడలలోని విద్యార్థినీ విద్యార్థులకు నోట్సు పుస్తకాలు, ప్రభుత్వ వసతి గృహాలలో నివసించే అతి నిరుపేద విద్యార్థినులకు అవసరమైన నిత్యావసర, వ్యక్తి గత, వస్త్ర, వస్తు సామాగ్రిని అందజేయటము జరుగుతున్నది. అంతేకాక గిరిజనుల కోరికపై మారుమూల గ్రామాలలో అనేక ఆధ్యాత్మిక–సామాజిక కార్యక్రమాలకు రూపకల్పన జరుగుతున్నది.

మార్చి 23వ తేదీ నుండి లాక్‌డౌన్ సందర్భముగా అనేక నిరుపేద కుటుంబాలకు నిత్యావసర వస్తువులు అనేక ప్రాంతములలో అక్కడి వారి సహకారముతో ట్రస్టు ద్వారా అందచేయటమైనది. ప్రత్యేకించి పవర్‌సిటీలోని ట్రస్టు ఆధ్వర్యములో శ్రీ సత్యలక్ష్మీ ఇండస్ట్రీస్, (పరవాడ–విశాఖపట్నం) అధినేత శ్రీ సతీష్, శ్రీమతి దివ్య దంపతులు సహకారముతో స్థానికంగా ఉన్న దివ్యాంగులు, అతి నిరుపేదలైన అనేక కుటుంబాలకు నెలకు

సరిపడా నిత్యావసర వస్తువులు, చిన్నారులకు బిస్కట్లు, నోట్సు పుస్తకాలు తదితరమైనవి వారి ఇంటి వద్దనే పంపిణీ చేయటమైనది. శ్రీకాకుళం జిల్లాలో కూడ అనేక సేవా కార్యక్రమాలు అక్కడి వారి సహకారముతో నిర్వహించటమైనది. పూర్తి వివరాలు పేజీ నెం. 21లో చూడగలరు.

మేముచేపట్టే ప్రతి సామాజిక సేవాకార్యక్రమాలకు చేయూత నిస్తున్న ప్రతి ఒక్కరికీ పేరుపేరునా కృతజ్ఞతాభివందములు అర్పించుకుంటూ, మీరిచ్చే ప్రతి రూపాయి సాయిసేవగా, సామాజిక సేవలో సద్వినియోగము చేయుచున్నామని సవినయముగా తెలియజేసుకుంటూ, సహకరిస్తున్న ప్రతి ఒక్కరికీ శ్రీ దత్తసాయిభరద్వాజులు తమ కృపానుగ్రహముతో మరింతగా సేవాకార్యక్రమాలలో పాల్గొనే అవకాశాన్ని, ఆర్థికశక్తిని ప్రసాదించాలని కోరుకుంటూ, జనవరి నుండి జూన్ నెలవరకు సహాయ సహ కారములు అందించిన వారి వివరాలు ఈ క్రింద పొందుపరుస్తున్నాము.

**సహాయ సహకారములు అందించిన సహృదయులు**

| | |
|---|---|
| శ్రీ కె. కరుణారెడ్డి, యు.ఎస్.ఏ | 22,242/– |
| శ్రీ ఒక సాయిభక్తుడు, జంగారెడ్డిగూడెం | 11,000/– |
| శ్రీ డి. మణికృష్ణ, తాడేపల్లిగూడెం | 10,000/– |
| శ్రీ టి. సతీష్, పవర్‌సిటీ | 6,500/– |
| శ్రీ శ్రీధర్, తాడేపల్లి, గుంటూరు | 6,000/– |
| శ్రీ సిహెచ్. నరసింహరావు, హైదరాబాదు | 6,000/– |
| శ్రీ యస్. శుభాకర్, తాడేపల్లి, గుంటూరు | 6,000/– |
| శ్రీ కె.రమేష్ బాబు, శ్రీనగర్, వైజాగ్ | 6,000/– |
| శ్రీ వై.వి. సాయిరాజ్, బెంగుళూరు | 5,000/– |
| ఒక సాయిభక్తుడు | 5,000/– |
| శ్రీ బి. నాగార్జున సత్యసాయి, ఉక్కునగరం, వైజాగ్ | 5,000/– |
| శ్రీమతి కె. హైమ అప్పలరాజు, ఎన్.టి.పి.సి | 4,000/– |
| శ్రీ కె.శరత్ చంద్రబాబు, కూర్మన్నపాలెం | 4,348/– |
| శ్రీ తిరుమలరావు, వైజాగ్ | 3,092/– |
| శ్రీ యస్. వీణా నరేష్, పవర్‌సిటీ, వైజాగ్ | 3,000/– |
| శ్రీమతి యల్. శ్యామలాదేవి, జిరాక్‌పూర్, పంజాబ్ | 3,000/– |
| శ్రీ పూడి సత్యన్నారాయణ, వడ్లపూడి, వైజాగ్ | 3,000/– |
| కుమారి కె. ప్రమీల, శ్రీకాకుళం | 2,222/– |
| శ్రీ సిహెచ్. త్రినాథరావు, కూర్మన్నపాలెం వైజాగ్ | 2,001/– |
| శ్రీ పి. సత్యన్నారాయణ, వడ్లపూడి, వైజాగ్ | 2,000/– |
| శ్రీ వై.వి. ధర్మారావు, బరంపూర్, ఒరిస్సా | 2,000/– |
| శ్రీ వి. నాగరాజు, కూకట్‌పల్లి, హైదరాబాదు | 2,000/– |
| శ్రీ ఎ. అప్పలరాజు, ఆర్.ఆర్.వి పురం, వైజాగ్ | 2,000/– |
| శ్రీ వై. శైలేంద్ర, రాజమండ్రి | 1,500/– |
| ఒక సాయిభక్తుడు | 1,116/– |
| శ్రీ పి. చిన్నబాబు | 1,000/– |
| శ్రీ కె. యోగేంద్ర సాయిశివకుమార్ | 1,000/– |
| ఒక సాయిభక్తుడు | 1,000/– |
| శ్రీమతి డి. శకుంతల, ఆటోనగర్, వైజాగ్ | 1,000/– |
| ఒక సాయిభక్తుడు | 1,000/– |
| శ్రీహెచ్. నందికేశ్వరరావు, మాధవధార, వైజాగ్ | 1,000/– |
| శ్రీ సిహెచ్ వెంకట సంతోష్, పవర్ సిటీ, వైజాగ్ | 1,000/– |
| శ్రీ కె. దాసులు, లక్ష్మీపురం, వైజాగ్ | 1,000/– |
| కుమారి మేఘన, పవర్‌సిటీ, వైజాగ్ | 1,000/– |
| శ్రీ జి. భిక్షపతి, హైదరాబాదు | 750/– |
| శ్రీ వి. సుబ్రహ్మణ్యం, సింహాచలం, వైజాగ్ | 558/– |
| శ్రీ చందు, శ్రీకాకుళం | 500/– |
| శ్రీ వి. దుర్గాదాసు, శ్రీకాకుళం | 500/– |
| శ్రీ పి. వెంకటేశ్వరరావు, మచిలీపట్నం | 500/– |
| శ్రీ జె. సాయి, శ్రీకాకుళం | 464/– |
| ఒక సాయిభక్తుడు, వైజాగ్ | 316/– |
| శ్రీ ఎస్. హరీష్, గుంటూరు | 300/– |
| శ్రీ ఎన్. అప్పలనాయుడు, రాగోలు, శ్రీకాకుళం | 250/– |
| శ్రీ నాగభూషణం, శ్రీకాకుళం | 115/– |
| శ్రీమతి బి. వెంకటలక్ష్మి, అక్కయ్యపాలెం, వైజాగ్ | 109/– |
| శ్రీ బి. కృష్ణారావు, అక్కయ్యపాలెం, వైజాగ్ | 108/– |
| శ్రీ యస్. శ్రీనివాసరావు, శ్రీకాకుళం | 100/– |
| శ్రీ బి. రవిశంకర్, అక్కయ్యపాలెం, వైజాగ్ | 100/– |

**ధన, వస్తు రూపేణా మీ విరాళములు పంపవలసిన చిరునామా :**

## శ్రీ శిరిడీ సాయి సేవా ట్రస్టు (రిజిష్టర్డ్)

**ప్లాట్ నెం.13, పవర్‌సిటీ, శ్రీ గౌతు లచ్చన్న నగర్ దగ్గర,**
**గొర్లెవాని పాలెం, పరవాడ (మ), విశాఖపట్నం - 531021**

**సెల్: 9849645224 , 08924529690**

E-mail : poorna.sai09@gmail.com
Visit : www.saisadguruvani.org
Facebook : SriShiridiSaiSevaTrust

**Sri Shiridi Sai Seva Trust**
**Online A/C No. 095510011006492**
**IFSC Code: ANDB0000955**
**Andhra Bank, Ukkunagaram**
**(Used for RTGS and NEFT Transactions)**
**Sri BHARADWAJA PUBLICATIONS**
**Online A/C No. 095510011006491**

**గమనిక :** శ్రీ శిరిడీ సాయి సేవా ట్రస్టు నిర్వహించే సేవా కార్యక్రమాలకు చేయూతనిస్తూ, ఆన్‌లైన్ ద్వారా బ్యాంకులో డబ్బు జమచేయు వారు, తమ పూర్తి వివరాలు **98496 45224 సెల్ నెంబరుకు** మెసేజ్ ద్వారా గాని, లెటరు ద్వారా గాని తెలియజేయగలరు.

**– మేనేజరు**

### అక్షర యజ్ఞానికి చేయూత

'శ్రీ భరద్వాజ సద్గురువాణి' ద్వారా జరిపే నిరంతర అక్షర సత్సంగ యజ్ఞానికి చేయూతగా డా॥ కె. రవితేజ మరియు కుమారి డా॥ కె సాధన 5000/– అక్షరముల ఐదువేల రూపాయలు అందచేయటమైనది. శ్రీ దత్తసాయి భరద్వాజుల కృపానుగ్రహముతో మరింత సేవా కార్యక్రమాలలో పాల్గొనే శక్తిని ప్రసాదించమని 'శ్రీభరద్వాజ సద్గురువాణి' కోరుతున్నది.

# 5వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

మా కస్టమర్లకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు
బాబా భక్తులకు, బంధువులకు



**శ్రీరామ నవమి**
మరియు **వార్షికోత్సవ శుభాకాంక్షలు.**
బాబా వారి కృపా కటాక్షములు
అందరిపై ఎల్లవేళలా
ఉండాలని ఆకాంక్షిస్తూ...



- ★ పెండ్లి శుభలేఖలు
- ★ వాల్‌పోస్టర్లు
- ★ పామ్‌ప్లెట్స్
- ★ బిల్ బుక్స్
- ★ లెటర్‌హెడ్స్
- ★ విజిటింగ్ కార్డ్స్
- ★ హాస్పిటల్ వర్క్స్
- ★ స్కూల్ వర్క్స్

## శ్రీ సాయిబాబా గ్రాఫిక్స్

చిన్నబరాటంవీధి రోడ్, డి.ఎస్.పి. ఆఫీస్ ఎదురుగా
పాతబస్టాండ్ దరి, శ్రీకాకుళం
సెల్: 9491934659, 9110596598



ఓంసాయి శ్రీసాయి జయజయసాయి

# 14వ వార్షికోత్సవ ఆహ్వానము



తే 01-06-2020 దిన
14వ వార్షికోత్సవము
జరుపుకొంటున్న
శుభ సందర్భంగా
భక్త జనావళికి
ఇదే మా సాదర
స్వాగతం...సుస్వాగతం..
సాయిబాబా వారిని,
శ్రీసాయి విశ్వేశ్వర స్వామిని,
శ్రీ సుబ్రహ్మణ్యస్వామిని,
దర్శించి కృపకు
పాత్రులు కాగలరు.

## శ్రీ షిరిడి సాయిబాబా సేవా సంస్థాన్
## శ్రీసాయి విశ్వేశ్వర ఆలయం

ద్వారకానగర్, పాత ఎంప్లాయిమెంట్ ఆఫీసు దరి
ఇచ్ఛిసిపురం, శ్రీకాకుళం, సెల్: 9908336785, 9440168667


# శ్రీ సద్గురు పాదుకా క్షేత్రం

గత 26 సంవత్సరాలు అద్దె ఇంటిలో తమ కార్యకలాపాలు నిర్వహిస్తున్న శ్రీ శిరిడీ సాయి సేవా ట్రస్టు, ద్వారకామాయి సత్సంగ మందిరము–పాదుకా క్షేత్రం మరియి శ్రీ భరద్వాజ పబ్లికేషన్స్, విశాఖపట్నంలోని పరవాడ మండలములోని గౌతు లచ్చన్న నగర్ ప్రక్కన గల పవర్‌సిటీ ప్లాట్ నెం.13లో “శ్రీ సద్గురు పాదుకా క్షేత్రం” పేరిట సొంత భవన నిర్మాణ పనులు ప్రారంభించటము జరిగింది. అక్కడ తాత్కాలికముగా ట్రస్టు మరియు పబ్లికేషన్స్ కార్యాలయము ఏర్పాటు చేయటమైనది. కనుక ఇక నుంచి ఎటువంటి ఉత్తర ప్రత్యుత్తరాలైనా ఈ క్రింది చిరునామాతో జరుపగలరని మనవి.

**శ్రీ భరద్వాజ పబ్లికేషన్స్**
**C/o. శ్రీ శిరిడీ సాయి సేవా ట్రస్టు,**
**ప్లాట్ నెం.13, పవర్ సిటీ, గౌతు లచ్చన్న నగర్ దగ్గర,**
**పరవాడ (మండలం), విశాఖపట్నం - 531021.**
**సెల్ : 98496 45224**

చిరునామా మార్పును గమనించగలరు.

– మేనేజరు


**STATEMENT ABOUT OWNERSHIP AND OTHER PARTICULARS OF SRI BHARADWAJA SADGURUVANI**

**(Quarterly)**
**Form IV**
**(See Rule 8)**

1. Name of the Publication : **SRI BHARADWAJA SADGURUVANI**
2. Periodicity of its publication : **QUARTERLY**
3. Printer's Name : **V.S. LAKSHMI BRAMARAMBA**
   Nationality : **INDIAN**
   Address : **SRI BHARADWAJA PUBLICATIONS, Plot No. 13, Power City, Parawada Visakhapatnam-531 021.**
4. Publisher's Name : **V.S. LAKSHMI BRAMARAMBA For Sri Bharadwaja Publications**
   Nationality : **INDIAN**
   Address : **Plot No. 13, Power City, Parawada Visakhapatnam-531 021.**
5. Editor's Name : **V.V. POORNACHANDRA RAO**
   Nationality : **INDIAN**
   Address : **SRI SHIRDI SAI SEVA TRUST, Power City, Parawada, Visakha-21.**
6. Name and address of Individuals :
   Who own the News Paper and Partners and share holders holding more than one Percent of the total capital.
   **SRI BHARADWAJA PUBLICATIONS Power City, Parawada, Visakha-21.**

I.V.S. Lakshmi Bramaramba, hereby declare that the particulars given above are true to the best of my knowledge and belife.

VISAKHAPATNAM
Date : 01-04-2020

# 21వ శ్రీసాయిమాస్టర్ భక్తసమ్మేళనము - సమీక్ష

"నిత్యసత్యులై "సాయిమాస్టర్"గా వినుతికెక్కిన పూజ్య ఆచార్య శ్రీ ఎక్కిరాల భరద్వాజగారిని గుండెగుడిలో పదిల పరచుకోవటం ద్వారా ఎంతటి బృహత్తర కార్యాన్ని అయినా అలవోకగా నిర్వహించగలమని" రుజువు చేసింది బెంగుళూరులో 2020 ఫిబ్రవరి 7, 8, 9 తేదీలలో జరిగిన 'శ్రీసాయిమాస్టర్ భక్తసమ్మేళనం'. ఉన్నత చదువులు చదివి, ఉన్నతోద్యోగం చేస్తూ, పని వత్తిడిలతో శారీరక, మానసికంగా బలహీనమయ్యే తరుణంలో, శ్రీ భరద్వాజగారి రచన ద్వారా ఉత్తేజితులై కొండంత శక్తిని పొంది, పనిదినాలలో అలసిసొలసిన జీవికి, ఉల్లాసాన్ని ఉత్తేజాన్ని పొందటానికి సరియైన మార్గం, ఇష్టానుసారం మసలు కోవడం కాదని, మన యిష్టాన్ని భగవంతుడి ఇష్టంతో ముడివేసినప్పుడు, మన జీవిత నిర్దేశకుడు అన్ని విధాల సరియైన రీతిలో నూతన తేజము, ఉత్సాహంతో ప్రతి క్షణమూ గడిచేలా వెంటనుండి నడిపిస్తారని, అందుకు వేదిక సత్సంగమని గ్రహించి, శ్రీ భరద్వాజగారు నిర్దేశించిన నిర్దుష్టమైన సాయి సత్సంగ వెలుగులో తాము పయనిస్తూ, ఇతరులకూ ఆ వెలుగు పంచుకుంటూ సాగుతున్న నేటి యువతరానికి ప్రతినిధులై నిలచిన శ్రీ కె.వి. మురళీకృష్ణ ఆధ్వర్యంలోని శ్రీ సాయిమాస్టర్ సత్సంగ సభ్యుల హృదయాంతరాల నుండి పొంగి పొరలిన పూజ్యశ్రీ ఆచార్య శ్రీ ఎక్కిరాల భరద్వాజగారిపై ఉన్న భక్తి శ్రద్ధలకు ప్రతీక 21వ సాయిమాస్టర్ భక్తసమ్మేళనం.

గత, 20 సంవత్సరాలుగా ఉభయ తెలుగు రాష్ట్రాలలో వివిధ ప్రాంతాలలోని సాయిమాస్టర్ భక్తబృందములచే నిర్వహించబడుతున్న శ్రీసాయిమాస్టర్ భక్తసమ్మేళనము ఈసారి రాష్ట్ర సరిహద్దులు దాటి పొరుగు రాష్ట్రమైన కర్ణాటక రాజధాని అయిన బెంగుళూరులో అఖిల భారత శ్రీసాయిమాస్టర్ భక్త సమ్మేళనముగా రూపుదిద్దుకొని, అత్యంత భక్తి శ్రద్ధలతో, వైభవోపేతముగా నిర్వహించటం జరిగింది.

ఫిబ్రవరి 7వ తేదీ శ్రీ దత్తసాయిభరద్వాజుల చిత్రపటములతో పాటు, కర్ణాటక రాష్ట్రంలో శ్రీసాయిసంప్రదాయాన్ని నెలకొల్పటానికి కారణభూతులైన శ్రీబి.వి.నరసింహస్వామి, శ్రీ రాధాకృష్ణస్వామి వారల చిత్రపటాలను, పల్లకీతో పాటు అత్యంత వైభవోపేతంగా ఊరేగింపు జరిపి, వేదికపై ఉంచి పూజాదికాలు నిర్వహించటం జరిగింది.

ఫిబ్రవరి 8వతేదీ ఉదయం శ్రీ కోనస్వామి (అగస్తేశ్వరకోన) శ్రీసాయిదాస్ స్వామి (హైదరాబాదు) జ్యోతి ప్రజ్వలనం చేయటంతో సమ్మేళన కార్యక్రమాలు ప్రారంభమయి, ఉదయం 9 గంటలనుండి, రాత్రి 8గంటలవరకు మధ్యాహ్నం భోజన విరామం మినహాయించి వివిధ ప్రాంతాలనుండి వచ్చిన వారిచే ప్రవచనాలు జరిగినయ్యి.

ఫిబ్రవరి 9వ తేదీ ఉదయం 8 గంటలకు శ్రీ వి.వి. హరనాథ్ (ఒంగోలు) ఆధ్వర్యములో సామూహిక పూజల అనంతరం సాయంత్రం 5 గంటల వరకు ప్రవచన కార్యక్రమములు జరుగగా, కార్యక్రమ నిర్వాహకులు శ్రీ కె.వి. మురళీకృష్ణ వందన సమర్పణతో 21వ శ్రీసాయిమాస్టర్ భక్త సమ్మేళనము సంపూర్ణ మయింది.

**కార్యక్రమ ముఖ్య విషయ విశేషాలు**

1. రెండు దశాబ్దాల తరువాత మొట్టమొదటిసారిగా తెలుగేతర రాష్ట్రం కర్ణాటకలో జరిగిన సమ్మేళనములో సుదూర ప్రాంతాలనుండి అత్యధిక సంఖ్యలో సాయిమాస్టర్ భక్తులు పాల్గొనటం విశేషం, అయితే బెంగుళూరులోని సాయి మాస్టర్ సత్సంగ సభ్యులు మినహా, స్థానికులు అత్యల్ప సంఖ్యలో పాల్గొన్నారు.

2. విశాలమైన ప్రాంగణంలో నేటి ఆధునిక సాంకేతికతను ఉపయోగించుకుంటూ, కార్యక్రమం ఆద్యంతం, అత్యంత భక్తిశ్రద్ధలతో ఆధ్యాత్మికత ఉట్టిపడేలా సాగింది.

3. కార్యక్రమాలకు ముందే "సమ్మేళన యాప్" రూపొందించి దాని ద్వారా ప్రతి వివరం తెలియజేయటమే కాకుండా, 8, 9 తేదీలలో కార్యక్రమాలను యూట్యూబ్ ద్వారా, ప్రత్యక్ష ప్రసారాలు అందించి, కార్యక్రమాన్ని హజరుకాలేని వారికి కూడ అందుబాటులోకి తేవడం ఇదే ప్రథమం, ప్రశంసనీయం.

4. వక్తలకు ఇచ్చిన అంశాలు స్ఫూర్తికలిగించేవిగా ఉండగా, వాటిని ప్రవచించిన వారు చాలా వరకు ఆ యా అంశాలకు న్యాయం చేకూర్చటానికి ప్రయత్నించారు.

5. 8వ తేదీ కార్యక్రమాన్ని డా॥ ఇ.చెన్నయ్య, 9వ తేదీ కార్యక్రమాన్ని శ్రీ జె. జయరామకృష్ణ (ఒంగోలు) సమన్వయ కర్తలుగా వ్యవహరిస్తూ చక్కటి సమయపాలనతో కార్యక్రమము నిర్వహించారు.

6. దూరప్రాంతాల నుంచి వచ్చిన ప్రతి ఒక్కరినీ ముఖ్య అతిథులుగా భావిస్తూ, సాదరంగా ఆహ్వానిస్తూ బెంగుళూరులో రైల్వేస్టేషనులో దిగిన దగ్గర నుంచి, తిరుగు ప్రయాణం వరకు ప్రతి ఒక్కరినీ అత్యంత ఆదరంగా, ఆత్మీయులుగా భావిస్తూ, తగిన వసతి భోజనాదులు కల్పించటములో నిర్వాహకులు అత్యంత కృతకృత్యులయినారు.

7. ఫిబ్రవరి 8వ తేదీ శ్రీమతి వసుంధరగారు రచించిన శ్రీ

దొంతులమ్మ జీవిత చరిత్రను శ్రీ కోనస్వామి ఆవిష్కరించగా

ఫిబ్రవరి 9వ తేదీ సమ్మేళన ప్రత్యేక సంచిక 'ద్వారకామాయి'ను శ్రీ సాయిదాస్‌స్వామి, శ్రీ కోనస్వామి ఆవిష్కరించటం జరిగింది.

8. దూర ప్రాంతాలనుంచి వచ్చిన వారు 9వ తేదీ మధ్యాహ్నం నుంచే తిరుగు ప్రయాణం ప్రారంభించటముతో వారికి కావలసిన రవాణా, రాత్రి ఫలహారము మొదలైనవి, నిర్వాహకులు దగ్గర ఉండి ఏర్పాటు చేశారు.

9. మొదటిసారిగా సమ్మేళన వేదిక నుండి ఒకేసారి రాబోయే 5 సమ్మేళనాలు జరిగే ప్రదేశాల వివరాలను ఆ యా ప్రాంత నిర్వాహకుల సమక్షములో సమ్మేళన ప్రారంభకులు శ్రీ వి.వి. పూర్ణచంద్రరావు (విశాఖపట్నం) తెలియజేయుటము జరిగింది.

10. సమ్మేళన సందర్భముగా గురుపాదుకా పబ్లికేషన్స్ ప్రచురణలు 35 శాతం తగ్గింపు ధరలతో అందించారు. సమ్మేళనం సందర్భముగా వివిధ సంస్థల ఆధ్యాత్మిక, పుస్తక ప్రదర్శన ఏర్పాటు చేయటమైనది.

11. శ్రీ శిరిడీసాయి సేవాట్రస్టు విశాఖపట్నం వారి ఆధ్వర్యములో 'శ్రీ సద్గురువుల పాదుకా దర్శనం' పేరిట శ్రీదత్తావతారుల, అవధూత, మహాత్ముల పాదుకలు, వారు ఉపయోగించిన వస్త్ర, వస్తు, దివ్య దర్శనం ఏర్పాటుచేశారు. భక్తులు వాటిని దర్శించుకొని పరవశించారు.

12. శ్రీ భరద్వాజ మాస్టారిగారి రచనల ద్వారా స్ఫూర్తి పొంది, నిర్దుష్టమైన శ్రీసాయి సంప్రదాయములో పయనిస్తున్న "యువత" ఆధ్వర్యములో జరిగిన 21వ సాయిమాస్టర్ భక్త సమ్మేళనము సాంకేతికముగా ఒక నూతన వరవడికి నాంది పలికింది.

తమకు ఉన్న వనరులను పూర్తిగా, మనస్ఫూర్తిగా ఉపయోగిస్తూ, సమ్మేళనాన్ని దిగ్విజయం చేయటంలో శ్రీ కె.వి. మురళీకృష్ణగారి సారథ్యంలోని శ్రీసాయిమాస్టర్ భక్త బృందం బెంగుళూరు వారు సంపూర్ణముగా సఫలీకృతులయ్యారు.

2021 ఫిబ్రవరి 7, 8, 9 తేదీలలో 22వ సాయిమాస్టర్ భక్త సమ్మేళనము ఆంధ్రప్రదేశ్‌లోని ఒంగోలు పట్టణములోని పూజ్య ఆచార్య శ్రీ ఎక్కిరాల భరద్వాజగారి సన్నిధిలో జరుగుతుంది.

<u>సమ్మేళన కార్యక్రమానికి గత 15, 16 సంవత్సరాలుగా హాజరవుతున్న ప్రతినిధులు కొందరు మా ప్రతినిధులతో వెలిబుచ్చిన అభిప్రాయములు</u>

1. శ్రీ భరద్వాజగారిపై గల అపారమైన భక్తి విశ్వాసాలు, ఇక్కడ నిర్వాహకులలో గమనించాము.

2. సమన్వయ కర్త అంటే కేవలం సమయాన్ని మాత్రమే సూచించటం కాకుండా, వక్తల అభిప్రాయాలు సమన్వయం చేసి విశదీకరిస్తే బాగుంటుంది. అందుకు సమయము నిర్వాహకులు ఇవ్వలేదో! వీరు తీసుకోలేదో!

3. ఇచ్చిన అంశాలు సరికొత్తగా ఉన్నా, పుస్తక పరిజ్ఞానంగా దానిని తీసుకోవటమో లేక, గత కొన్ని సంవత్సరాలుగా చెప్పినదే చెప్పటముతో కొందరు వక్తలు సరిపుచ్చారు.

సమ్మేళన పూజ్య ఆచార్య శ్రీ భరద్వాజగారు ఆచరించి అందించిన బోధలకు ఆచరణాత్మకమైన రూపము కావాలి. నర్సీపట్నంలో జరిగిన 17వ సమ్మేళనంలో భాగంగా దాదాపు 1000 మంది విద్యార్థినీ విద్యార్థుల కొరకు ప్రత్యేకంగా ఒకరోజు కార్యక్రమము ఏర్పాటు చేసి వారికి "గురుతత్వము-సాయిమాస్టర్" బోధలు చేరువచేయటానికి ప్రయత్నం జరిగింది.

4. "శ్రీ సాయిమాస్టర్ భక్తసమ్మేళనము" అంటే వారితో అనేక విధాలుగా వారితో అనుబంధం కలిగిన వారు మాత్రమే హాజరయ్యే కూటమి కాకూడదు.

5. **నేటి కుహనా గురువుల పాలిట పడి, ఉభయ భ్రష్టత్వం చెంది, శ్రీ సాయి అనే కల్పవృక్షాన్ని వదలి, దిక్కుతోచని వారికి శ్రీసాయి విశ్వతత్వాన్ని, నిజతత్వాన్ని తాను ఎరిగి, ఆచరించి చూపిన ఆచార్యులు శ్రీ భరద్వాజగారు అందించిన శ్రీసాయి మార్గం అందించటానికి సమ్మేళనాలు వేదిక కావాలి.** తగురీతిన ప్రణాళిక రూపొందించి నిర్వహించాలి.

6. సమ్మేళనానికి మాస్టర్ భక్తులుగా వచ్చామా, విన్నామా, వెళ్ళేమా అన్నట్లుగా, ప్రతి ఏడాది శ్రీమాస్టారుగారి అనుసరణీయులతో మాత్రమే సమావేశముగా జరుగుతున్నదే గాని కొత్త తరానికి మరింత చేరువచేసే విధముగా అనుకున్నంత మేరకు సమ్మేళన ప్రారంభ ఆశయాలు నెరవేరటం లేదేమో అనిపిస్తుంది.

7. "మాస్టారు ద్వారా మనం పొందిన స్ఫూర్తి ఫలాలు మనకే కాకుండా పదిమందికి అందాలి". అట్లా అందుకున్న స్ఫూర్తితో ఒక సత్సంగ హృదయలోతుల్లోంచి వచ్చిన కృతజ్ఞత భావనకు ప్రతి రూపము బెంగుళూరులో జరిగిన భక్తసమ్మేళనము. మరి ఆ స్ఫూర్తి, ప్రతిచోట కలిగి, మాస్టారు అందించిన శ్రీసాయి సాంప్రదాయము విశ్వవ్యాపకం అయితే, ఇంకెంత అద్భుతంగా ఉంటుందో ఊహించుకుంటేనే, మనస్సు మాస్టారు గారి పట్ల అపారమైన కృతజ్ఞతాభివందనములతో నిండిపోతుంది. బహుశ ఆదిశగా ఒంగోలులో, ఫిబ్రవరి 7,8 మరియు 9 తేదీలలో 2021లో జరిగే 22వ సమ్మేళనము అయినా రూపుదిద్దుకుంటుంది ఏమో, వేచి చూద్దాము" అని మాస్టారు గారితో అత్యంత సన్నిహిత అనుబంధం కలిగిన ఒక ప్రతినిధి తన మనోభావం వెల్లడించారు.

సమీక్ష : **శ్రీ బి.వి. ప్రసాదు**, విశాఖపట్నం

# శ్రీ స్వామి కేశవయ్య జీ

సద్గురువు లేక జ్ఞానం లభించదని శాస్త్రవచనము. అట్టి సద్గురువు శ్రీ సాయిబాబాను సేవించి తరించి తాను స్వామియై, ఎంతోమందికి భక్తి, జ్ఞాన భిక్ష పెట్టినవారు శ్రీ కేశవయ్యాజీ.

అనంతపురం జిల్లా పెన్నా నదీ తీరమున పామిడి అను గ్రామములో శ్రీ బాలయ్య, శ్రీమతి సంజీవమ్మకు రెండవ కుమారుడిగా శ్రీ కేశవయ్య 1-7-1899 లో వికారి నామ సంవత్సర జ్యేష్ఠ బహుళ నవమి, శనివారం రోజున జన్మించిరి. బాల్యములో పాఠశాలలో చేరక తల్లిదండ్రుల వద్ద రామాయణ, భాగవత కథలు వింటూ, పామిడి గ్రామములో గల 16 దేవాలయాలను దర్శించుచుండెను. అవి వీరికి భక్తి, ఆధ్యాత్మిక కేంద్రములైనవి. 14 సంవత్సరాల వయస్సులో కేశవయ్య లండన్ మిషన్ పాఠశాలలోచేరి, శ్రీ లాక్లర్ గారి దగ్గర ఆంగ్ల బోధ, మత, ధార్మిక విషయముల గురించి తెలుసుకొని, వారిదగ్గర బైబిల్ పఠించుచు యేసుక్రీస్తు సాక్షాత్కారము పొందిరి. ఒక ముస్లిమ్ మౌల్వీ దగ్గర మహ్మదీయ ప్రవక్తను గురించి, మరియు ఖురానును గురించి తెలుసుకొని మహమ్మద్ సాక్షాత్కారము పొందిరి. అలాగే హిందూమత ధర్మములను కూడా పఠించిరి. చిన్న వయస్సులోనే ధ్యాన మార్గములో ఉండే కేశవయ్య, తాను ఉద్యోగములో చేరిన తరువాత ధర్మమార్గములో నడుచుచూ, నీతి-నిజాయితీలతో 1930-1948 వరకు పాకాలా, పెనుగొండలో సబ్ రిజిస్ట్రారుగా పనిచేసిరి. నిష్కామ కర్మలాచరించుచూ వీరు భక్తి మార్గమున ప్రవేశించిరి.



దక్షిణ దేశ యాత్రలు చేయునప్పుడు, పళని శ్రీ సుబ్రమణ్యేశ్వర స్వామి, రామేశ్వరము శ్రీ రామలింగేశ్వర స్వామి విగ్రహములలో దైవశక్తిని చూచి కేశవయ్యగారు పరవశించిరి. వాటినుండి వీరికి అద్భుత శక్తులు ప్రాప్తించినవి. ఎదుటి వారికి రానున్న ప్రమాదములు, విపత్తులు తెలియుటచే, కేశవయ్య వాటికి నివారణోపాయమును చెప్పుచు, వారు కష్టములపాలు కాకుండ కాపాడుచుండెడివారు. 1-7-1939వ తేదిన రాత్రి వీరికి శ్రీ సాయిబాబా ప్రత్యక్షమై అనుగ్రహించినారు. నాటినుండి వీరు సాధన చేయుచు, ఆధ్యాత్మిక సాధనలో మంచి స్థితికి వచ్చి, అనతి కాలములోనే, బాబా మార్గములో వేలాదిమంది భక్తులకు మార్గదర్శకుడై, సాయి తత్వప్రచార సారధియైనారు. శ్రీ సాయినాధుని యందు అచంచల విశ్వాసము నుంచి, బాబా ఊదీని ఇచ్చి తమ వద్దకు వచ్చే రోగుల వ్యాధులను తగ్గించేవారు. చాలామంది వీరి వద్దకు వచ్చి శ్రీ సాయి బాబా పూజలు చేయించుకొనేవారు. స్వామీజీ చేయు జప మంత్రము "ఓం సాయిరాం"అను మంత్రము.

తేది 6-10-1940న వీరు శిరిడీ దర్శించిరి. ద్వారకామాయి మరియు సమాధి మందిరములోను వీరు మహానందమును పొందిరి. వీరు పూజకు ప్రాధాన్యత యిచ్చేవారు. భక్తులకు తీర్థ ప్రసాదములు స్వయముగా ఇచ్చేవారు. ఆ సమయములో స్వామీజీ మన స్మృహలో ఉండేవారు కాదు. భక్తులు, శ్రీ సాయిబాబా వీరి ద్వారా సమాధానములు యిచ్చుచున్నట్లు తలచెడివారు. కేశవయ్యగారు తెల్లని జుబ్బా, తెల్లని ధోవతి ధరించి, పైన ఉత్తరీయము వేసుకొని చాలా నిరాడంబరముగా ఉండేవారు. తనవద్దకు వచ్చిన వారితో ఆప్యాయముగా మృదుమధురంగా మాట్లాడేవారు.

1939లో శ్రీ సాయిబాబా అనుగ్రహమునకు పాత్రులైన వీరు 1942 నుండి 1981 వరకు బాబా తత్వ ప్రచారమును చేసి బాబాకు అంకిత భక్తులైరి. ఆంధ్ర, కర్నాటక, తమిళనాడు ప్రాంతములలో ఎన్నో ప్రదేశాలు తిరిగి బాబా పూజలు, భజనలు, మందిర నిర్మాణములలో పాల్గొనిరి. తాను చేసే పూజవల్లకాని, ఇచ్చే ఊదీవల్లకాని ఏ మాత్రం మేలు కలిగినా, అది అంతా శ్రీ సాయిబాబా అనుగ్రహమేనని కేశవయ్యగారు చెప్పేవారు.

1981 ఆగష్టు 9, దుర్మతి నామ సంవత్సరం, శ్రావణ శుద్ధ దశమి, సోమవారం సాయంకాలం గం॥ 6.30 ని॥లకు బాబా విభూతిని బొట్టు పెట్టుకొని, ప్రసాదంగా నోట్లో వేసుకొని "అల్లా మాలిక్ హై'' అని పలుకుతూ తుది శ్వాసను విడిచి శ్రీ సాయిబాబాలో లీనమైనారు. వారి భౌతిక కాయము మద్రాసులోని షెహనాయ్‌నగర్‌లోని శ్రీ సాయిబాబా ధ్యాన మందిరములోనే సమాధి చేయబడినది.

82 సంవత్సరములు జీవించిన వీరు, 42 సంవత్సరముల కాలము శ్రీ సాయిబాబా సేవలో తరించి, సాయి తత్వమును ప్రచారము చేసి, సాయి ఊదీ ద్వారా ఎందరికో మేలు చేసి, నిస్వార్థ సాయి సేవకునిగా ధన్యులైనారు శ్రీ కేశవయ్యగారు.

(ఆగష్టు 9వ తేదీ శ్రీ స్వామి కేశవయ్య గారి ఆరాధనోత్సవముగా సందర్భముగా సమర్పణ)

సౌజన్యం : **శ్రీ స్వామి కేశవయ్య జీవిత చరిత్ర**

సేకరణ : **'విష్ణుప్రియ'**

# అవధూత శ్రీ చీరాల స్వామి

పేరు ఏమిటో తెలియదు. భారీ శరీరం, నిండైన విగ్రహం, గడ్డం, కండ్లలో పుసులు, బోధకాలు, చీరాల పురవీధులలో సంచరించే ఈ స్వామిని, చీరాల స్వామి అని, సువాసనల స్వామి అని పిలిచేవారు జనం. ఆయన ఎవరో ఆయనకే ఎఱుక. శ్రీ వారణాసి సాంబశివరావు గారు ఈ స్వామిని విజయవాడలో చూశానని, అప్పటికి బోధకాలు లేదని చెప్తుండేవారు. వారు చీరాల వచ్చి చేరి ఆ పట్టణాన్ని పావనం చేశారు. పూజ్యశ్రీ ఆచార్య భరద్వాజ మాష్టరు గారిని "ఎఱ్ఱిస్వామి" అని పిలిచేవారు. సన్యసించాలనుకున్న ఆచార్యులవారికి చీరె ప్రసాదంగా యిచ్చారు. శ్రీ స్వామి వారి సర్వజ్ఞతకు పరీక్ష పెట్టిన ఆచార్యుల వారికి నిదర్శనమిచ్చి, సిగరెట్టు ప్రసాదంగా కాల్పించారు. అదే విధముగా ఆచార్యులవారు సిగరెట్లు కాల్చారు. మహాభక్తుడు శ్రీరామవధూత రంగన్నబాబు గారు, చీరాలస్వామిని చీరాలలో వుండగా చూసారు. చీరాలస్వామి ఖండయోగాన్ని చేసేవారని చెప్పేవారు. ఒకసారి బాబుగారు శ్రీ స్వామిని మనదేవూరు అని అడిగారు. "మనందరిది ఒకటేవూరయ్యా" అన్నారు స్వామి.



అవధూత శ్రీ చీరాల స్వామివారితో శ్రీ భరద్వాజ మాస్టర్

ఒకసారి స్వామి శ్రీధరరావు గారి పంచలో పడుకునివున్నారు. గడ్డానికి మెతుకులు అతుక్కొని వున్నవి. ఇంతలో ఒక నల్ల కుక్క వచ్చి స్వామి గడ్డం మీద మెతుకులు నాకుతున్నది. స్వామి ఆ కుక్కను కూడా, తిను స్వామి! తిను అని అంటున్నారు. "శునిచైవ కృపాకేత పండితాః సమదర్శినః" అన్న గీతా వాక్యమునకు అర్థం ఇదే !

చీరాల వర్తకులు ఊటుకూరి రామయ్య గారు ఇలా చెపుతున్నారు. ఒకసారి కారులో వస్తుంటే కారంచేడు వద్ద స్వామి కనిపించారు. రండి స్వామీ! కారెక్కండి చీరాల పోదాం అన్నాను. స్వామి ఒప్పుకోలేదు. మా డ్రైవరు ''ఆ బికారిని ఎలా ఎక్కించుకుంటాం" అని అన్నాడు. "స్వామిని అలా అనకూడదు" అని నేను అన్నాను. అయినా స్వామిని ఎక్కించుకోకుండానే మేము కారులో మా యింటికి వచ్చేసరికి, స్వామి మా యింటి అరుగుమీద కూర్చుని వున్నారు. ఆ దృశ్యం చూచిన డ్రైవరు అవాక్కయిపోయాడు.

ఆర్. రామచంద్రమూర్తి, రాజమండ్రి ఇలా తెలిపారు : ఒకసారి స్వామి దర్శనానికి వచ్చాం. ఒకచోట డొంకలో స్వామి తల, మొండెము, చేతులు అన్ని తెగి పడివున్నాయి. స్వామిని ఎవరో హత్య చేసారని చెబుదామని పోలీస్ స్టేషన్ వద్దకు వెళ్ళాం. స్టేషన్ బయట అరుగు మీద కూర్చొని స్వామి కనిపించారు. ఆశ్చర్యం ఇందాకటిది నిజమా ! ఇది నిజమా ! ఏమీ అర్థం కాలేదు. శ్రీ శిరిడీసాయి ఖండయోగము చేసేవారంటారు, అంటే ఇదేనేమో.

శ్రీ నరసింహరావు ఇలా అన్నారు. "స్వామి ఎక్కడ పడితే అక్కడ పడుకునేవారు. మురుగు గుంటలు, చెత్త కుండీలు, పాత బట్ట వసారాలు. నేను అడుగుదగ్గరగా వుండి నమస్కరించుకునేవాణ్ణి. అసలు దుర్వాసన అనేది లేదు, సువాసనలు వస్తుంటాయి వారి శరీరం నుంచి! వర్షం జోరుగా కురుస్తున్నా సరే కాలు మీద కాలు వేసుకొని వూపుకుంటూ అలాగే శేషసాయి భంగిమలో పడుకునేవారు స్వామి"

శ్రీస్వామి వారు చిన్న పిల్లలను ఏమి అననిచ్చేవారు కాదు. వారి వద్దనున్న చిల్లర డబ్బులు పిల్లలు తీసుకొని పోతూవుంటే ఎవరైనా అరిస్తే "వారిని ఏమీ అనవద్దయ్యా'' అనేవారు. చంద్రం, మేరీ అనే భక్తులతో తమ పూర్వ సమాధి, అంటే ఇంకొక సమాధి కడప జిల్లాలో వుండేదని అనేవారు.

శ్రీస్వామి ఇప్పటికీ నిత్యసత్యులే అనే అనుభవాలు కోకొల్లలు. సాయి స్వరూపులయిన అవధూతలను తాను దర్శించి నిగ్గుతేల్చుకొని ఆంధ్రావనికి అవధూతలను పరిచయము చేసిన ఆచార్య శ్రీఎక్కిరాల భరద్వాజగారిచే విరచితమైన "నేను దర్శించిన మహాత్ములు – అవధూత శ్రీ చీరాలస్వామి చరిత్ర" పారాయణ చేసి స్వామివారి నిజతత్వాన్ని అవగతము చేసుకుని, తరిద్దాము.

పూజ్యశ్రీ ఆచార్యులవారిని గృహస్థాశ్రమం స్వీకరించమని నర్మగర్భంగా ఆదేశించారు శ్రీస్వామి. అందుచేతనే ఆచార్యుల వారు మనందరికి లభించారు.

(సెప్టెంబరు 3వతేది గురువారం అవధూత శ్రీ చీరాలస్వామి ఆరాధనోత్సవము సందర్భముగా ప్రత్యేక వ్యాసం)

గమనిక : విజయవాడ – మద్రాసు మార్గంలోని చీరాల స్టేషన్‌లో దిగి, కారంచేడు గేటు వద్ద నున్న (ఫైర్ స్టేషను) ప్రక్కరోడ్డులో స్వామివారి సమాధి మందిరము కలదు.

విజయవాడ, గుంటూరు, ఒంగోలు, తెనాలి నుండి చీరాలకు ఆర్.టి.సి. బస్సు సౌకర్యం కలదు.

రచన : **శ్రీ కె.వి. రంగారావు, ఒంగోలు**

# ఖేడ్‌గావ్ భేట్ శ్రీ నారాయణ మహరాజ్

మహారాష్ట్రములోని పూనా సమీపములోని ఖేడ్‌గావ్ భేట్‌లో శ్రీ దత్తాత్రేయ స్వరూపునిగా, సద్గురువుగా ప్రఖ్యాతి గాంచినవారు శ్రీ నారాయణమహరాజ్. వీరు భగల్‌కోట్‌లో మే 20 – 1885న జన్మించారు. వీరి ఐదవ సంవత్సరములో తండ్రి భీమారావ్ స్వర్గస్తులయ్యాక సర్గుందలో అమ్మమ్మ గారింట పెరిగారు. బాల్యంలో వీరు పాఠశాలకు వెళ్ళేబదులు వేంకటేశ్వరస్వామి ఆలయానికి వెళ్ళి భగవత్ ప్రార్థనలో మైమరచేవారు. వీరికి 7వ సం॥లోనే పూర్ణ వైరాగ్యమబ్బింది. వీరి 9వ ఏట సంపన్నమైన ఒక కుటుంబానికి తనను దత్తతనివ్వనున్నారని తెలిసి యిల్లువిడిచి శాశ్వతంగా వెళ్ళిపోయారు. తరువాత 7 సం॥లు పాదచారియై విస్తారంగా పర్యటించారు. ఒకనాడు దత్తాత్రేయస్వామి వీరికి స్వప్న దర్శనమిచ్చి గాణ్గాపురానికి రావలసినదిగా ఆహ్వానించారు. వెంటనే వీరు గాణ్గాపురం చేరి అక్కడ మఠం దగ్గర కొంతకాలం దైవస్మరణలో గడిపి, తరువాత సమీపంలోని భీమా అమరజానది సంగమానికిచేరి ఒక వేపచెట్టు క్రింద నిరంతర భగవన్నామస్మరణలో దీర్ఘకాలం గడిపారు. ఒకనాడు ఒక మఠంలోని సాధువొకరు నారాయణ మహరాజ్‌ను పిలిచి నాటి భిక్షనక్కడకు తీసుకురమ్మనీ, యిరువురూ కలసి భోంచేయ వచ్చనీ చెప్పారు. తీరా భిక్షతో మఠం చేరేసరికి అక్కడాసాధువు కనిపించలేదు. నారాయణ మహరాజ్ దివ్యమైన ఆ అతిథి వచ్చేవరకు తానుభుజించరాదని నిశ్చయించుకున్నారు. మూడురోజులు అలానే అన్నపానీయాలు లేకుండా భగవధ్యానంలో నిరీక్షించారు. నాలుగవ రోజున ఆయన నదిలో స్నానంచేస్తూ ఉండగా ఆవల ఒడ్డున ఆసాధువు కనిపించారు. వెంటనే భిక్షతీసుకొని నదిదాటి వారిని సమీపించి యిరువురుకలసి భోంచేశారు. ఆ సాధువు తమ ఉచ్ఛిష్టాన్ని మహరాజ్ నోట్లో ఉంచి హస్తమస్తక సంయోగం చేసి మంత్రముపదేశించారు. "నీవు బృహత్తరమైన లోకకల్యాణ కార్యం నిర్వహించాలి కనుక నీ స్థలాన్ని అన్వేషించుకో నీవక్కడ స్థిరంగావుంటే అవసరమైనవన్నీ అవే సమకూరుతాయి. అవసరమైనదంతా నేను చేస్తాను. నన్ను తలచినవెంటనే నీ చెంతనుంటాను. నీ హృదయమే నా నిజమైన నివాసము" అన్నారు.



తన స్థలమేదో ఆ స్థలాన్ని అన్వేషించడానికి మొదట పూణేకు బయలుదేరారు. దారిలో ఖేడ్‌గాం సమీపంలోని భేట్ (అంటే ద్వీపం) అనే ప్రదేశం ఆయన దృష్టిని ఆకర్షించింది. వర్షాకాలంలో అక్కడి నది పెల్లుబికినప్పుడు అది ఒక ద్వీపంగా ఏర్పడుతుంది. ఒక రైతు కుటుంబానికి చెందిన ఆ ప్రదేశంలో ఒక కుటీరం నిర్మించుకుని అక్కడే వుండిపోయారు. భక్తులు తండోప తండాలుగా ఈ సద్గురు దర్శనానికి వెళ్ళసాగారు. ఎందరో వారి దర్శనం చేతనే అనిర్వచనీయమైన ఆనందాన్ననుభవించారు. సంపూర్ణంగా భగవంతునికి శరణాగతి చెందటం, భగవంతుడిని నిరంతరం సేవించడం వలన భక్తులకు సర్వమూ సిద్ధించగలదని వీరు నొక్కి చెప్పేవారు. సనాతనమైన యజ్ఞవిధానాన్ని వీరెంతగానో ఉద్ధరించారు. మొదట వీరు చక్కటి దత్తమందిరాన్ని నిర్మించారు. పూజా ప్రదక్షిణాదులు ఎంత భావయుక్తంగా చేస్తే అంతటి చక్కటి ఫలితాన్నిస్తాయని వారు చెప్పేవారు. వీరికి సత్యనారాయణస్వామి పూజంటే ప్రీతి. 1935లో 1008 సత్యనారాయణస్వామి పూజలు పెద్ద యెత్తున జరిపించారు.

వారు పూజచేస్తుంటే చూచేవారందరికీ పూజ అనేది యాంత్రికమైన క్రియకాదనీ, దానినెంతో భావపూర్వకంగా చేయవచ్చనీ తెలిసేది. ఒకప్పుడు వీరు దేశమంతా పర్యటించి పుణ్యతీర్థాలను తమ పాదస్పర్శతో పునీతం చేసారు. వారితోకూడా సుమారు 5000 మంది పరివారం ఉండేది. ఈయాత్రలో వివిధ సాంప్రదాయాలకు చెందిన సిద్ధ పురుషులనెందరినో వీరు సందర్శించారు. వీరు దర్శించిన మహనీయులలో శ్రీసాయిబాబా, శ్రీరమణమహర్షి కూడా ఉన్నారు. వీరి శిష్యులలో కొందరు సద్గురువులుగా వికసించారు. శ్రీ ఉపాసనీబాబా గారికి వీరి ప్రసాదం లభించింది. ఎందరో యోగులు, సాధువులు ఖేడ్‌గావ్ సందర్శించి వీరి ఆశీస్సులు పొంది కృతార్థులయ్యారు. సుమారు మూడువేలమంది భక్తులు వీరి సన్నిధిలో స్థిరనివాసమేర్పరచుకొని వుండేవారు. నిత్యమూ కొన్ని వందలమంది బైట ప్రదేశముల నుంచి వచ్చి దర్శించుకొని వెళ్ళేవారు. 1945 సంవత్సరమునకు స్వామికి 60 సంవత్సరములు పూర్తయినాయి. వారి దేహం శుష్కించింది. చిన్నగా జ్వరం ఆరంభమైంది. భక్తులు వారిని గాలి మార్పుకోసం ఉదకమండలం చేర్చారుగాని ప్రయోజనం కన్పించలేదు.

మైసూరు మహరాజ్‌గారి ప్రార్థన మేరకు వారు బెంగుళూరులోని రాజభవనంలో నివసించనారంభించారు. 3000 మంది బ్రాహ్మణుల సహాయంతో లోకహితంకోసం భారీ యెత్తున రుద్రాభిషేకాలు జరిగాయి. ఒక రోజున పట్నం వాస్తవ్యులందరినీ ఆహ్వానించి స్వామి ప్రసాదం అందచేశారు. భక్తులకు ప్రసాదం పంచుతుండగా బ్రాహ్మణుల అనుమతితో శ్రీ మహరాజ్ విశ్రమించారు. సన్నిహితులైన శిష్యులందరినీ ప్రసాదంకోసం పంపించి ఒక్కరిని మాత్రం ఉండనిచ్చారు. అన్న సంతర్పణ ప్రారంభమైందని వార్త తెలిశాక స్వామి ప్రశాంతంగా కుర్చీలో కూర్చొని మహాసమాధి చెందారు. నాడు సెప్టెంబరు 3, 1945. బ్రిటీష్ సేనలు జపాన్‌లో దిగాయనే వార్త వినగానే "యుద్ధం సమాప్తమైంది నా కార్యం నెరవేరింది" అని నాటి ఉదయమే మహరాజ్ తన భౌతిక దేహం వీడేరు.

(సెప్టెంబరు 3వ తేదీ శ్రీ నారాయణ మహరాజ్‌గారి ఆరాధనోత్సవము సందర్భముగా ప్రత్యేకవ్యాసం)

సేకరణ : **అంగీరస**

# అవధూత శ్రీ వెంకయ్యస్వామి బోధామృతం

“బ్రేవ్‌మని త్రేపే వారికి కాదయ్యా, ఆకలై కొంగుపట్టేవారికి అన్నం పెట్టాలయ్యా” అని సెలవిచ్చారు. ఆ మాటలను ఆచరణ ద్వారా బోధించారు అవధూత శ్రీ వెంకయ్యస్వామి. వర్షాలులేక పశువులకు నీళ్ళు లేక ఎండుటాకులు, చింపిరి కాగితాలు మేసే పశువులను చూచి వర్షం కురిసేంతవరకు అన్నపానీయాలు మాని నాలుగైదు రోజులు దీక్షచేసి వర్షం కురిపించాకనే గంజి త్రాగిన కరుణామయుడు శ్రీ వెంకయ్యస్వామి. సర్వజీవులను తన ఆత్మగానే ప్రేమించే మహనీయమూర్తి స్వామి. ఇతర జీవుల ఆకలి తీర్చేందుకు అవసరమైతే తానే అన్న పానీయాలు మానుకున్నా ఫరవాలేదు. ఆశ, పిసినిగొట్టుతనం మాని మనకున్నంతలో ధారాళంగా ఆకలై కొంగుబట్టే అభాగ్యుల కివ్వగల్గితే చాలు. అందుకే చివటం అమ్మ “ప్రొద్దుకూకుతుంది చేయిచావండ్రా” అని సెలవిచ్చారు. శ్రీ స్వామివారిలాగా మనం తినగల్గినంత అన్నం భూతబలికి ప్రతినిత్యం సమర్పించేందుకు మన మనసొప్పుకోదు. పోనీ సాటి జీవుల సమిష్టి కృషి ఫలితంగానే మనకీ ఆహారం పండి వచ్చిందనే కృతజ్ఞతాభావంతో వీలైనంత వరకు దండిగా భూతబలి సమర్పించాకనే ఆహారం స్వీకరించే అలవాటైనా నేర్చుకోమని శ్రీ స్వామివారి ఆచరణ మనలను హెచ్చరిస్తుంది.



“మాకేదైనా బోధించండి స్వామీ అంటే చూచి నేర్చుకోమన్నారు” శ్రీసాయిబాబా. శ్రీ స్వామివారి జీవిత విధానాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తే కొన్ని అద్భుత విషయాలు బయటపడతాయి. స్వామివారితో సన్నిహిత సంబంధంగల అనేకమందిని నేను విచారించిన మీదట నిగ్గుతేలిన విషయం వారు ఏనాడు కూడా ఎవ్వరిని పొగడిగాని విమర్శించిగాని ఎరుగరు, ఫలానా వ్యక్తి మంచివాడనిగాని లేక చెడ్డవాడని గాని ఒక్క సారయినా ఒక్కమాట అని ఎరుగరు.

“నాభినందతి సద్వేష్టి” అన్నగీతావాక్యానికి శ్రీస్వామివారి ఆచరణే భాష్యము. ఈ ఒక్క విషయం మనము ఆచరించినా శ్రీ స్వామివారి కృపకు పాత్రులమై తరించగలము. పరోక్షంగా ఇతరులను విమర్శించినపుడు మన పుణ్యం వాళ్ళకిచ్చి వాళ్ళ పాపం మనం తీసుకుంటామట. ఆ విధంగా విమర్శించడం పంది మలభక్షణ చేయడంకంటే హీనమని శ్రీసాయినాధుడు సెలవిచ్చారు. కనుక శ్రీ స్వామి వారిని చూచి మనమూ ఒక్క విషయం ఆచరించినా తప్పక తరించగలము. మన సాధనంతా ఈ విమర్శల వలన గజస్నానం వలె వ్యర్థమౌతుందని శాస్త్రం. కనుకనే సాధకులకు వాక్ నియమము చెప్పబడింది.

ఒకరోజు దక్షాది రమణయ్య, పోలు మస్తానయ్యను “ఓరె మస్తానా!” అని పిలచి అతని మనసు బాధపెట్టినందుకుగాను దక్షాది రమణయ్యకు మూడు వందల పాపం లెక్క వ్రాయబడినదని శ్రీ స్వామివారు సెలవిచ్చియున్నారు. కనుక వాక్కు విషయములో మనమెంత జాగ్రత్తగా నడుచుకోవాలో ఆలోచించుకోవాలి అందునా తమ జీవితాలను సాధన కంకితం చేసిన వారింకెంత జాగ్రత్తగా ఉండాలో యోచించుకోవాలి.

మనం స్వల్పమైనవని భావించే పొరపాట్లు నిజానికి చిన్నవేకాదు. గడ్డి పోచలు ఎంత బలహీనంగా కనిపించినా అవన్నీ త్రాడుగా పేన బడినపుడు మదుపుటేనుగును గూడా బంధించగలవు. అలానే కర్మ బంధాన్ని కల్గిస్తుంది. “సాటివారిని నిందించడం పంది మలభక్షణం లాంటిదని అలాంటి పని వలన శిరిడీవంటి మహాపుణ్యక్షేత్ర సందర్శన ఫలితం కూడా వ్యర్ధమౌతుందని” శెలవిచ్చారు శ్రీసాయిబాబా. “బుద్ధిలేనివాడా” అని సాటివారిని అనినాగూడా నరకానికి పోవలసి వస్తుందని క్రీస్తు కూడా చెప్పారు. దీనినే వాక్కును నియమించుట లేక సరళమైన వాక్కును కల్గియుండుట అని ఋషులు అన్నారు. శ్రీసాయి సమకాలీకుడు మహనీయుడు అయిన శ్రీ తాజుద్దీన్‌బాబా ఇలా అన్నారు. “కాబాను తగులబెట్టితే తగుల బెట్టేవు. ఖురాను తగులబెట్టినా పెట్టేవు, మద్యం త్రాగితే త్రాగేవు, విగ్రహారాధన జరిగే మందిరంలో నివసించినా ఫరవాలేదేమోగాని మనిషి హృదయాన్ని మాత్రమెన్నడూ గాయపరచకు. కారణం భగవంతుని నిలయమైన ఏడవ స్వర్గం మానవ హృదయంలో దాగియుంటుంది.


శ్రీ వెంకయ్యస్వామివారు చిన్న చిన్న పొడి మాటలతో ఎంతో గొప్పవిలువైన జీవితావసర సత్యాలను బోధించారు! నిత్యజీవితంలో అట్టి ఆచరణ లేకుండా మనం చేసేపూజ, జపము, ధ్యానము ఫలవంతాలుగావని భగవద్గీత చెబుతుంది. ఇలాంటి దుష్ట సంస్కారాల నుండి బయటపడాలంటే హృదయ పూర్వకమైన కన్నీటితో గూడిన ప్రార్ధనే మార్గమని శ్రీ రామకృష్ణ పరమహంసగారు తెలిపారు.

మన కంటబడ్డ ప్రతి విషయాన్నీ మన అజ్ఞానయుతమైన అల్పబుద్ధితో విమర్శించడమెంత గొప్పదోషమో స్వామివారు పదే పదే తన సేవకులకు బోధించేవారు. అది మనందరికీ చక్కని బోధే.


అంతటి మహనీయుని దర్శన భాగ్యమే దుర్లభం. కానీ మన పాపకర్మల ఫలితమే మన కన్నులకు చీకట్లు కమ్మించి శ్రీ స్వామివారి నిజస్థితిని గుర్తించలేకుండా చేస్తుంది. వారి స్థితిని గుర్తించి మేలుపొందకున్నా నష్టంలేదు కానీ చూచిన దాన్నంతా విమర్శించే ఒక చిన్న దుర్గుణం ఎంతటి పాపభారాన్ని తెచ్చి పెడుతుందోకదా.

(ఆగష్టు 24వ తేదీ సోమవారము అవధూత శ్రీ వెంకయ్యస్వామివారి ఆరాధనోత్సవము సందర్భముగా సమర్పణ)

రచన : **శ్రీ పెసల సుబ్బరామయ్య**, గొలగమూడి



# పుస్తక పరిచయం




**పెన్నిధి :** దండకారణ్య ప్రాంతాన్ని తన పాదస్పర్శతో పునీతం చేసి, లక్షలాది మంది గిరిజనుల హృదయాలలో శ్రీరాముడిగా నిలచి, ప్రత్యేకించి చింతపల్లి అడవులలో అనేక గిరిజన గ్రామాలలో రామ మందిరాలకు కారకులై వారి పాలిట దైవముగా నిలవటమే కాకుండా, లక్షలాది మందికి నిర్దుష్టమైన శ్రీసాయిమార్గాన్ని అందించిన పూజ్య ఆచార్య శ్రీ ఎక్కిరాల భరద్వాజగారు గృహస్తుగా మనమధ్య నిలవటానికి కారణభూతులై "పాకలపాటి గురువు"గారిగా ప్రసిద్ధికెక్కిన దామరాజు శ్రీవెంకటరామయోగీంద్రుల భక్తుల అనుభవాల మకరందమాల 'పెన్నిధి'. శ్రీ బాబుగారి సంక్షిప్త చరిత్రతో పాటు, శ్రీ బాబుగారు సంచరించిన ఆశ్రమాల వివరాలతో పాటు, వివిధ దశలలోని శ్రీ పాకలపాటి గురువుగారి చిత్ర పటములతో భక్తజనులకు శ్రీ పాకలపాటి గురుదేవుల ఆశ్రమము, నర్సీపట్నం వారు సమర్పించిన గ్రంథము 'పెన్నిధి'.

1/8 డమ్మీసైజు, పేజీలు 232, వెల : 100 రూపాయలు

ప్రతులకు : శ్రీ వై.వి. రమణమాస్టారు, ఉత్తరవాహిని, బలిఘట్టం, నర్సీపట్నం – 531 116, విశాఖపట్నం జిల్లా.

సెల్ నెం. : 9849431758





**మై సిగ్నేచర్ :** "నా సంతకము నాకు ఒక అక్షర విజయం అన్నది నా బలమైన నినాదం" అని భావిస్తూ, విశ్రాంతి కార్య నిర్వాహక ఇంజనీరు (ఆంధ్రప్రదేశ్) శ్రీ చెన్నాప్రగడ నరసింహరావు గారు కలం నుండి జాలువారిన జీవిత పాఠాల మాలిక 'మైసిగ్నేచర్'. తన బాల్యం , విద్యార్థి దశలో తనకు ఎదురైన జీవిత అనుభవాలను నేటి యువతకు ఆదర్శంగా ఉండేలా అందించటములో రచయిత కృతకృత్యులయినారు. బంగారు భవిత కోరుకునే యువతకు ఇది ఒక దిక్సూచి లాంటిది.

వెల : 120 రూపాయలు

ప్రతులకు : శ్రీ చెన్నాప్రగడ నరసింహరావు, ఇంటి నెం. 23–15, ఫ్లాట్ నెం. : 3/302, హేబిటాట్ వేమూరి అపార్టుమెంట్, రామకృష్ణా పురం, సికింద్రాబాదు – 500 056

ఫోన్ : 040 40273366, సెల్ : 9676653761




**మాస్టారుగారి మాట :** పూజ్య ఆచార్య శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టారిగారి హృదయాంతరాళంలో వెలువడిన భక్తిరస భావాల మాలిక "మాస్టారుగారి మాట". ఉదయ ప్రార్థనతో పాటు ప్రాతఃస్మరణకు అవసరమైన విషయాలు చక్కగా పొందుపరచిన హృదయగీత ఈ పుస్తకము.

వెల : శ్రద్ధ, సబూరి

ప్రతులకు : ఆచార్య భరద్వాజ సేవాసంస్థ, ఇంటినెం. : 9–2–112, పార్కువీధి, స్టార్ జెరాక్స్ ఎదురుగా

సూళ్ళూరుపేట : 524 121, నెల్లూరుజిల్లా సెల్ నెంబర్లు : 9490849206, 8712237988




**శ్రీ దత్త దర్శిని :** శ్రీ దత్తాత్రేయునితో పాటుగా కలియుగములో దత్తావతారులైన శ్రీపాద శ్రీవల్లభులు, శ్రీ నృసింహసరస్వతి, శ్రీ మాణిక్యప్రభువు, శ్రీ అక్కల్‌కోట స్వామి, శ్రీ శిరిడీసాయిబాబా వారల అష్టోత్తర సహిత వివిధ స్తోత్రముల భాండము ఈ చిన్ని స్తోత్రము.

వెల : 12 రూపాయలు

ప్రతులకు : శ్రీ దత్త భరద్వాజ సత్సంగమందిరం, భవానీపురం, విజయవాడ – 520 012

సెల్ నెంబర్లు. : 9291903896, 9490333095

ఈ సంచిక నుండి "పుస్తక పరిచయము" అనే నూతన శీర్షిక ప్రారంభించటమైనది. ఆ శీర్షికద్వారా తమ గ్రంథములను పరిచయము చేయదలచిన వారు పరిశీలన నిమిత్తము రెండు ప్రతులను పంపవలెను. ఆధ్యాత్మిక గ్రంథములకు ప్రాధాన్యత ఇవ్వబడును. అంతేకాదు, ఈ శీర్షికలలో మీరు భాగస్వాములు కావచ్చు. మీకు తెలిసిన పుస్తకం పఠనం ద్వారా, జీవన విధానానికి, ఏరూపంలో నైనా సహకరిస్తుందని భావించినచో, ఆగ్రంథాన్ని మీరే సమీక్షించి మాకు పంపగలరు, అవకాశాన్ని అనుసరించి వాటిని ప్రచురించగలము. గ్రంథముఖ చిత్రము, రచయిత, లభించుచోటు మొదలైన పూర్తి వివరములు పంపటం మరువవద్దు. అన్ని యజ్ఞాలలో ఆధ్యాత్మిక యజ్ఞము (చదవటం, చదివించటం, పరిణితి చెందటం) జన్మసాఫల్యం చెందిస్తుంది. ఆధ్యాత్మిక గ్రంథాలకి ప్రథమ ప్రాధాన్యత.

ప్రతులను పంపుటకు చిరునామా :

**శ్రీ భరద్వాజ పబ్లికేషన్స్, C/o. శ్రీ శిరిడీసాయి సేవాట్రస్టు**

ఫ్లాట్ నెం.: 13, పవర్‌సిటీ, గౌతులచ్చన్న నగర్ దగ్గర,

పరవాడ మండలం, విశాఖపట్నం 531 021

వాట్సప్ నెం. : 9849645224

# శ్రీ అనంతపద్మనాభ వ్రతం

భాద్రపద శుక్ల చతుర్దశి అనంతుని పూజకు అతిశ్రేష్ఠమైన పర్వదినంగా పరిగణించబడుతోంది. ఇందువల్లనే ఆరోజును అనంత పద్మనాభ చతుర్దశి అని పిలుస్తున్నారు. శ్రీమహావిష్ణువుకు ఉన్న అనేక నామాలలో ఈ అనంతనామం ఒకటి. ఈ పదానికి విశ్వమంతా నిండినవాడని, ఆది, అంతములు లేని మహారూపుడన్న అర్థాలున్నాయి. ఈ అనంత ప్రస్తావన నేటిది కాదు. దీనిని గురించి హేమాంతర ప్రాయశ్చిత్త కాండ, భవిష్యోత్తర పురాణాలలో విపులమైన వర్ణనలు కనిపిస్తాయి. ఇది ప్రధానంగా కామ్య వ్రతం. అంటే మనం కోరుకున్న కోరికలు ఈ వ్రతాన్ని చేయడం ద్వారా సిద్ధింపజేసుకోవచ్చు. ఈ వ్రతానికి సంబంధించిన కథ శ్రీ సిద్ధ నామధారక సంవాదాత్మకమైన శ్రీ గురుచరిత్రలో అంతర్భాగముగా 43వ అధ్యాయములో ప్రస్తావించబడి ఉంది. కలియుగములో రెండవ దత్తావతారమై, శ్రీ గురుడిగా ప్రసిద్ధికెక్కిన శ్రీ నృసింహ సరస్వతిస్వామి తన శిష్యుడైన సాయందేవుడికి సర్వ అభీష్టాలు నెరవేరటానికి కౌండిన్యుడు అనే ఋషి ఆచరించిన, అనాది సిద్ధమైన అనంతవ్రత మహత్యము గురించి తెలియజేయటము జరిగింది.



పూర్వం జూదంలో ఓడిపోయిన ధర్మరాజు తన సోదరులతో పాటు అరణ్యవాసం చేస్తూ అష్టకష్టాలు పడసాగారు. అప్పుడు శ్రీకృష్ణుని చూసిన ధర్మరాజు, "జగద్రక్షకా! మేము ఈ కష్టాలనుండి బయటపడే మార్గమేదైనా ఉంటే సెలవీయండి"అని అడిగాడు. అప్పుడు శ్రీకృష్ణుడు, "ధర్మరాజా! సమస్త జనుల పాపాలను తొలగించి, కష్టాల నుండి కడతేర్చి, సమస్త సంపదలను కలిగించే వ్రతమొకటి ఉంది. అదే అనంత వ్రతం. ఆ వ్రతాన్ని భాద్రపద శుక్ల చతుర్ధశి నాడు చేయాలి. ఈ వ్రతాన్ని చేస్తేచాలు. అన్ని రకాలైన కష్టాల నుంచి బయటపడవచ్చు" అని చెప్పాడు. అందుకు ధర్మరాజు ఈ అనంతుడు ఎవరు? బ్రహ్మనా? తక్షుడా? శేషుడా? పరమాత్మయా? అని అడిగిన వెంటనే శ్రీకృష్ణుడు, "అనంతుడు అంటే ఎవరో కాదు నేనే. కాలమే అనంతుడు. అనంతుడనే నామముతో భూభారాన్ని తగ్గించడానికి వసుదేవుని ఇంట జన్మించాను. నన్ను గృహస్థునిగా, హరిహరబ్రహ్మాదులుగా, సర్వవ్యాపకుడైన పరమేశ్వర స్వరూపునిగా, సృష్టి, స్థితి, లయ కారకునిగా, అనంత పద్మనాభునిగా మత్స్య, కూర్మావతారునిగా గ్రహించు. నా హృదయ భాగంలో పధ్నాలుగు ఇంద్రులు, అష్టవసువులు, ఏకాదశ రుద్రులు, ద్వాదశాదిత్యులు, సప్తర్షులు, భూర్భువల్లోకాదులు సమస్తములు నా స్వరూపమే" అని చెప్పి, ఆ వ్రత విధానాన్ని గురించిన కథను చెప్పాడు.

పూర్వం త్రేతాయుగములో వశిష్ట గోత్రానికి చెందిన సుమంతుడనే బ్రాహ్మణుడుండేవాడు. ఆయన భార్య దీక్షాదేవి. ఈ దంపతులకు సుశీల అనే కూతురుంది. కొన్ని రోజులకు దీక్షాదేవి చనిపోయింది. అప్పుడు సుమంతుడు తన కర్మానుష్టానానికి ఆటంకం లేకుండుట కొరకు కర్కశ అనే కన్యను పెళ్ళి చేసుకున్నాడు. కర్కశ అత్యంత కఠినాత్మురాలు.

మొదటి భార్య కూతురైన సుశీల దైవభక్తి పరాయణురాలై జీవించసాగింది. దేశాటన చేసుకోవాలన్న కోరిక కలిగి కౌండిన్యుడనే పండితుడు దేశ సంచారం చేస్తూ సుమంతుని ఇంటికి వచ్చాడు. వేదశాస్త్ర పారంగతుడైన కౌండిన్యుని పూజించిన సుమంతుడు తన కూతురునిచ్చి పెళ్ళి చేశాడు. అల్లునికి ఏదైనా ఇవ్వాలని తన భార్య కర్కశను అడుగగా, ఆమె ఏమీ లేదని, పొమ్మని చెప్పింది. విచారగ్రస్తుడైన సుమంతుడు దారి బత్తెమునకు గోధుమ పిండిని ఇచ్చి అల్లునితో కూతురును కాపరానికి పంపించాడు. మరుసటి రోజు మధ్యాహ్నం ఒక యేటివద్ద ఆగిన కౌండిన్యుడు స్నానసంధ్యాదులు కావించుకున్నాడు. అక్కడ కొందరు స్త్రీలు ఎర్రనిచీరలు కట్టుకొని కలశాలు పెట్టి పూజచేస్తుంటే సుశీలాదేవి విచారించగా ఈరోజు అనంత పద్మనాభ చతుర్దశి (భాద్రపద శుద్ధ చతుర్దశి) కనుక తాము అనంత వ్రతం చేస్తున్నట్లు చెప్పారు ఆ ముత్తైదువులు. సుశీల వాళ్ళదగ్గర వ్రత విధానాన్ని అడిగి తెలుసుకుంది.

భాద్రపద శుక్ల చతుర్ధశినాడు స్నానం చేసి, పూజచేసే ప్రదేశాన్ని శుభ్రపరుచుకుని, ఎనిమిది దళములుగల తామర పుష్పాలవంటి మండలమును నిర్మించి, ఆ మండలం చుట్టూ పంచవర్ణాలతో, ముగ్గులతో అలంకరించి, వేదికకు దక్షిణ భాగంలో జలపూరిత కలశాన్ని ఉంచి, ఆ వేదికకు నడుమ దర్భతో పద్మనాభస్వామిని అమర్చి ఆవాహనం చేయాలి. అనంతరం షోడశోపచారపూజ చేసి ప్రదక్షిణం చేసి పధ్నాలుగు ముడులుగల తోరమును కుంకుమతో తడిపి, పద్మనాభస్వామి చెంతనుంచి పూజించి, గోధుమపిండితో 28 పూర్ణములు గానీ, బూరెలుగానీ నైవేద్యం పెట్టి తోరాన్ని చేతికి కట్టుకుని పధ్నాలుగు అతిరసాలను బ్రాహ్మణులకు వాయనమిచ్చి మిగిలినవానిని భుజించాలి. అనంతరం బ్రాహ్మణ సమారాధన చేసి అనంత పద్మనాభస్వామిని ధ్యానించాలి. ఇలా వ్రత పరిసమాప్తి జరుగుతుంది.

అనంతుని పూజలో 14 ముడులుగల తోరానికి విశేష ప్రాధాన్యముంది. ఈ పండుగయొక్క తిథి చతుర్దశి. అంటే 14వది. మానవ దేహంలో ఆయువు పట్టు స్థానాలు 14. ఈ పూజలో 14 రకాల పండ్లను, 14 రకాల పత్రాలను, 14 రకాల పిండివంటలను,

రెండు పధ్నాలుగుల అతి రసములను నైవేద్యముగా పెడతారు. ఈ వ్రతాన్ని 14 ఏళ్ళకు ఒకసారి ఉద్యాపన చెప్పుకుంటారు. ఈ వ్రతంలో వాడబడే తోరానికి వేదాంతపరంగా గొప్ప అర్ధముంది. ఈ తోరంలోని 14 ముడులు చతుర్ధశభువనాత్మకమైన విరాట్‌రూపం. ఇందులోని ఒక్కొక్కముడి ఒక్కొక్క దేవతకు సంకేతం. వారు వరుసగా 1. దిక్పతులు. 2. రవి. 3. వరుణుడు 4. అశ్వనీదేవతలు 5. అగ్ని 6. ఇంద్రుడు 7. ఉపేంద్రుడు (వామనుడు) 8. యముడు 9. బ్రహ్మ 10. చంద్రుడు 11. చతురాననుడు 12. జీవుడు 13. శివుడు 14. వాయువు అంటే 14 లోకాల సాక్షిగా 14 మంది దేవతల సాక్షిగా నేను ఈ వ్రతాన్ని ఆచరిస్తున్నానని సంకేతాత్మకంగా చెప్పడమే ఈ 14 ముడుల తోరం యొక్క గొప్పదనం.

వెంటనే ఆమె స్నానం చేసి ఆ స్త్రీల సాయంతో వ్రతాన్ని ఆచరించి, తోరము కట్టుకుని, తండ్రి తనకు ఇచ్చిన పిండిని బ్రాహ్మణునికి వాయనమిచ్చి తాను భుజించి సంతుష్టురాలై భర్తతో కూడి ప్రయాణం సాగించింది.

అనంతవ్రతాన్ని ఆచరించిన మహాత్యం వలన దారిలోని ఒక గ్రామస్థులు వారికి స్థిరనివాసం ఏర్పరచి, గ్రామములో ఉండిపొమ్మనారు. ఆ దంపతులిరువురు ఆనందంగా జీవించసాగారు. అనతికాలంలోనే అనంతుని కృపవలన, తన విద్వత్తితో అందరి మన్ననలు పొందుతూ, సకల సంపదలు పొంది సుఖవంతమైన జీవితాన్ని గడపసాగారు. ఇదిలా ఉండగా, ఒకరోజు కౌండిన్యుడు తన భార్య సుశీల కట్టుకున్న తోరాన్ని చూశాడు. ఎవరిని వశం చేసుకోడానికి ఆ తోరాన్ని కట్టుకున్నావని భార్యతో పరుషంగా మాట్లాడాడు. అప్పుడామె తను కట్టుకున్నది అనంతపద్మనాభుని తోరమని, ఆ స్వామి అనుగ్రహం వల్లనే తమకు సంపదలు కలిగాయని చెప్పినప్పటికీ వినని కౌండిన్యుడు, ఎవరీ అనంతుడు? అంటూ ఆ తోరాన్ని తెంచి అగ్నిలో విసిరేసాడు. సుశీల పరుగెత్తుకుంటూ వెళ్ళి, ఆ తోరాన్ని తీసి పాలలో తడపి ఉంచింది. ఫలితంగా కౌండిన్యుని ఐశ్వర్యమంతా హరించుకు పోయింది. గోవులన్నీ దొంగలపాలయ్యాయి. గృహం అగ్నికి ఆహుతి అయింది. అందరితో తగవులు మొదలయ్యాయి. కౌండిన్యునితో ఇతరులు మాట్లాడటం మానేశారు. ఏమీ తోచని కౌండిన్యుడు మహారణ్యంలో తిరుగసాగాడు. అప్పుడతనికి అనంతపద్మనాభ స్వామి వ్రతం గుర్తువచ్చింది. భగవానుని ఎలాగైనా దర్శించుకోవాలని అనుకుంటూ అక్కడ ఫలపుష్పాదులతో కూడిన మామిడి చెట్టును చూసి, ఆచెట్టుపై ఒక్క పక్షి కూడ వాలకపోవడాన్ని చూసి, ఆ చెట్టుతో అనంత పద్మనాభ స్వామిని చూసావా? అని అడిగాడు. అందుకు ఆ చెట్టు తను చూడలేదని చెప్పింది. మరికొంత దూరం వెళ్ళిన కౌండిన్యునికి మోకాళ్ళలోతు గడ్డిలో నిలబడి ఆకలికి మాడుతున్న ఆవును చూసి, అనంతపద్మనాభస్వామిని చూసావా? అని అడగ్గా, ఆ గోవు తను చూడలేదన్నది. మరికొంత దూరం వెళ్ళి కమలాలతో నిండిన కొలనులను చూసి అనంత పద్మనాభస్వామిని చూసావా? అని కౌండిన్యుడు అడిగాడు. అవి తాము చూడలేదని చెప్పాయి. మరికొంత దూరం వెళ్ళిన అతనికి ఒక గాడిద, ఏనుగు కనిపించాయి. వాటిని కూడ అనంతపద్మనాభ స్వామిని చూసావా? అని అడగ్గా అవి కూడ తాము చూడలేదన్నవి.

అది విన్న కౌండిన్యుడు దుఃఖంతో మూర్ఛపోయాడు. అప్పుడు స్వామి ఓ ముసలి బ్రాహ్మణుని రూపంలో కౌండిన్యుని దగ్గరకు వచ్చి తన ఆశ్రమానికి తీసుకెళ్ళి సపర్యలు చేసి తన నిజ రూపదర్శనాన్ని అనుగ్రహించాడు. స్వామిని పలువిధాలుగా స్తుతించిన కౌండిన్యుడు దారిలో తను చూసిన మామిడిచెట్టు మొదలైనవాటి వృత్తాంతాన్ని అడిగాడు. అప్పుడు భగవానుడు కౌండిన్యునితో, "విప్రోత్తమా! పూర్వం సకల విద్యలు నేర్చిన బ్రాహ్మణుడు ఒకడు తను చదువుకున్నానన్న గర్వంతో ఎవరికీ విద్య చెప్పకపోవడంతో అతడు ఈ జన్మలో ఎవరికీ ఉపయోగపడని చెట్టుగా అడవిలో జన్మించాడు. ఇక ఆ గోవు పూర్వజన్మలో గొప్ప ధనవంతుడు. ఎవరికీ అన్నదానం చేయనందున ఈ జన్మలో ఆకలితో అలమటించే దుస్థితి కలిగింది. మరొక రాజు ఎలాంటి దానాలు చేయనందున వృషభంగా పుట్టాడు. ఆ కొలనులో ఒకటి ధర్మం, మరొకటి అధర్మం. నిత్యం ఇతరులను దూషించిన మానవుడు ఈ జన్మలో గాడిదగా పుట్టాడు. ఇంకొకడు తమ పెద్దలు చేసిన దానాన్ని తిరిగి అమ్ముకున్నందున ఈ జన్మలో ఏనుగుగా జన్మించాడు అని వారివారి జన్మల వృత్తాంతాన్ని చెప్పి, అనంత వ్రతాన్ని పధ్నాలుగు సంవత్సరాల పాటూ ఆచరిస్తే నీకు నక్షత్రస్థానం లభిస్తుందని చెప్పి అంతర్ధానమయ్యాడు.

అనంతరం ఇంటికి వచ్చిన కౌండిన్యుడు జరిగిన సంగతిని భార్యతో చెప్పి, పధ్నాలుగు సంవత్సరాల పాటు అనంతపద్మనాభ వ్రతాన్ని చేసి నక్షత్ర స్థానాన్ని సంపాదించాడు. అగస్త్యమహాముని, సగర, దిలీప, భరత, హరిశ్చంద్రులు, జనక మహారాజులు ఈ వ్రతాన్ని చేసి ఫలితాన్ని పొందినవారేనని శ్రీకృష్ణుడు ధర్మరాజుకు చెప్పాడు. అనంతరం పాండవులు శ్రీకృష్ణుడు చెప్పిన అనంతవ్రతం ఆచరించి, ఆయన కృప వలన మరలా తమ రాజ్యం యుద్ధములో సంపాదించుకోగలిగేరు. నమ్మి ఈ వ్రతం ఆచరించి సత్ఫలితం పొందనివారే లేరు. కనుక స్వయముగా శ్రీగురుడే తన శిష్యుడైన సాయందేవుడకి తెలియజేసిన ఈ వ్రతప్రాశస్త్యాన్ని, భావాన్ని గ్రహించి ఆచరించటము సద్గురు భక్తుల ప్రధాన కర్తవ్యం. ఆరోజు ఆ వ్రతం ఏ కారణముగానైనా చేసుకోలేకపోయినా కలియుగములో మొదటి రెండవ దత్తావతారాలైన, శ్రీపాద శ్రీవల్లభులు, శ్రీ నృసింహ సరస్వతిస్వామి జీవిత చరిత్ర అయినటువంటి 'శ్రీగురుచరిత్ర' లోని 42వ మరియు 43వ అధ్యాయములు పారాయణ చేయటముద్వారా అనంతుడైన సద్గురువు కృప పొందటానికి ప్రయత్నము చేద్దాము.

*సెప్టెంబరు 1వతేదీ మంగళవారము అనంతపద్మనాభ చతుర్ధశి సందర్భముగా ప్రత్యేక వ్యాసము మీకందిస్తున్నాము.*

సేకరణ : **శ్రీమతి వి. యస్. లక్ష్మీ పూర్ణచంద్రరావు**

# ఆదర్శమూర్తి - శ్రీ ఎక్కిరాల భరద్వాజ

"రామో విగ్రహవాన్ ధర్మః" అనే నానుడి. అంటే ధర్మమే రాముడి రూపంలో వచ్చింది అని అర్థం. అలాగే భరద్వాజో విగ్రహవాన్ ధర్మః అని చెప్పవచ్చు. వారితో సన్నిహితంగా జీవించిన 9 సం||ల కాలంలో వారు ధర్మం తప్పి నడవడం నేనెప్పుడూ చూడలేదు. వారు చాలా సాధారణంగా వుంటూ అతి సాధారణ జీవితాన్ని గడిపారు. కాలేజీకి వెళ్ళేటప్పుడు తప్ప ఇంటిలో వున్నప్పుడు గళ్ళలుంగీ, తెల్ల బనియన్ వేసుకొని, గోనెపట్టా మీద పడుకొని తలగడగా రాయో లేక పుస్తకమో పెట్టుకొని పడుకొని పుస్తకాలు చదువుతూనో, లేక సత్సంగాలు చేస్తూనో, లేక ఉత్తరాలకు ప్రత్యుత్తరాలు రాస్తూనో, లేక సద్గ్రంధ రచన చేస్తూనో, లేక వచ్చిన అతిధులతో మాట్లాడుతూ వారి కష్టనష్టాలకు పరిష్కారం చెపుతూనో, వారికి విభూతి ప్రసాదాలను ఇస్తూనో వుండేవారు. ఒక్క నిముషం కూడా వృధాచేసేవారు కాదు. తన వద్ద చదువుకునే పేద విద్యార్థులకు కాలేజీ ఫీజు, వసతి, భోజనానికి తన జీతం నుండే ఖర్చుచేసేవారు. తనకు దక్షిణగా సంక్రమించిన ధనాన్ని కూడా ఇలాగే సద్వినియోగం చేయడం కళ్ళారా చూసాను. తనను I.A.S ఆఫీసర్‌గా హిమాచల్ ప్రదేశ్‌కు వేస్తే అదే సమయంలో తిరువణ్ణామలై పొమ్మనే ఆధ్యాత్మిక సందేశాన్నందుకొని రేణిగుంట రైల్వేస్టేషనుకొచ్చి బాబాను ఆదేశమివ్వమనగా తిరువణ్ణామలై పొమ్మన్న ఆదేశంతో ఐ.ఎ.ఎస్. ఆఫీసర్ పదవిని తృణప్రాయంగా తీసేసినటువంటి మహాత్యాగి శ్రీ భరద్వాజమాష్టారు. ధన, కీర్తి, అధికారాలకు దాసోహమనే నేటి గురువులు ఈ త్యాగశీలి నుండి నేర్చుకోవల్సిందెంతో వున్నది. వేదిక ఎక్కి త్యాగాన్ని గురించి, వైరాగ్యాన్ని గురించి ఉపన్యాసాలు దంచడం గాక వీరివలె జీవితంలో ఆచరణ పూర్వకమైన త్యాగాన్ని మనమందరం నేర్చుకోవాలి. తనవద్దకొచ్చిన వారందరూ సన్మార్గంలో నడవాలని తాపత్రాయపడుతూ, వారికి ప్రసాదంగా బాబా జీవిత చరిత్రలిస్తూ, లేక వాటిని చదువుతూ ఎదుటి వారికి వివరించి చెపుతూ వారిని నమ్ముకోమని చెపుతుండేవారు. తమ దగ్గరకొచ్చే పేద, గొప్ప, జాతి, మతము, కులము, వర్ణము, స్త్రీ, పురుష భేదాన్ని పాటించక అందరిని సమానంగా ఆదరించేవారు. కాని వారివైపునుండి మాత్రం అలాంటి భేదభావమెన్నడూ నేను చూడలేదు. తమను గౌరవించినా, తృణీకరించినా బేధభావ మెరుగని గంభీరుడు, సుఖ, దుఃఖాలను, మానావమానాలను సమంగా స్వీకరించిన మహాత్ముడు శ్రీ భరద్వాజ మాస్టారు గారు తమ పాదాలకు నమస్కరించే వారికి శిరిడీ విభూతి, ప్రసాదమిచ్చి ఆశీర్వదించేవారు. విద్యానగర్ చుట్టుప్రక్కల గ్రామాలనుండే గాక దూరప్రదేశాల నుండి వచ్చే ఎంతోమంది ఆర్తులు తమ బాధలను



కష్టాలను వారితో చెప్పుకుని,, వాటికి పరిష్కారాలను పొంది వారి దృక్కులు, మరియు స్వాంతవచనాలకు సంప్రీతులై, సంతోషంగా వెళ్ళడం నేను ఎన్నోసార్లు చూచాను. వచ్చేపుడు మోయలేని దుః ఖంతో వచ్చేవారు. వెళ్ళేపుడు ఆభారాన్నంతా అక్కడ దించేసి నవ్వుతూ సంతోషంగా, ఆనందంగా వెళ్ళడం చూశాను. శ్రీ భరద్వాజ గారింట్లో నిరంతరం సత్సంగాలు 24 గంటలు జరుగుతుండేవి. రాత్రి, పగలనే తేడా మాకు తెలిసేదికాదు. చివరికి కాలకృత్యాలకు పోతే ఆ సమయంలో ఏమి చెప్పేవారో, ఏమి మిస్ అయిపోతామోనని ఎవ్వరం లేచి వెళ్ళేవారం కాదు. ఎన్నో సందేహాలతో వారినడిగి తీర్చుకుందామని వచ్చేవారు. కాని గురుదేవులనేమి అడక్కుండానే ఇతరులడిగిన ప్రశ్నలకు సమాధానం చెపుతూ, వారి మనసులో మెదిలిన ప్రశ్నలకు సమాధానం వచ్చినపుడు వారివైపు చూచేవారు. అలా మా ప్రశ్నలకు, సందేహాలకు సమాధానాలు అలా లభ్యమయ్యేవి. ముఖతః చెప్పవలసిన వాటిని నేరుగానే చెప్పేవారు. వారి జీవితమే ఒక దివ్యబోధ. శ్రీ భరద్వాజుల సాంగత్యంలో గడిపిన రోజులే స్వర్ణయుగపు రోజులు. కాలమే తెలిసేది కాదు. విద్యానగర్ గురుబంధువులలో ఎక్కువమందికి ఒకరంటే మరొకరికి ఆప్యాయత, గౌరవం వుండేవి. ఒకరి కష్ట సుఖాలు అందరం పంచుకునేవారం. ఆ గురుదేవులాశించిన విధంగా అంతా ఒకే కుటుంబంలా వ్యవహరించే వాళ్ళం. ముఖ్యంగా పండుగ దినాలలో అందరం బాబా మందిరం వద్ద సమావేశమై నిర్వహించుకునే సామూహిక పూజ, పారాయణ, అన్నదాన కార్యక్రమాల్లో ఇది ప్రస్ఫుటంగా కనిపించేది. వారి పుట్టినరోజున, వారే స్వయంగా మాకు వడ్డించేవారు. వారి చేతితో తిన్న ప్రసాదం అమృతమే. అలా మా అందరి జీవితాలు ధన్యమయ్యాయి.

ఒకప్పుడు నేను భగవాన్ రామకృష్ణ పరమహంస జీవిత చరిత్ర, బోధలు చదివి తీవ్రంగా ప్రేరేపించబడి, సంసారం, ఉద్యోగం వదిలి వెళ్ళిపోవాలని తలచి అందుకు గురుదేవుల అనుమతి పొందాలని విద్యానగర్ వెళ్ళివారి పాదాలమీద పడి, భోరున ఏడుస్తూ నాకీ సంసారం, ఉద్యోగం వద్దు, నాకు కాస్త అన్నం పెట్టండి మీపాదాల వద్దనే వుండి సేవ చేసుకుంటానని అర్థించాను. అదే మరొకరెవరైనా అయివుంటే నా ఉద్రేకపూరిత అమాయకత్వాన్ని ఆసరాగా తీసుకుని ప్రయోజనం పొందివుండేవాళ్ళు. కాని శ్రీభరద్వాజ గారు అలాచేయక, "నాయనా నీకలాంటి ఆలోచన ఎలా వచ్చింది మనం గృహస్తులం. ఈ గృహస్త జీవితం, మనకు భగవంతుడు ప్రసాదించిన వరం. ఋణానుబంధాల వల్ల ఇవన్నీ మనకు ఏర్పడతాయి. దానిని ధర్మబద్ధంగా నిర్వహించుకోవడమే

మనం చేయవలసిన పని. ఎలా అయితే ఒక నర్సు ఆస్పత్రిలో ప్రసవించిన పిల్లలను తన విద్యుక్తధర్మం (డ్యూటీ) ప్రకారం సంరక్షించి తన డ్యూటీ అయిపోగానే ఇదంతా మరచి తన గృహ కృత్యాలలో లీనమవుతుందో, అలానే మనం కూడా మన సంసారం, ఉద్యోగం మొదలైన వాటి నన్నింటిని నిర్వహించుకోవాలి. ఇదంతా మనకు సాయినాధుడు ప్రసాదించినది. దానిని మనం ఆయన పరంగానే అంటే ఆయనకు సేవచేస్తున్నట్లే చేసుకోవాలి గాని మన కర్తవ్యం నుండి వెనుకకు మరలడం, పిరికివాడు, పనికిమాలినవాడు చేసేపని. నిజంగా నీవు సన్యాసివే అవ్వాలనేది నిజమైతే, నీ చిన్న తనం నుండి నీ మనస్సుకు, శరీరానికి అలాంటి తర్ఫీదు యిచ్చివుండేవాడివి. కాని జరిగినది తద్విరుద్ధం, అలాగాక నీవు గృహస్తువు కావాలనేది నీ జీవితం నీకు విధించిన లక్ష్యం. నిజానికి సన్యాసాన్ని నిర్వహించడం చాలా కష్టం కొద్ది మంది మాత్రమే దానిని ధర్మబద్ధంగా నియమ బద్ధంగా నిర్వర్తించుకోగలరు. మిగిలిన వారికి గృహస్త ధర్మమే మంచిది. నేను చిన్నతనం నుండి నా మనస్సును శరీరాన్ని సన్యాసమార్గం వైపు మరల్చి అలాసాధన చేసాను, కాని ఏమైంది. బాబా నన్ను వివాహం చేసుకునేంతవరకు వదిలి పెట్టలేదు. మనకు ఋణానుబంధాలున్నాయి వాటినిపుడు నిర్లక్ష్యం చేస్తే తర్వాతి జన్మలలో మరింతగా మనమీదపడి మనలను క్రుంగదీస్తాయి. కాబట్టి వాటన్నిటినీ యిపుడే అనుభవించేస్తే సరిపోతుంది గదా" అని నన్ను సన్యాసమార్గం నుండి విముఖుడ్ని చేసారు. సరైన సమయంలో సరైన సమన్వయాన్ని ప్రసాదించారు శ్రీ భరద్వాజ గురుదేవులు. నన్ను ఉభయ భ్రష్టత్వాన్నుండి కాపాడి నా జీవితాన్ని సరైన మార్గంలో నడిపిస్తున్నారు గురుదేవులు శ్రీ భరద్వాజ. అదేమి చిత్రమో కానీ అప్పటి నుండి ఇప్పటివరకు అలాంటి ఆలోచనే రాలేదు సరికదా, ఎవరైనా సన్యాసం తీసుకుంటానని చెపితే, అటువంటి వారికి మాస్టారుగారు చెప్పిన సమన్వయాన్ని చెప్పి, వారి ఆలోచనలు సరైనవి కావని వివరిస్తున్నాను.

ఈ కలియుగములో ప్రస్తుతము ఈ కాలానికి శ్రీ శిరిడీసాయినాధుని బోధలొక్కటే తగి ఉన్నవి. ఆచరణాత్మకమైన సులభతరమై నిత్య జీవితములో మనమందరము ఆచరించతగి యున్నవి బాబా బోధలు అని తెలియజేస్తూ, తాను ఆచరించి లక్షలాది మందికి ఆదర్శముగా నిలచి, శ్రీ సాయి-మాస్టర్‌గా వినుతికెక్కెరు ఆదర్శమూర్తి ఆచార్య శ్రీ ఎక్కిరాల భరద్వాజ మాస్టారుగారు.

గురుపూర్ణిమ శుభాకాంక్షలు

రచన : **శ్రీ వి.సి.వెంకటేశ్వర్లు**, పుత్తూరు

# వేదవిదుడు

భగవద్గీతలో శ్రీకృష్ణుడు

1. ఉద్ధరేదాత్మ నాత్మానాం...
2. అనన్యాశ్చింత యంతో మాం...
3. తద్విద్ధి ప్రణిపాతేన పరిప్రశ్నేన సేవయా... అని అర్జునుడితో అంటారు, వాటిననుసరించి

1వ శ్లోకంలో ఎవరిని వారే ఉద్ధరించుకోవాలి అన్నారు.

2వ శ్లోకంలో అన్యచింతలు మాని, నన్నే శరణు పొందిన వారి యోగక్షేమములు నేనే చూస్తాను అన్నారు.

3వ శ్లోకంలో నమస్కారము, పరిప్రశ్న, సేవల ద్వారా గురువును ఆశ్రయించి, గురువు నుండి జ్ఞానము పొందు అన్నారు శ్రీకృష్ణుడు.

శ్రీ భరద్వాజమాష్టరుగారికి పది సంవత్సరముల వయస్సు అప్పుడు, వారి తండ్రిగారు అయిన శ్రీ అనంతాచార్యులుగారు గీతోపన్యాసాలు చేసి, గీతను పూర్తి చేశారు. ఆనాడు అందరూ వారిని గురువుగా పూజించి, నూతన వస్త్రములు ఇచ్చి వెళుతున్నారు. మిగిలిన కుమారులు ముగ్గురూ గీతోపన్యాసాలు వింటున్నా, మాష్టరుగారు వినకుండా, బంతి తీసి గోడలకు కొడుతూ ఆడుతుండేవారు. శ్రీ అనంతాచార్యులు గారు వీరిని మందలించరు. అలా గడిచిపోయాయి రోజులు. ఆ చిన్న వయస్సులో, ఒక రోజున ఒక పెద్దాయనను నిలబెట్టి శ్రీభరద్వాజగారు "తాతగారు శ్రీ కృష్ణునికి పిచ్చా ఏమటి?" అని ఒక ప్రశ్న అడిగారట. ఓరి భడవా ఎంతమాటన్నావురా! ఎందుకలా అన్నావు అని అడిగారట. అందుకు శ్రీభరద్వాజగారు పై మూడు శ్లోకాలు భావం చెప్పి, "ఇంతకీ కృష్ణుడు మనలను ఉద్ధరిస్తాడా లేక గురువు ఉద్ధరిస్తాడా లేక మనకు మనమే ఉద్ధరించుకోవాలా?" అని అడిగేసరికి ఆ తాతగారికి నిజంగానే మతిపోయింది. "మమ్ములనైతే ప్రశ్నిస్తావు, మీ నాన్నగారికి ఈ ప్రశ్న అడగలేకపోయావా?" అన్నాడు గాని పాపం ఈ శ్లోకాలు సమన్వయం అర్థం ఏమిటో తెలియలేదు తాతగారికి. మూడు శ్లోకాలు పరస్పర విరుద్ధంగా ఉన్నాయి కదా! తాతగారు రాత్రంతా యోచించి, చివరకు తెల్లవారి శ్రీ అనంతాచార్యుల దగ్గరకొచ్చి తన సందేహం అడిగేరు. వెంటనే వారు "ఈ ప్రశ్న ఎవరికి కలిగిందో, వారినే సమాధానము అడగకూడదా?" అని అన్నారట. "మీ భరద్వాజే అడిగారండి, వేలేడు లేడు, ఎంత చిక్కు ప్రశ్న తెచ్చాడు" అని అన్నారట తాతగారు. వాడి ద్వారానే ఆ ప్రశ్నకు సమాధానము చెప్పిస్తాను. మీరు రేపు రండి అని పంపేశారట. ఎన్నోసార్లు ఎంతో లాలనగా వాళ్ళ తండ్రిగారు అడిగినా చెప్పలేదట. చివరకు అన్నం దగ్గర నీకు తెలిసింది చెప్పు, మిగిలింది నేను చెబుతాను అని నిలదీశారట. అప్పుడు మాష్టరుగారే సమన్వయం చెప్పారట ఎలాగ?

"సరైన విధంగా గురువును ఆశ్రయిస్తే, గురువు సాధన ఎలా చేయాలో చెబుతారు. వారు చెప్పినట్లు చేయవలసింది మనమే కదా. అలా చేస్తుంటే మనం చేసేది ఒప్పో, తప్పో చూసి మనల్మి భగవంతుడే సరిచేసి యోగక్షేమాలను ప్రసాదిస్తారు" అని చెప్పారట. అది అక్షరాల సరియైన వ్యాఖ్య అని శ్రీ అనంతాచార్యులు వారు అంగీకరించారు.


ఆగష్టు 11వ తేదీ శ్రీకృష్ణాష్టమి శుభాకాంక్షలతో....



# స్ఫూర్తిప్రదాత 'భారతరత్న' డాక్టర్ సర్వేపల్లి

పురాణేతిహాసాలు పిల్లల భవితవ్యాన్ని తీర్చిదిద్దడంతో తల్లిదండ్రుల తర్వాత స్థానం గురువుదేనని తెలిపాయి. గురువుకు దైవత్వాన్ని ఆపాదించాయి. అందుకే మాతృదేవోభవ, పితృదేవోభవ, ఆచార్యదేవోభవ అన్నారు. పూర్వకాలంలో గురువులను వెదుక్కొంటూ వెళ్లి, ఆయనను ప్రసన్నం చేసుకుని సకల విద్యలను శిష్యులు నేర్చుకునేవారు. విద్యాభ్యాసం పూర్తయినంతవరకు ఆయన సహచర్యంలో గడిపి నిరంతరం గురువు పట్ల భక్తి శ్రద్ధలు కనబరిచేవారు. అయితే నేటి ఆధునిక కాలంలో మాత్రం గురువు అనే మాటకు నిలువెత్తు నిదర్శనంగా డా॥ సర్వేపల్లి రాధాకృష్ణన్ అని చెప్పుకుంటారు.

"నా పుట్టినరోజును ఉపాధ్యాయ దినోత్సవంగా జరపండి" అంటూ తన జన్మదినాన్ని ఘనంగా నిర్వహించడానికి వచ్చిన వారిని ఉద్దేశించి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ అన్న మాటలివి. తరాలు మారినా గురుస్థానం మారకూడదన్న తన ఆశయానికి అనుగుణంగా ఆ మహనీయుడు చేసిన సూచన భారతదేశ చరిత్రలో సెప్టెంబరు 5కి విశిష్ట స్థానాన్ని కల్పించింది. సకల విద్యాపారంగతుడైన శ్రీరాధాకృష్ణ పండితుని స్మరించుకునే అవకాశాన్ని అందించిది. సనాతన భారతీయ సంప్రదాయంలో గురువు ప్రాధాన్యత గణనీయమైంది. ఆయన సమక్షంలో నేర్చుకునే విద్య మనిషి జీవితానికి అర్థాన్ని, పరమార్థాన్ని చేకూరుస్తుందన్న భాతీయుల భావన యుగాలనాటి నుంచి గురుశిష్య బందాన్ని చిరంజీవిగా నిలుపుతోంది.



శ్రీమతి ఇందిరాగాంధీ, పండిట్ నెహ్రూలతో డా॥ సర్వేపల్లి

డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ తమిళనాడులోని తిరుత్తణి గ్రామంలో తెలుగు బ్రాహ్మణ కుటుంబములో 1888 సెప్టెంబరు 5 న జన్మించారు. వీరి పూర్వీకులది ఆంధ్రప్రదేశ్‌లోని నెల్లూరు జిల్లాలోని సర్వేపల్లి గ్రామం. అందుకే వీరి ఇంటిపేరు సర్వేపల్లిగా మారింది. ఓ సాధారణ బ్రాహ్మణ కుటుంబంలో జన్మించిన ఆయన విద్యాభ్యాసం అనేక ఒడుదుడుకుల మధ్య కొనసాగింది. కటిక పేదరికాన్ని అనుభవించిన సర్వేపల్లికి కనీసం చదువుకోవడానికి పుస్తకాలు కూడా ఉండేవి కావు. అలాంటి పరిస్థితుల్లో పుస్తకాలు కొనుక్కోగలిగిన స్థోమత ఉండి, కొనుక్కున్న వ్యక్తి ఇంటికి వెళ్లి ఆయనను 'అయ్యా... ఒక్క కాగితం సలగకుండా నేను పుస్తకం చదువుకుంటాను. దయచేసి నాకు పుస్తకం ఇప్పించండి' అని ప్రార్థన చేసి తెచ్చుకొని చదువుకునేవారు.

చదువులో చురుకుగా ఉండే శ్రీ సర్వేపల్లి రాధాకృష్ణన్‌కు తల్లితండ్రులు ఉపనయనం చేశారు. ఇందులో భాగంగా ఆయన చెవులకు పోగులు పెట్టారు. ఇది జరిగిన అనంతరం తను చదువుకునే ఊరికి తిరిగి నడిచి వస్తున్నారు. పరీక్షకి రుసుము చెల్లించటానికి అదే చివరి రోజు. అలా వస్తున్న శ్రీ రాధాకృష్ణన్ ఒక దొంగ అడ్డగించి, దాడిచేసి చెవి పోగులు లాక్కున్నాడు. ఈ విషయం ఎవరికైనా చెబితే చంపేస్తానని బెదిరించాడు. దీంతో హడలిపోయిన సర్వేపల్లికి ఒళ్ళునొప్పులు, జ్వరం వచ్చింది. దీంతో పరీక్ష ఫీజు మర్చిపోయి పాఠశాలకు కూడా వెళ్ళకుండా నిద్రపోయారు. ఇదే సమయంలో పరీక్ష ఫీజు చెల్లించని విద్యార్థులు ఎవరైనా ఉన్నారా? అని ప్రధానోపాధ్యాయుడు పరిశీలించారు. అందులో శ్రీ రాధాకృష్ణన్ పేరు చూసి. "అయ్యో! చాలా బాగా చదువుకునే విద్యార్థి ఈరోజు రాకపోవడమేంటి? అని పరీక్ష రుసుం ఆయనే చెల్లించారు. ఆ తరువాత శ్రీ రాధాకృష్ణన్ పరీక్షల్లో తన ప్రతిభను నిరూపించుకున్నారు.

పుస్తకాలు ఉన్న వ్యక్తులు తనను ఎప్పుడు రమ్మంటే అప్పుడు వెళ్ళి, వాటిని తెచ్చుకుని చదివి గొప్ప తత్వశాస్త్రవేత్త అయ్యారు. తత్వశాస్త్రంపై మక్కువతో అదే ప్రధానాంశముగా మాస్టర్స్ డిగ్రీలో 'ది ఎథిక్స్ ఆఫ్ వేదాంత'ను థీసిస్‌గా ఎంపిక చేసుకుని 20వ ఏటనే సమర్పించిన ప్రతిభాశాలి శ్రీ రాధాకృష్ణన్. 21 ఏళ్లకే మద్రాస్ ప్రెసిడెన్సీ కాలేజీలో లెక్చరర్‌గా చేరిన శ్రీ రాధాకృష్ణన్ ప్రతిభను గుర్తించిన మైసూరు విశ్వవిద్యాలయం ఆయనను తత్వశాస్త్ర విభాగానికి ఆచార్యుడిగా నియమించింది. ఆ తర్వాత కలకత్తా విశ్వవిద్యాలయం, ఆంధ్ర విశ్వవిద్యాలయంలోనూ వైస్ చాన్సలర్‌గా విధులు నిర్వహించారు. ఆ తరువాత ప్రాచ్యమతాల అంశంపై బోధించేందుకు ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ శ్రీ రాధాకృష్ణన్‌ను ఆహ్వానించింది.

నాలుగు దశాబ్దాల పాటు ఉపాధ్యాయవృత్తిలో ఉండి విద్యార్థుల మధ్యన గడిపారు. ఎదుటివారికి బోధించటం వల్ల, తన విజ్ఞానం కూడా వృద్ధి చెందుతుందని బాగా నమ్మిన వ్యక్తి ఆయన. వేలాదిమంది విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా నిలిచిన ఆయన తర్కం లాంటి కష్టమైన అంశాన్ని కూడా విద్యార్థులకు సులభంగా బోధించేవారు. ఆధునిక కాలంలో విద్యార్థికీ, ఉపాధ్యాయుడికి మధ్య సంబంధం ఎలా ఉండాలో కూడా ఆచార్య శ్రీ రాధాకృష్ణన్ జీవితం అనేక పాఠాలను నేర్పుతుంది. ఆచార్యుడిగా, ఉపకులపతిగా, దౌత్యవేత్తగా, ఆ రీతిగా శ్రీరాధాకృష్ణన్ అధిరోహించిన శిఖరాలు ఆయన జీవితంలోని అసాధారణ కోణాలను తెలియజేస్తున్నాయి. స్వాతంత్ర్యము తరువాత తొలి ఉపరాష్ట్రపతిగా శ్రీ సర్వేపల్లి రాధాకృష్ణన్ నియమితులయ్యారు. పదేళ్ళు ఉపరాష్ట్ర పతిగా సేవలందించిన తరువాత 1962వ సంవత్సరము భారతదేశపు రెండవ రాష్ట్రపతిగా శ్రీ రాధాకృష్ణన్ నియమితులయ్యారు. ఒక ఉపాధ్యాయుడు రాష్ట్రపతి పదవిలో కూర్చోవటం అవ్వుత్తికే

గర్వకారణం.

ఒక ఉపాధ్యాయుడు ఒక వ్యక్తిని ఎంత ఎత్తుకు తీసుకెళ్లగలరో తెలుసుకుని, ఆచరించి చూపిన మహా పురుషుడు. అంతర్జాతీయ ఖ్యాతి గాంచిన తత్వశాస్త్రవేత్త అయినా, రాష్ట్రపతి పదవిని అలంకరించినా, భారతరత్నను అందుకున్నా తన పుట్టినరోజును జరుపుకోవటం ఇష్టంలేని శ్రీ రాధాకృష్ణన్ తన పుట్టినరోజు అయిన సెప్టెంబరు 5వ తేదీను “ఉపాధ్యాయ దినోత్సవము” జరుపుకోవాలని కోరేరు. భావిభారత పౌరులను తీర్చిదిద్దుతున్న ఉపాధ్యాయులకు ఇది ఒక గౌరవంగా భావించాలి.

‘గు’ అంటే చీకటి, ‘రువు’ అంటే వెలుగు నింపేవాడు “గురువు” అజ్ఞానం చీకట్లు తొలగించి, జ్ఞానజ్యోతిని వెలిగించేవాడని అర్థం. అందుకే భారతీయ పరంపర గురువుకు గొప్ప స్థానాన్ని కల్పించింది. ఆ గౌరవాన్ని నిలుపుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. నేటి ఉపాధ్యాయులు శ్రీసర్వేపల్లిని ఆదర్శంగా తీసుకుని, బాలలను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలి.

డాక్టర్ రాధాకృష్ణన్ మానవతావాది. యువతకు ఆదర్శమూర్తి. ఆయనకు 1931లోనే ‘భారతరత్న’ పురస్కారం లభించింది. నోబెల్ శాంతి బహుమతికి ఏకంగా 11 సార్లు నామినేట్ కావటం మరొక విశేషం. శ్రీ రాధాకృష్ణన్ అన్నా, ఆయన బోధనలు అన్నా విద్యార్థులకు ఎంతో ఇష్టం. విద్యార్థులకు ఏ సాయం కావాలన్నా చేసేందుకు ఆయన ఎప్పుడూ సిద్ధంగా ఉండేవారు. అందుకనే టీచర్స్‌డే సెలబ్రేట్ చేసుకోవటానికి ఆయన పుట్టినరోజుకు మించిన రోజులేదనే చెప్పాలి. సెప్టెంబరు 5వ తేదీని దేశవ్యాప్తంగా విద్యార్థులు జరుపుకునే ఒక మహత్తరమైన రోజు.

(సెప్టెంబరు 5వ తేదీ శనివారం డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి – ఉపాధ్యాయ దినోత్సవం సందర్భముగా సమర్పణ)

సౌజన్యం : **భారతరత్న శ్రీ సర్వేపల్లి వికీపీడియా**

సేకరణ : **“సత్యాన్వేషి”**

# విశ్వకవి - శ్రీ రవీంద్రనాథ్ ఠాగూర్

కలకత్తాలో ఒకసారి ఒక పెద్ద కాంగ్రెస్ మీటింగ్ జరుగుతోంది. అక్కడకు వచ్చి కొన్ని దేశభక్తి గీతాల్ని పాడవల్సిందిగా నిర్వాహకులు శ్రీ రవీంద్రనాథ్ ఠాగూర్‌ను కోరేరు, సమ్మతించిన శ్రీ రవీంద్రుడు ఆ సభకు వెళ్ళేరు. అచ్చటి వారందరూ ఆంగ్లేయుల దుస్తులను ధరించి, ఇంగ్లీషులోనే మాట్లాడుతున్నారు. శ్రీ రవీంద్రుడు మాత్రం సామాన్య బెంగాలీ వస్త్రధారణతో, అంటే ఒక ధోతీ ధరించి, వంటిపై ఒక శాలువాను కప్పుకొని ఆ సభకు వచ్చాడు. పాశ్చాత్యులననుకరించడం గొప్ప అని అక్కడి వాళ్ళ అభిప్రాయం. కాని శ్రీరవీంద్రుని ఉద్దేశ్యం “ఆంగ్లేయులను అనుకరించడం భారతీయత కానేకాదు. వేషభాషల్లో మన ప్రత్యేకత మనకు ఉండాలి. మనదేశ సంస్కృతీ సంప్రదాయాలు చాలాగొప్పవనే భావన మనందరిలో ఉండాలి. **ప్రతీవ్యక్తి తన మాతృభాషను తప్పక నేర్చుకొని, దాన్ని అభివృద్ధి పరచాలి. తల్లి పాలతో బిడ్డ ఏవిధంగా ఆరోగ్యంగాను, బలంగానూ పెరుగుతాడో, అదే విధంగా మన భావాలు, శరీరం కూడా మాతృభాషతో ఆరోగ్యంగాను, శక్తివంతంగాను తయారౌతాయి” అని శ్రీ రవీంద్రనాథ్ ఠాగూర్ తెలియజేశారు.**



1892 నుండి 1900 సం॥వరకూ శ్రీ రవీంద్రనాథ్ ఠాగూర్ చేసిన రచనలు అన్నీ “దేశాభివృద్ధికై మనం ఏమిచేయాలి, అడ్డంకుల్ని ఏ విధంగా అధిగమించాలి” అనే విషయాలను బోధపరుస్తాయి. పల్లెటూళ్ళే దేశానికి ముఖ్యమైన నాడీ కేంద్రాలనీ, వాటి అభివృద్ధి వల్లే దేశం అభివృద్ధి చెందగలుగుతుందని శ్రీ రవీంద్రనాథ్ ఠాకూర్ తమ రచనల ద్వారా తెలియజేశారు.

మహాత్మా గాంధీ, రవీంద్రనాథ్ ఠాగూర్, రాజకీయ పరంగా యిద్దరి మనోభావాలూ వేరైనప్పటికి వారిద్దరి స్నేహానికి, ఆప్యాయతకు విఘాతం ఎప్పుడూ కలుగలేదు. శ్రీరవీంద్రుడు తన రచనల్లో గాంధీగారి దయాపరత్వాన్ని, ధార్మిక చింతల్ని, గొప్పతనాన్ని గూర్చి, ఎంతగానో ప్రశంసించేవాడు.

తన విద్యాసంస్థయైన శాంతినికేతన్‌ను నడపడానికి తగిన ధనవనరులు లేకపోయాయి. అతడు దానికోసం పెద్ద పెద్ద ఋణాలని చేయవలసి వచ్చింది. ఇటువంటి తరుణంలో సహాయం చేస్తేనే బాగుంటుందని గాంధీజీకి తోచింది. వెంటనే తన అనుచరుల ద్వారా 60 వేల రూపాయలను ప్రోగుచేయించి ఆయన శ్రీ ఠాగూర్‌కు అందించారు.

అతి క్లిష్ట పరిస్థితుల్లో గాంధీజీ చేసిన ఈ సహాయం శ్రీ రవీంద్రునికి ఎంతో ఆనందాన్ని, ఊరటను కూడ కల్గించింది. ఆ రోజుల్లోనే 2వ ప్రపంచ యుద్ధం మొదలయ్యింది. శ్రీ రవీంద్రునకు ఎంతో బాధ కల్గింది. కాని తాను అశక్తుడైపోయాడు. బ్రిటిష్‌వారు హిందువుల్ని మోసపుచ్చి వారిచేత యుద్ధంలో సహాయం చేయించు కొంటున్నారు. అంతకంతకూ శ్రీ రవీంద్రుని ఆరోగ్యం క్షీణిస్తోంది. 1940వ సంవత్సరములో గాంధీజీ బెంగాల్ వెళ్ళి శ్రీ రవీంద్రుడిని కలుసుకున్నారు. అప్పుడు శ్రీ రవీంద్రుడు తన తదనంతరం విశ్వభారతిని ఆయనే కాపాడుతుండాలని గాంధీజీని కోరుతూ వ్రాసిన ఉత్తరాన్ని ఆయనకు అందించాడు. గాంధీజీ తనకు సాధ్యమైనంత సహాయాన్ని విశ్వభారతికి అందిస్తానని వాగ్దానం చేశారు. ఆయన తాను అన్నమాట నిలబెట్టుకొన్నారు. విశ్వభారతి కేంద్ర విశ్వవిద్యాలయంగా రూపుదిద్దుకొంది.

(ఆగష్టు 7వ తేదీ విశ్వకవి శ్రీ రవీంద్రనాథ్‌ఠాగూర్ వర్ధంతి సందర్భముగా సమర్పణ)

సౌజన్యం : **విశ్వకవి శ్రీ రవీంద్రుని జీవిత చరిత్ర**

సేకరణ : **శ్రీమతి కె. సాయి ప్రత్యూష**, గోవా

# బాల వికాసం - నీతి చంద్రిక - పంచతంత్రం

దక్షిణ భారతాన మహిళారూప్యము అనే రాజ్యానికి అమరశక్తి రాజు. అతనికి బహుశక్తి, ఉగ్రశక్తి, అనంతశక్తి అని ముగ్గురు కొడుకులు. ఆ ముగ్గురు చదువుసంధ్యలు లేక మూర్ఖులు వలె తయారయ్యారు. ఎంత ప్రయత్నించినప్పటికీ వారికి చదువుపై శ్రద్ధ కలుగలేదు. మనోవేదన చెందిన రాజు తన బాధను మంత్రుల వద్ద వ్యక్తపరచి తరుణోపాయం సూచింపుమన్నాడు. ఒక మంత్రి విష్ణుశర్మ అనే పండితుడి గురించి చెప్పి, అతనికి రాజకుమారులను అప్పగింపుమని సలహా ఇచ్చాడు.



రాజు విష్ణుశర్మను పిలిపించి, రాకుమారుల చదువు విషయమై తన వేదనను వివరించి, 'నా బిడ్డలకు విద్యా బుద్ధులు నేర్పండి. మీకు తగిన పారితోషికం ఇస్తాను' అని అన్నాడు. విష్ణుశర్మ బదులిస్తూ 'నేను విద్యను అమ్ముకోను. నీ బిడ్డలను నీతిశాస్త్ర కోవిదులను చేస్తాను. నాకేవిధమైన పారితోషికం అవసరం లేదు' అని చెప్పి రాకుమారులను తీసుకొని వెళ్ళాడు.

వారికి బోధించదలచిన పాఠ్య ప్రణాళిక ప్రకారం కొన్ని కథలను స్వయంగా రచించి, బృహత్కథ నుండి కొన్ని కథలను గ్రహించి, పంచతంత్రమును రచించాడు. ఆ కథలను వారికి చెప్పి, నీతిని బోధించి ఆరు నెలలలో వారిని నీతిశాస్త్ర కోవిదులను చేసి, రాజునకు ఇచ్చిన మాటను చెల్లించుకున్నాడు.

"విషయ పరిజ్ఞానం, బోధనా సామర్థ్యం, చక్కని పాఠ్య ప్రణాళిక ఉంటే, చదువంటే ఇష్టము, ఆసక్తి లేని వారికి కూడా బోధించి విద్యావంతులను చెయ్యవచ్చు"ని 5వ శతాబ్దంలోనే విష్ణుశర్మ అనే పండితుడు నిరూపించాడు. 1500 సంవత్సరాల నాటి ఈ రచన ఈనాటికి ప్రతి సమాజానికి అనుసరణీయమే. ఆమోదయోగ్యమే! అదే పంచతంత్రం యొక్క విశిష్టత.

పంచతంత్రం 5 విభాగాల, 69 కథల సంపుటి. కథలలోని పాత్రలు ఎక్కువగా జంతువులే. పాత్రల పేర్లు వాటి మనస్తత్వాన్ని, సహజ ప్రవృత్తినీ, నడతను సూచిస్తూ ఉంటాయి. కథనం సరళంగా ఉంటూ, సామెతలు, ఉపమానాలను గుప్పిస్తూ, ఎంతో ఆసక్తికరంగా సాగుతుంది. సమాజం గురించి, వ్యవస్థ, మానవ ధర్మం గురించిన ఎన్నో విషయాలు కథలలో మిళితమై వస్తాయి. పంచతంత్రం ఒక ప్రాంతానికి, ఒక కాలానికి పరిమితం కాని, చిరస్థాయిగా నిలిచిపోయే సార్వత్రిక విజ్ఞానం.

పంచతంత్రం ప్రపంచ సాహిత్యానికి భారతదేశం అందించిన గొప్ప రచనలలో ఎన్నదగినది. క్రీ.శ. 5వ శతాబ్దంలో శ్రీ విష్ణుశర్మ అనే గురువర్యుడు సంస్కృత భాషలో రచించిన ఈ గ్రంథం ఎన్నో ప్రపంచ భాషలలోకి అనువదింపబడి, ఎంతో ప్రాచుర్యం పొందింది. మానవ జీవితంలో అవసరమైన ఎన్నో ధర్మాలను, నీతి సూత్రాలను చక్కటి కథల రూపంలో, ఆసక్తికరమైన కథనంతో విష్ణుశర్మ బోధించాడు.

ఒక చిన్న పరిచయం మినహా మిగిలిన భాగమంతా కథారచయిత శ్రీ విష్ణుశర్మ ముగ్గురు రాజకుమారులకు వివరిస్తున్నట్లుగా ఉంటాయి పంచతంత్రం కథలు. సంస్కృతములోని ఈ పంచతంత్రం కథలను ఇప్పటివరకు తెలుగులో ఐదు అనువాదాలు వచ్చినట్లు తెలుస్తున్నది.

12వ శతాబ్దములో పంచాఖ్యావక పేరుతో శ్రీ పూర్ణచంద్రుడు, 14వ శతాబ్దములో హితోపదేశం పేరుతో శ్రీ నారాయణ పండితుడు, 17వ శతాబ్దములో పంచాఖ్యానోద్ధారక పేరుతో శ్రీ మేఘవిజయుడు అటుపిమ్మట శ్రీ నీతిచంద్రిక పేరుతో శ్రీ పరవస్తు చిన్నయసూరి రెండు భాగాలను ఆంధ్రీకరించగా మిగిలిన 3 భాగాలను శ్రీ కందుకూరి వీరేశలింగం పంతులుగారు అనువధించినట్లుగా తెలుస్తున్నది. ఆ తరువాత శ్రీ వేములపల్లి ఉమామహేశ్వరరావు గారు పంచతంత్రాన్ని తెలుగు అనువాదము చేశారు. అయితే వీటన్నింటిలోను శ్రీ చిన్నయసూరి వ్రాసిన "నీతిచంద్రిక" తెలుగు అనువాదమే అత్యంత ప్రజాదరణ పొందినది. దానిని కొన్ని సంవత్సరాలపాటు అలనాటి బాలల కథలపత్రిక అయిన "చందమామ"లో పంచతంత్రం ధారావాహిక పేరిట ప్రచురించటమైనది. చిన్నారులకే కాదు, నీతిమంతులు కాదలచుకున్న ప్రతి ఒక్కరికి కరదీపిక శ్రీ పంచతంత్రం. దానిలోని కథలను సందర్భానుసారముగా సేకరణను అనుసరించి 'బాలవికాసం' పేరుతో మీతో పంచుకోవటానికి ప్రయత్నిస్తాము. సేకరణకు వివిధ రూపాలలో సహకరిస్తున్న ప్రతి ఒక్కరికీ వందనాలు అర్పించుకుంటూ..... ప్రస్తుత కథాంశములోనికి వెళదాము.

# ధర్మాత్ముడు

ఓ రాజుకు నలుగురు కొడుకులుండేవారు. "ఎవడైతే సర్వాధికుడైన ధర్మాత్ముణ్ణి వెతికి తీసుకువస్తాడో అతడికే రాజ్యాధికారం ఇస్తాను" అన్నాడు ఆ రాజు తన కొడుకులతో. రాకుమారులు నలుగురూ తమ గుఱ్ఱాలు తీసుకొని నాలుగు దిక్కులకూ బయలుదేరారు.

కొన్నాళ్ళ తర్వాత పెద్ద కొడుకు తిరిగి వచ్చి తండ్రికి ఎదురుగా ఓ వ్యాపారిని నిలబెట్టి, "ఈ శేట్‌గారు వేలాది రూపాయలు దానం చేస్తుంటారు. ఎన్నో గుళ్లూ గోపురాలు కట్టించారు. చెరువులు తవ్వించారు. చలివేంద్రాలు ఏర్పాటుచేశారు. తీర్థక్షేత్రాలలో ఎన్నో వ్రతాలు చేస్తుంటారు. నిత్యం పురాణ శ్రవణం చేస్తుంటారు. గోపూజలు చేస్తుంటారు. ప్రపంచంలో వీరిని మించిన గొప్ప ధర్మాత్ముడెవరూ ఉండరు" అన్నాడు.

ఈయన నిశ్చయంగా ధర్మాత్ముడే అని పలికిన రాజు, ఆ వ్యాపారిని సత్కరించి పంపివేశాడు.

రెండవ కొడుకు ఓ బక్కచిక్కిన బ్రాహ్మణుడిని తీసుకువచ్చి, "ప్రభూ! ఈ బ్రాహ్మణుడు నాలుగూ ధామాలకు, సప్తపురాలకు కాలినడకన వెళ్లి యాత్రలు చేసివచ్చాడు. సదా వీరు చాంద్రాయణ వ్రతం చేస్తుంటారు. అసత్యానికి వీరు భయపడతారు. ఈయన కోపగించడం ఎవరూ, ఎన్నడూ చూడలేదు. నియమబద్ధంగా మంత్ర జపాదులు పూర్తి చేసుకున్న తరువాత జలపానం చేస్తారు. త్రికాలాల్లోనూ స్నానం చేసి సంధ్యావందనం చేస్తారు. ఈ కాలంలో యీ విశ్వంలో వీరిని మించి సర్వశ్రేష్ఠ ధర్మాత్ములెవరూ లేరు" అన్నాడు.

రాజు బ్రాహ్మణ దేవతకు నమస్కరించి అధిక దక్షిణలిచ్చి, వీరు మంచి ధర్మాత్ములే అంటూ పంపివేశాడు.

మూడవ కొడుకు కూడా ఒక బాబాజీని తీసుకొని వచ్చాడు. ఆ బాబాజీ వస్తూనే ఆసనం వేసుకుని కళ్ళు మూసుకొని కూర్చుండిపోయారు. జీర్ణమైన బట్టలతో అస్థిపంజరంలా ఉన్న ఆకారంతో ఆయన కనిపిస్తున్నాడు. అందరూ ఆసీనులైన తరువాత మూడవ కొడుతూ "ప్రభూ! వీరు ఎంతగానో నేను ప్రార్థించగా ఇక్కడకు విచ్చేశారు. వీరు మహా తపస్వులు. వారానికి ఒక్కసారి మాత్రమే క్షీరపానం చేస్తారు. గ్రీష్మ ఋతువులో పంచాగ్ని మధ్యంలో ఉంటారు. శీతకాలంలో జలాలలో నిలబడుతారు. సదా భగవంతుని ధ్యానంలో వుండే వీరికి మించిన మహా ధర్మాత్ములు లభించడం దుర్లభమే...." అన్నాడు. రాజు ఆ మహాత్మునికి సాష్టాంగ ప్రణామం చేసి వారి ఆశీస్సులు అందుకుని వీడ్కోలు పలికాడు. ఆపై వీరు ధర్మాత్ములే అన్నాడు.


అందరి తరువాత చిన్న కొడుకు వచ్చాడు. అతనితో మాసిన బట్టలు కట్టుకున్న పల్లెలో నివసించే ఓ రైతు ఉన్నాడు. దూరం నుండియే రాజుకు దండాలు పెడుతూ భయపడుతూ ఆ రైతు వచ్చి నిలబడ్డాడు. అన్నలు ముగ్గురూ తమ్ముని మూర్ఖత్వానికి పకపక నవ్వారు. అప్పుడా చిన్నకొడుకు "ప్రభూ! ఓ కుక్కకు గాయం అయ్యింది. ఇతను అది చూసి దాని గాయం కడిగాడు. అందుకే నేనితణ్ణి తీసుకువచ్చాను. ఇతడూ ధర్మాత్ముడవునో కాదో మీరే అడిగి తెలుసుకోండి" అన్నాడు.

రాజు "ఏమయ్యా! నువ్వు ఏం ధర్మం చేస్తుంటావు?"

భయపడుతూనే రైతు పలికాడు "ప్రభూ! నేను చదువుకున్న వాణ్ణి కాదు. నాకు ధర్మం అంటే ఏం తెలుస్తుంది...... ఎవరైనా జబ్బుపడితే సేవ చేస్తాను. ఎవరైనా యాచిస్తే గుప్పెడు మెతుకులు పెడతాను...."

అంతట రాజు, "ఇతడే అందరికన్నా గొప్ప ధర్మాత్ముడు" అన్నాడు. అది విని కొడుకులందరూ అటూ ఇటూ చూడసాగారు. రాజు అప్పుడు "దాన ధర్మాలు చేయడం, గోపూజ చేయడం, అసత్యమాడక పోవడం క్రోధంగా ఉండకపోవడం, తీర్థయాత్రలు, సంధ్యావందనం పూజాదులు కొనసాగించడం కూడా ధర్మమే. తపస్సు చేయడం అవశ్యకమైన ధర్మమే. కానీ సర్వాధిక ధర్మమేమంటే అర్థించక పోయినా అసహాయ స్థితిలో ఉన్న వారిని ఆదుకోవడం, రోగికి సేవ చేయడం, కష్టంలో ఉన్న వారికి చేయూతనీయడం సర్వాధికమైన ధర్మం. పరులకు సహకరించే వారికి తనంతతానుగా సహాయం అందుతుంది. త్రిలోక నాథుడైన పరమాత్మ అట్టి పరోపకార పరాయణునిపై ప్రసన్నుడై ఉంటాడు" అని పలికెను. అందుకే పరోపకారం అన్నింటికన్నా మించిన ధర్మం. అది నిర్వర్తించే వాడే అసలైన ధర్మాత్ముడు.

"సాయి అంటే ఐదున్నర అడుగుల మనిషి అని అనుకునేవాడు నన్నసలు చూడనట్లే, నీవు చూసేదంతా కలసి నేను, ఏ జీవిని హింసించినా, ఆదరించినా అది నాకే చెందుతుంది. సర్వజీవులలో నన్ను చూసి సేవించే వాడే నాకెంతో ఇష్టుడు" అన్నారు సకల జీవ స్వరూపుడైన జగద్గురువు శ్రీ శిరిడీసాయిబాబా. ఆకలి గొన్న జీవులన్నీ ఆహారంకోసం అన్వేషిస్తూ ఉంటాయి. కాకబలికి సమృద్ధిగా అన్నం బయట విడిచిపెట్టిరా దేనిని పిలువవద్దు, తరమవద్దు. అట్లా చేస్తే నీవు లక్షలాది మందిని సత్కరించినట్లే, "నాకు అర్పించకుండా ఎవరు ఏమీ తినరో వారికి నేను బానిసను" అన్నారు సాయినాధుడు. సర్వజీవులలో సాయిబాబాను చూస్తూ వారిని ఆదరించి, సాయికృపకు పాత్రులవుదాము.




## వినాయకుని విశిష్టత

- వినాయకుని తొండము "ఓం"కారానికి సంకేతమని చెబుతారు.
- ఏనుగు తల – జ్ఞానానికి యోగానికి చిహ్నము.
- మనిషి శరీరము – మాయకూ, ప్రకృతికి చిహ్నము
- చేతిలో పరశువు – అజ్ఞానమును ఖండించడానికి సంకేతము
- చేతిలో పాశము – విఘ్నాలు కట్టిడవసే సాధనము
- విరిగిన దంతము – త్యాగానికి చిహ్నము
- మాల – జ్ఞాన సముపార్జన
- పెద్ద చెవులు – మ్రొక్కులు వినే కరుణామయుడు
- పొట్టపై నాగ బంధము – శక్తికి, కుండలినికి సంకేతము
- ఎలుక వాహనము – జ్ఞానికి అన్ని జీవుల పట్ల సమభావము ఉండాలి.

## శ్రీకృష్ణావతారం

శ్రీమహావిష్ణువు తన సృష్టిలోని జీవులకు బాధలు హెచ్చినప్పుడు, లోకంలో పాపం హద్దు మీరినప్పుడు, దుష్టులను శిక్షించి, శిష్టులను రక్షించడం కోసం జీవుల రూపంలో అవతరించి దుష్ట శిక్షణ, శిష్ట రక్షణ చేస్తూ ఉంటాడు. ఆవిధంగా అవతరించడాన్ని లీలావతారం అంటారు. ఇలాంటి లీలావతారాలు, భాగవతం ప్రకారం, భగవంతునికి ఇరువది రెండు (22) ఉన్నాయి. శ్రీమహావిష్ణువు లీలావతారాలలో ఇరువదవ అవతారం శ్రీకృష్ణావతారం. ఈ లీలావతారాలు ఇరవైరెండింటిలోనూ ముఖ్యమైనవి పది ఉన్నాయి. ఈ పదింటిని దశావతారాలు అంటారు. దశావతారాలలో శ్రీకృష్ణావతారం ఒకటి. యుగాలలో రెండవది అయిన త్రేతాయుగంలో శ్రీరాముని లోక కళ్యాణ కారకునిగ రావణాది రాక్షస శిక్షకుడిగ కీర్తించబడుతున్నాడు. నారాయణుడు ఆ తర్వాతది అయిన ద్వాపరయుగంలో శ్రీకృష్ణుడిగా అవతరించాడు. శ్రీకృష్ణుడు నారాయణుడి అవతారాల్లో పరిపూర్ణావతారంగా కొలువబడుతున్నాడు. గీతోపదేశం ద్వారా అర్జునుడికి సత్యదర్శనం చేసి, కురుక్షేత్ర మహాసంగ్రామాన్ని ముందుకు నడిపించాడు. ఆ విధంగా భగవద్గీతను లోకానికి ఉపదేశించి శ్రీకృష్ణుడు జగద్గురువు అయ్యాడు.

## శిఖిపింఛమౌళి

సృష్టిలో సంభోగం చెయ్యని ప్రాణి నెమలి మాత్రమే. శ్రీకృష్ణునికి పదహారు వేల మంది గోపికలు. అన్నివేల మంది భామలతో శ్రీకృష్ణుడు సరససల్లాపాలు మాత్రమే చేశాడు. అల్లరి చేసి ఆడాడు, అంతవరకే మెలిగాడు. ఆ విషయాన్ని తెలియచేయటమే శ్రీకృష్ణుడి పైనున్న నెమలిపింఛం భావం. శ్రీకృష్ణుడు కొంటెవాడు మాత్రమే. అయితే శ్రీకృష్ణుడు భోగిగా కనిపించే యోగీశ్వరుడు. వారందరితో పవిత్ర స్నేహ సన్నిహితంగా ఉన్నానని పదే పదే చెప్పటమే నెమలిపింఛమును ధరించటము, నెమలి అంత పవిత్రమైనది కనుకనే మన జాతీయ పక్షి అయింది.

నెమలిపింఛం గమనించండి. దాని మధ్యలో ఉన్న 'కన్ను' స్వతఃసిద్ధంగా ఏర్పడ్డదే, అయితే అందులో ఒక విశేషమున్నది. అది ఒక ఈకమీద కాదు – మొత్తం పింఛం కలిస్తేనే ఆ కన్ను ఏర్పడుతుంది.

దానిని శ్రీ కృష్ణుడు ధరిస్తాడు. సర్వగతమైన ఆత్మకు అది సంకేతం. ఎలా అయితే పింఛం కన్ను చూడాలంటే ఈకలన్నీ కలిపి చూడాలో అలాగే పనమాత్మను దర్శించాలంటే సృష్టి మొత్తాన్ని గమనించగలగాలి.

## ఇంటివైద్యం

1. కడుపునొప్పి : జీలకర్ర పంచదార కలిపి నమిలితే కడుపునొప్పి నుండి ఉపశమనం కలుగుతుంది.

2. పంటి రక్తం : పెద్ద ఉల్లిపాయ, ఉప్పు కలిపి నూరి దానిని పంటికి వేసి రుద్దితే పంటి నుండి కారే రక్తం ఆగిపోతుంది.

3. దగ్గు : ఎండబెట్టిన అల్లం ముక్కను పొడి చేసుకొని అందులో చిటికెడు జీలకర్ర పొడి పంచదార కలిపి తింటే దగ్గు తగ్గుతుంది.

4. మూత్ర బాధ : గ్లాసునీళ్ళలో పావు టీ స్పూన్ యాలకుల పొడి కలిపి తాగితే మూత్ర సంబంధ బాధల నుండి ఉపశమనం కలుగుతుంది.

5. రక్త శుద్ధి : క్యారెట్, టమోటా కలిపి జ్యూస్ చేసి తేనెతో కలిపి ఆ మిశ్రమాన్ని కొంచెం గ్లాసు నీళ్ళలో కలిపి తాగితే రక్తశుద్ధి అవుతుంది.

6. కడుపు ఉబ్బరం : భోజనం చేశాక కాస్త ఉప్పు, ఇంగువ చూర్ణాన్ని మజ్జిగతో కలిపి తాగితే ఆహారం బాగా జీర్ణం అవ్వటమే కాకుండా కడుపు ఉబ్బరం కూడ తగ్గుతుంది.

## భారత స్వాతంత్ర్యం...... కొన్ని విషయాలు

1. ఆగష్టు 15వ తేదీ అర్ధరాత్రి నుంచే మనం స్వాతంత్ర్య దినోత్సవం జరుపుకుంటాం. ఇదే రోజు భారత్‌తో పాటు కొరియా, కాంగో, బెహ్రయిన్, లీచెన్‌స్టీన్ దేశాలు కూడా స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకుంటాయి.

2. ఆగష్టు 15వ తేదీన స్వాతంత్ర్య దినోత్సవం జరుపుకోవాలని ఆఖరి బ్రిటిష్ ఇండియా వైస్రాయ్ లార్డ్ మౌంట్ బాటెన్ మన పెద్దలకు సూచించారు. రెండో ప్రపంచ యుద్ధంలో జపాన్ లొంగిపోయి రెండు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఈ తేదీని ఆయన సూచించారు. సింగపూర్‌లో జపాన్ లొంగుబాటును అంగీకరించిన సౌత్-ఈస్ట్ ఆసియా కమాండ్‌కు మౌంట్ బాటెన్ సుప్రీం అలైడ్ కమాండర్‌గా వ్యవహరించారు.

3. జాతీయ గీతం "జన గణ మణ"ను రవీంద్రనాథ్ ఠాగూర్ రచించారని అందరికీ తెలిసిందే. వాస్తవానికి ఈ గీతాన్ని బ్రిటిష్ కింగ్ జార్జ్ గౌరవార్థం ఠాగూర్ రచించారు. 1911లో కింగ్ జార్జ్ భారత్ వచ్చిన సందర్భముగా ఆయనకు స్వాగతం పలికేందుకు ఈ గీతాన్ని శ్రీ ఠాగూర్ సిద్ధం చేశారు.

4. జాతీయ గేయం "వందేమాతం"ను బంకించంద్ర ఛటర్జీ రచించారు. వాస్తవానికి ఇదొక పద్య భాగం. ఛటర్జీ రచించిన 'ఆనంద్ మఠ' నవలలోని మొదటి రెండు చరణాలను తీసుకుని జాతీయ గేయముగా ప్రకటించారు.

5. భారత స్వాతంత్ర్యోద్యమం 1857లోనే ప్రారంభమైంది. మంగల్ పాండే నాయకత్వంలో తొలి సిపాయి తిరుగుబాటు జరిగింది. ఈ తిరుగుబాటు తరువాత బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా ఝాన్సీలక్ష్మీబాయి, తాంత్యతోపె, బహదూర్ షా జఫర్, నానా సాహెబ్ పోరాటాలు చేశారు.

6. భారత్, పాకిస్థాన్ విడిపోయినప్పుడు రాచరిక పాలనలో ఉన్న జమ్మూ కశ్మీర్ రాష్ట్రం తటస్థంగా ఉండిపోయింది. రాష్ట్రంలో ముస్లిం అత్యధికంగా ఉన్నారు కాబట్టి పాకిస్థాన్‌లోనే కలుస్తుందని ఆ దేశం నమ్మింది. కానీ అప్పటి హిందూ రాజు జమ్మూ కశ్మీర్‌ను భారత్‌లో విలీనం చేశారు. 1947 అక్టోబరులో జమ్మూ కశ్మీర్... భారత్‌లో విలీనం అయ్యింది.

7. విదేశీ ఉత్పత్తులను బహిష్కరిస్తూ దేశీ ఉత్పత్తులకు మద్దత్తుగా 1900 ప్రారంభంలో బాల గంగాధర్ తిలక్‌తో కలసి సర్ రతన్ జంషెడ్ టాటా.. బొంబే స్వదేశీ కోఆపరేటివ్ స్టోర్స్ కో లిమిటెడ్‌ను స్థాపించారు. ప్రస్తుతం అది బోంబే స్టోర్‌గా సుప్రసిద్ధం.

8. 'ఇండియా' అనే పేరును ఇండస్ (సింధూ) నది నుంచి తీసుకున్నారు. అత్యంత ప్రాచీనమైన సింధూ నాగరికతకు నిదర్శనంగా ఈ పేరును పెట్టారు.

## ఐశ్వర్యం అంటే...

1. తల్లి, తండ్రులను రోజూ చూడగలగటం
2. భార్య, భర్తలు అనుకూలంగా ఉండటం
3. చెప్పిన మాట వినే సంతానం ఉండటం
4. ఋణాలు లేక పోవటం
5. మన అవసరానికి తగ్గ ధనము ఉండటం
6. ఏదన్నా తిని అరిగించుకొనే శక్తి ఉండటం
7. మనకోసం కన్నీరు కార్చే మిత్రులుండటం
8. పది మందిలో గౌరవించబడటం
9. ఇతరులకు సహాయం చేసే గుణం కలిగి ఉండటం.

## అష్టాదశ పురాణాలు

మనకు 18 పురాణాలు ఉన్నాయి.
ఆ పురాణములు, వానిలో గల శ్లోకముల సంఖ్య :

| | |
|---|---|
| 1. బ్రహ్మ పురాణము | - 10,000 |
| 2. పద్మ పురాణము | - 55,000 |
| 3. విష్ణు పురాణము | - 23,000 |
| 4. శివ పురాణము | - 24,000 |
| 5. వామన పురాణము | - 10,000 |
| 6. మార్కండేయ పురాణము | - 9,000 |
| 7. వరాహ పురాణము | - 24,000 |
| 8. అగ్ని పురాణము | - 15,400 |
| 9. కూర్మ పురాణము | - 17,000 |
| 10. భాగవత పురాణము | - 18,000 |
| 11. లింగ పురాణము | - 11,000 |
| 12. నారద పురాణము | - 25,000 |
| 13. స్కంద పురాణము | - 81,000 |
| 14. గరుడ పురాణము | - 19,000 |
| 15. మత్స్య పురాణము | - 14,000 |
| 16. వాయు పురాణము | - 18,000 |
| 17. భవిష్య పురాణము | - 14,500 |
| 18. బ్రహ్మాండ పురాణము | - 12,000 |

# మన సాంప్రదాయాలు

మన పూర్వీకులు మనకు చెప్పిన ప్రతి సంప్రదాయం వెనుక ఎంతో విజ్ఞానము కలిగి, ఆరోగ్య సూత్రాలతో ముడిపడి ఉన్నాయి. దైనందిన జీవితంలో అవన్నీ మనకు ఎంతో ప్రయోజనాలను చేకూరుస్తాయి.

ఇప్పుడు మన భారతీయులు అనుసరిస్తున్న కొన్ని సంప్రదాయాలు, వాటి వెనుక ఉన్న అంతరార్థాన్ని గురించి వీలయినంతగా తెలుసుకోవటానికి ప్రయత్నిద్దాం.

హిందూ సంప్రదాయంలో రావిచెట్టుకి చాలా ప్రాముఖ్యత ఇస్తారు. చాలా పవిత్రంగా పూజిస్తారు. దీనివెనుక ఆసక్తికర రహస్యం ఉంది. రావిచెట్టు అన్ని చెట్ల కంటే ... ఎక్కువ ఆక్సిజన్‌ని రాత్రి పూట ఉత్పత్తి చేస్తుంది. దీనివల్ల... ఇలాంటి అరుదైన గుణం కలిగి ఉండటం వల్ల... ఈ చెట్టుని పూజించడం వల్ల స్వచ్ఛమైన ఆక్సిజన్ గ్రహించవచ్చనే ఉద్దేశ్యంతో... ఈ చెట్టుకి పూజలు చేసే సంప్రదాయాన్ని ఏర్పరిచి వాటిని నరికివేయకుండా నివారింపచేస్తున్నారు.

గుడిలో గంటలు కొట్టడం వలన మైండ్ రిలాక్స్ చేసి..ఏకాగ్రత పొందుతామని సైన్స్ చెబుతుంది. ఈ గంటలు కొట్టినప్పుడు ఉత్పత్తి అయ్యే శబ్దం మెదడుకి చెందిన ఎడమ, కుడి వైపు భాగాలను ఉత్తేజపరుస్తుంది. ఒకసారి గంట కొడితే ఏడు శబ్దాలు వస్తాయట. ఇవి శరీరంలోని ఏడు చక్రాలను ఉత్తేజపరుస్తాయి. నెగటివిటీని తొలగిస్తాయి. అలాగే గంట తయారు చేయడానికి ఉపయోగించిన లోహం వైబ్రేషన్స్‌ని ఉత్పత్తి చేస్తుంది. ఇది గాలిలోని బ్యాక్టీరియా, క్రిములను నాశనం చేస్తుంది.

భూమాకి గురుత్వాకర్షణ శక్తి ఉన్నట్లే మనుషుల శరీరానికి కూడా ఉంటుంది. మనం నిద్రపోయేటప్పుడు ఇది రివర్స్ పొజిషన్‌లో మారుతుంది. మనం నిద్రపోయేటప్పుడు శరీరంలోని గురుత్వాకర్షణ, భూమి గురుత్వాకర్షణకు పూర్తిగా అసమానంగా మారుతుంది. దీనివల్ల బీపీ సమస్యలు, గుండె సమస్యలు ఎదురవుతాయి. అలాగే శరీరం కూడా కొంత ఇనుము కలిగి ఉంటుంది. ఉత్తరం వైపు తలపెట్టుకొని పడుకున్నప్పుడు ఐరన్ మెదడు దిశగా వెళ్ళి తలనొప్పికి కారణమవుతుంది. అలాగే అల్జీమర్స్, ఏకాగ్రత కోల్పోవడం, మెదడు సమస్యలు ఎదురవుతాయి. అందుకే మనపూర్వీకులు అప్పటికే లోతుగా ఆలోచించి ఉత్తరంవైపు తలపెట్టుకోకూడదని పెద్దలు చెప్పేవాళ్ళు.

నమస్కారం పెట్టే సంప్రదాయం వెనకా రహస్యం ఉంది. నమస్కారం పెట్టడానికి రెండు చేతులు జోడించడం వల్ల అరచేతులు, వేళ్ళ చివర్లు కలుస్తాయి. వేళ్ళ చివరి భాగాలు కళ్ళకి, చెవులకి, మెదడుకి ప్రెజర్ పాయింట్స్. రెండు చేతులు జోడించినప్పుడు మనం నమస్కరిస్తున్న వ్యక్తిని ఎక్కువకాలం గుర్తుపెట్టుకునేలా చేస్తుంది. అందుకే ఈ సంప్రదాయాన్ని తీసుకొచ్చారు.

మనం నేలపై కూర్చుని తినే అలవాటుని చిన్నప్పటి నుంచి చూస్తూ ఉన్నాం. అదికూడా కాళ్ళు మడతపెట్టి కూర్చుంటాం. దీన్ని హాఫ్ పద్మాసన లేదా సుఖాసన అని పిలుస్తారు. ఇలా కూర్చుని తినడం వల్ల జీర్ణక్రియ సజావుగా జరుగుతుంది. శరీరానికి స్వాంతన ఇస్తుంది.

పూర్వకాలం డబ్బులు రాగి నాణేల రూపంలో ఉండేవి. ఇప్పుడు స్టెయిన్ లెస్ స్టీల్ తో తయారు చేస్తారు. అప్పట్లో నదుల ద్వారా మాత్రమే నీళ్ళు పొందేవాళ్ళు. మన పూర్వీకులు రాగి నాణేలను నదుల్లోకి విసిరేసే సంప్రదాయాన్ని పాటించేవాళ్ళు. రాగి నాణేలను నదులల్లోకి విసిరేయడం వల్ల రాగి ఎక్కువకాలం నీటిలో ఉండి నీటిని శుద్ధి చేస్తుంది. ఈ కారణంగా గుళ్ళలో కూడా రాగి పాత్రలు ఉండేవి. రాగి నీటిని 99.9 శాతం శుద్ధి చేస్తుంది.

◆ గ్రహణ సమయమందు భూమ్యాకర్షణ శక్తి మార్పు చెందుతుంది. దాని పరిమాణము మనపై చాల ఉంటుంది. ముఖ్యముగా మన కడుపులో ఆహార పదార్థములు జీర్ణమవడానికికావలసిన ఆమ్లములు విడుదల కావు అందువల్ల ఆహారం జీర్ణము కాదు ఈ కారణముగానే గ్రహణ సమయమునకు ముందుగ మూడు గంటలకు పూర్వమే మన కడుపులో ఏమి ఉండకూడదు అంటారు.

భారతీయ స్త్రీలు మెట్టెలు ధరించడం ఒక సంప్రదాయం. ఐతే ఈ మెట్టెలు ధరించడానికి, అందులోను కాలి రెండవ వ్రేలుకు ధరించడానికి కూడా చక్కని కారణాలు ఉన్నాయి. మెట్టెలు ధరించడం వల్ల ముందు ఆ స్త్రీకి వివాహం అయిందనే విషయం తెలుస్తుంది. ఇక ఆరోగ్య విషయానికొస్తే మెట్టెలు ధరించడం వల్ల గర్భాశయానికి చాలా మంచిది. కాలి రెండవ వేలి నుండి గర్భాశయానికి ఒక నాడి అనుసంధానమై ఉంటుంది. గుండెను కూడా ఈ నాడీ కలుపుతుంది.

కాలి వేలికి మెట్టెలు ధరించడం వల్ల... గర్భాశయం దృఢపడుతుంది. రక్తప్రసరణను నియంత్రించి, శరీర క్రియలు సక్రమంగా జరిగేటట్లు చేసి ఆరోగ్యంగా ఉండేలా చేస్తుంది. వెండితో చేసిన మెట్టెలను ధరించడం భారతీయ సంప్రదాయ పద్ధతి. వెండి మంచి ఉష్ణ వాహకం కావడం వల్ల భూమి నుండి ధృవావేశాలను గ్రహించి శరీర ఇతర అవయవాలకు అందజేస్తుంది. కావున ఆధునిక పోకడలకు పోకుండా వివాహమైన స్త్రీలు మెట్టెలు ధరిస్తే, చక్కని ఆరోగ్యాన్ని పొందినవారవుతారు.

# ఏరిన ముత్యాలు

### ప్రేమ
ప్రేమ అంటే అవతలవారిని అర్ధంచేసుకోవటం కాదు
అవతలవారిచే అర్ధంచేసుకోబడటం కూడ.

### ఉత్తమ పౌరుడు
మనిషి తప్పుచేయటం సహజం
కాని చేసిన తప్పును తెలుసుకునే మానసిక పరిజ్ఞానం
లేకపోవటమే తప్పు, తన తప్పును సరిదిద్దుకునే వాడే
ఉత్తమపౌరుడు

### పోరాటం
జీతం కోసం పోరాడేవాడు సామాన్యుడు
జీవితం కోసం పోరాడేవాడు శ్రామికుడు
ఇతరుల జీవితం కోసం పోరాడేవాడు సైనికుడు

### సంతోషం
జీవితమంటే ఎదుటి వారిని సంతోషపెట్టటము
మాత్రమే కాదు, తన సంతోషాలను ఎదుటివారితో
పంచుకోవటం

### నిజాయితీ
నిజాయితీ అనేది ఇతరులు గమనిస్తున్నప్పుడు
మీరు కనబరిచే ప్రవర్తన కాదు,
అది మీతో మీరు ఉండే విధానము.

### విలువ
విలువ లేని వారితో వాదించటం, వాళ్ళ మాటలకి
స్పదించటం వలన వాళ్ళ విలువ మనం
పెంచటమవుతుంది.

### ఆయుధం
నా దగ్గర ప్రేమ తప్ప మరో ఆయుధం లేదు
ప్రపంచంతో స్నేహం చేసుకోవటమే నా ధ్యేయం.

### కోరిక - ఆశయం
'కోరిక కొన్నాళ్లే బ్రతికిస్తుంది,
'ఆశ' చచ్చేదాకా బ్రతికిస్తుంది,
కానీ... 'ఆశయం' చావేలేకుండా చేస్తుంది.

### ధ్యానం
ధ్యానం ఒక పనిగా చేయకు
ప్రతి పనిని ఒక ధ్యానంగా చేయి

### ఆలోచన
మన ఆలోచన ఉత్తమం అయితే, శబ్దం సంగీతమవుతుంది
కదలిక నాట్యం అవుతుంది, చిరునవ్వు ఓహాస్యమవుతుంది,
మెదడు ధ్యాన మందిరంగా మారుతుంది,
జీవితం ఓ సంబరముగా ఉంటుంది.

### సహనం
వందల బిందెలతో నీళ్ళు పోసినంత మాత్రాన చెట్టు
మరుక్షణమే కాయదు. అలాగే మనం ఎక్కువ
కష్టపడుతున్నాంకదాని ఫలితం మరుక్షణమే రాదు,
దేనికైన సమయం రావాలి. సహనంతో వేచి ఉండాలి.

### యోగం
సరియైన సమయములో సరియైన విధముగా
సరియైన పనిచేయటమే యోగం

### ఆనందం
ఆనందంగా ఉండేవాడు తనదగ్గర ఉన్నదానిని గురించి
మాత్రమే ఆలోచిస్తే, ఆనందంగా ఉండలేనివాడు
తన దగ్గర లేనివాటిని గురించి మాత్రమే ఆలోచిస్తాడు
– గౌతమ బుద్ధుడు

### అనుగ్రహం
దేవుడు మనకు విజయాలను అందివ్వడు
విజయానికి కావలసిన శక్తిని మాత్రమే ఇస్తాడు.

### ఆనందం
కోరికలు తీర్చుకోవటం కంటే
వాటిని జయించటములోనే ఎక్కువ ఆనందం ఉంటుంది.

### గమనం
'విజయం' సాధించటానికి 'గమ్యం' మాత్రమే తెలిస్తే
సరిపోదు 'గమనం' కూడ తెలియాలి